నమస్తే తెలంగాణ

సూర్యాపేట

వాతావరణం
గరిష్ఠం 28°
కనిష్ఠం 14°

శనివారం 6, జనవరి 2018 | ntnews.com | ntsuryapet.com | పేజీలు 16

టెండర్లే తరువాయి...

- మిషన్ కాకతీయ నాలుగో విడుత నిధులు మంజూరు
- ఉమ్మడి జిల్లాలో 642చెరువుల పునరుద్ధరణకు ప్రతిపాదనలు
- ఇప్పటికే 103చెరువులకు రూ.23కోట్లు విడుదల
- వారం రోజుల్లో మిగిలిన చెరువులకు నిధులు
- నెలాఖరుకు టెండర్లు పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశం

వివరాలు 14లో...

మిషన్ కాకతీయ నాలుగో విడుత పనులకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఉమ్మడి జిల్లాలో నీటిపారుదల శాఖ అధికారులు 642చెరువులకు ప్రతిపాదనలు పంపగా... 103చెరువులకు రూ.23కోట్లను విడుదల చేసింది. మిగిలిన చెరువులకు రెండుమూడ్రోజుల్లో నిధులు విడుదల చేసి నెలాఖరులోగా పనులు ప్రారంభించాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించింది. ఈ నేపథ్యంలో నిధులు విడుదలైన చెరువులకు టెండర్లు పిలిచేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. గతానికి భిన్నంగా ఈసారి ముందస్తుగానే పునరుద్ధరణ చేపట్టడంతోపాటు ఒకటి, రెండు, మూడు దశల్లో పెండింగ్ పనులు సైతం వేగవంతం చేసేలా సర్కారు చర్యలు తీసుకుంటున్నది.

– నల్లగొండ, నమస్తే తెలంగాణ

మిషన్ - 4 చెరువులు

నల్లగొండ	సూర్యాపేట	యాదాద్రిభువనగిరి
249	176	270





అర్వపల్లిలో కల్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

వివరాలు 16లో...

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- పేదింటి ఆడబిడ్డల ఇండ్లల్లో కాంతులు నింపుతున్న కల్యాణలక్ష్మి, షాదీముబారక్
- వంద మందికి కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గాదరి కిశోర్

ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ, అన్ని వర్గాలు, రంగాల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తున్నదని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. శుక్రవారం అర్వపల్లి, నాగారం మండలాలకు చెందిన 100 మంది లబ్ధిదారులకు రూ.76 లక్షల విలువైన కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు.

– అర్వపల్లి

శివరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలి

- మేళ్లచెర్వు ఆలయ అధికారులతో కలెక్టర్ సమీక్ష

3లో..



మేళ్లచెర్వు శంభులింగేశ్వరస్వామి ఆలయాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ సురేంద్రమోహన్, డీఎస్పీ రమణారెడ్డి తదితరులు



ప్రాణాలు పట్టాలపై...

2లో..

- ఆత్మహత్యలకు కేరాఫ్‌గా రైల్వేస్టేషన్లు
- ఏటా పదుల సంఖ్యలో బలవన్మరణాలు
- సూసైడ్ స్పాట్‌గా మారిన 'మిర్యాలగూడ'
- వారం వ్యవధిలో ముగ్గురు మృతి

రైళ్లు ప్రయాణించాల్సిన పట్టాలపై రక్తం ప్రవహిస్తోంది. ప్రయాణికులతో సందడిగా ఉండాల్సిన స్టేషన్లలో ఆర్తనాదాలు విన్పిస్తున్నాయి. అభద్రత, ఒత్తిడి, భయం, ఓటమి, అవమానం.. ఇలా ఎన్నో కారణాలతో క్షణికావేశంలో తీసుకుంటున్న నిర్ణయంతో ఏటా వందల మంది బలవన్మరణానికి పాల్పడుతున్నారు. విలువైన జీవితం అర్ధాంతరంగా ముగిస్తూ తమపై ఆధారపడిన కుటుంబాలకు తల్లిదండ్రులకు తీరని వేదన మిగుల్చుతున్నారు. పట్టాలపై మాంసం ముద్దల్లా మారుతున్న దేహాలు చివరి చూపునకూ నోచనివ్వడం లేదు. ఆత్మహత్యకు పాల్పడుతున్న వారిలో అధికం పాతికేళ్ల లోపు వారే కాగా.. మిర్యాలగూడ రైల్వేస్టేషన్ పరిధిలో వారం రోజుల్లో ముగ్గురు యువకులు ఊపిరి తీసుకుని విషాదం మిగిల్చారు.

– నల్లగొండ క్రైం/మిర్యాలగూడ రూరల్

'ఓ యువకుడు వారం రోజుల కిందట స్టేషన్‌లో అనుమానాస్పదంగా కన్పించడంతో సర్ధిచెప్పి ఇంటికి పంపించాను. కానీ, మరోరోజు మళ్లీ పట్టాలపై ప్రత్యక్షమయ్యాడు.. దగ్గరికి వెళ్లేలోపే రైలు కింద పడి గిలగిలా కొట్టుకుంటూ క్షణాల్లో ప్రాణాలు విడిచాడు..' ఇలాంటి ఘోరాలు చూస్తూ పనిచేయడం చాలా బాధగా ఉంటుంది.

– ఓ రైల్వే ట్రాక్‌మెన్ ఆవేదన

సం..	మొత్తం	స్త్రీలు	పురుషులు
2016	85	7	78
2017	90	11	79

వృథాకానీయకు.. ఈ జీవితం..

– మధ్యపేజీల్లో..

వ్యవసాయ బావిలో వృద్ధుడు మృతి

మోతె : ప్రమాదవశాత్తు వ్యవసాయబావిలో పడి వృద్ధుడు మృతి చెందాడు. ఈ ఘటన మండల పరిధిలోని నామవరం గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన దైద యల్లయ్య(70) తన వ్యవసాయ బావి వద్దకు నీళ్లు తాగాడానికి వెళ్లాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు కాలు జారి వ్యవసాయబావిలో పడ్డాడు. యల్లయ్య ఎంతకీ ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు చుటుపక్కల గాలించడం మొదలుపెట్టారు. వ్యవసాయబావి వద్దకు వెళ్లి చూడగా మృతిచెంది నీళ్లలో తేలుతూ కనిపించాడు. వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో వారు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం సూర్యాపేట ఏరియా దవాఖానకు తరలించారు. మృత్యుడికి భార్య, ముగ్గురు కుమారులు కలరు. మృతుడి కుమారుడు దైద వెంకన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్‌గౌడ్ తెలిపారు.

నేడు ఆదినారాయణరెడ్డి అంత్యక్రియలు

నేరేడుచర్ల : తీవ్ర జ్వరంతో బాధపడుతూ ఆస్ట్రేలియాలోని సిడ్నీలో డిసెంబర్ 24న మృతి చెందిన నేరేడుచర్ల మండలం ఇంజవారిగూడెం గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ కోట ఆదినారాయణరెడ్డి అంత్యక్రియలను స్వగ్రామంలో శనివారం నిర్వహించనున్నారు. ఉదయం 11 గంటలకు నిర్వహించడానికి బంధువులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. తీవ్ర జ్వరం ఉందని దవాఖానకు వెళ్లానని భార్య శిరీషకు ఫోన్ చేసి చెప్పిన ఆదినారాయణరెడ్డి మృతి చెందడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఆయన భౌతికాయాన్ని ఆస్ట్రేలియా నుంచి మనదేశానికి రప్పించేందుకు ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే భాస్కర్‌రావులు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఈ మేరకు ఆస్ట్రేలియా నుంచి శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో కుటుంబ సభ్యులకు ఆయన భౌతికకాయాన్ని అప్పగించినట్లు సమాచారం. ఆదినారాయణరెడ్డి మృతదేహాన్ని చూడటానికి దాదాపు రెండు వారాలుగా భార్య, కవలలైన ఇద్దరు కుమార్తెలు, కుటుంబ సభ్యులు, బంధువులు నిరీక్షిస్తూ కన్నీరుమున్నీరవుతున్నారు. రెండు మూడు రోజుల్లో వచ్చి కుటుంబ సభ్యులను ఆస్ట్రేలియాకు తీసుకెళ్లేందుకు వీసాలు పూర్తి చేసిన ఆదినారాయణరెడ్డి మృతి చెంది పార్థివదేహంగా తిరిగిరావడంతో కుటుంబ సభ్యుల కన్నీటి రోదనలు పలువురి హృదయాలను కలిచివేసింది.



కుటుంబసభ్యులతో ఆదినారాయణరెడ్డి

ప్రాణాలు పట్టాలపై....

- ఆత్మహత్యలకు కేరాఫ్‌గా రైల్వేస్టేషన్లు
- ఏటా పదుల సంఖ్యలో బలవన్మరణాలు
- సూసైడ్ స్పాట్‌గా మారిన 'మిర్యాలగూడ' స్టేషన్
- వారం వ్యవధిలో ముగ్గురు మృతి

(నల్లగొండక్రైం)

రైలు పట్టాలపై జరుగుతున్న ఆత్మహత్యలు కుటుంబాల్లో తీరని శోకాన్ని మిగుల్చుతున్నాయి. ప్రతి ఏటా రైలు పట్టాలపై వందల మంది ఆత్మహత్యలకు, ప్రమాదాలకు గుర్తై మృతి చెందుతున్నారు. 2017లోనే జిల్లాలో 90 మంది రైలు ప్రమాదంలో మృతి చెందారు. క్షణికావేశంతో తీసుకునే నిర్ణయం నూరేళ్ల జీవితాన్ని నాశనం చేస్తుంది. ప్రేమ విఫలమైందని కొందరు.. భార్యభర్తల మధ్య తగాదాలతో మరికొందరు.. మానసిక వేదనతో కొందరు.. ఇలా ఎంతో మంది జిల్లాలో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. 2016లో జిల్లాలో రైలు కింద పడి 85మంది మృతి చెందగా, అందులో ఏడుగురు మహిళలు, 78మంది పురుషులు ఉన్నారు. 2017మంది 90మంది మృతి చెందగా, వారిలో 11మంది మహిళలు, 79మంది పురుషులు ఉన్నారు. ఈ ప్రమాదాలు ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో ఉన్న రైల్ పట్టాల వెంట కంచెను ఏర్పాటు చేయకోవడం వల్లే ఈ ప్రమాదాలు అధికంగా చోటు చేసుకుంటున్నాయని రైల్వే పోలీసులు తెలుపుతున్నారు. నల్లగొండ ప్రాంతంలోని హనుమాన్ నగర్, శ్రీనగర్ ప్రాంతాల్లో రైలు పట్టాల వెంట ఎలాంటి కంచ ఏర్పాటు చేయకపోవడంతో ఆయా ప్రాంతాల్లో ఎక్కువగా రైలు కింద పడి మృతి చెందుతున్నారు.మిర్యాలగూడ ప్రాంతాల్లో కూడా పట్టణ సరిహద్దులో ఉన్న కంచెను ఏర్పాటు చేయకపోవడంతో ఈ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని రైల్వే పోలీసులు తెలిపారు.

ఆత్మహత్యలు చేసుకోవడం బాధాకరం

యువత ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలే తప్ప ఆత్మహత్యలు చేసుకోవద్దు. ఉద్యోగం, ఇతర కారణాలతో ప్రాణాలు తీసుకోవడం సరైన చర్య కాదు. వారం రోజుల వ్యవధిలోనే ముగ్గురు రైళ్ల కిందపడి ఆత్మహత్య చేసుకోవడం అత్యంత బాధాకరం. పిల్లలపై తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకుంటారు. వారికి శోకసంద్రంలో ఉంచొద్దు.

– తూడి అచ్చుతం, రైల్వే ఎస్ఐ

సూసైడ్ స్పాట్‌గా మిర్యాలగూడ రైల్వేస్టేషన్

(మిర్యాలగూడ రూరల్)

మిర్యాలగూడ రైల్వే స్టేషన్ పరిధిలోని రైల్వే ట్రాక్ డెడ్ స్పాట్‌గా మారుతోంది. ఇటీవల రైల్వే పట్టాలపై జరిగిన ఆత్మహత్యలలో 25 నుంచి 30 ఏళ్ల వయస్సు ఉన్న యువకులు ఉన్నారు.



మిర్యాలగూడ రైల్వే స్టేషన్

5 నెలల వ్యవధిలో 8 మంది ఆత్మహత్య...

ఇక్కడి రైల్వే స్టేషన్ పరిధిలో గడిచిన 5 నెలల కాలంలో మొత్తం 8 మంది ఆత్మహత్య చేసుకున్నట్లు రైల్వే పోలీసులు తెలుపుతున్నారు. 115 కిలోమీటర్ టీక్యాతండా నుంచి 112 కిలోమీటర్ వాటర్ ట్యాంక్ తండా సమీప ప్రాంతాల్లోనే ఆత్మహత్యలు చేసుకున్నట్లుగా తెలుస్తోంది.

- 2017 ఆగస్టు 27న త్రిపురారం మండలం బాబుసాయిపేటకు చెందిన బైక్ మెకానిక్ చరణ్, మొబైల్ షాపు నిర్వాహకుడు నాగరాజు స్నేహితులు టీక్యాతండా సమీపంలో ఆత్మహత్య చేసుకున్నారు.
- 2017 అక్టోబర్ 21 ఆంధ్రప్రదేశ్‌లోని తెనాలికి చెందిన గంజి మల్లికార్జునరావు కుమారుడు సురేంద్ర బాబు 115 కిలోమీటర్ వద్ద..
- 2017 నవంబర్ 8న నందిపహాడ్‌కు చెందిన దాసరి లక్ష్మమ్మ రైలుకు ఎదురుగా వెళ్లి ఆత్మహత్య చేసుకుంది.
- 2017 డిసెంబర్ 29న మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్‌బోర్డుకు చెందిన గిన్నెరెడ్డి ప్రమీళ ఆత్మహత్య పాల్పడిన సంగతి తెలిసిందే. ఇదే నెల 31న గ్రూప్–2 సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి చేసుకున్న మోడెం శ్రీనివాసరెడ్డి పెద్ద పేగు వ్యాధితో ఆత్మహత్య చేసుకున్నాడు. తాజాగా బుధవారం మిర్యాలగూడ పట్టణం గణేష్‌నగర్ వాసి బీటెక్ విద్యార్థి ఎలిజర్ల సురేష్ బలవన్మరణం చెందడం తెలిసిందే.

పీడీఎస్ బియ్యం దందా ముఠా అరెస్టు

దామరచర్ల : తెలంగాణ నుంచి ఆంధ్రాకు అక్రమంగా పీడీఎస్ బియ్యం రవాణా చేస్తూ దందా నిర్వహిస్తున్న ముఠాను వాడపల్లి పోలీసులు ఎట్టకేలకు పట్టుకున్నారు. శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో వాడపల్లి ఎస్ఐ రామన్‌గౌడ్ వివరాలు వెల్లడించారు. ఆంధ్రాలోని దాచేపల్లి మండలకేంద్రానికి చెందిన మండపాటి నర్సింహారావు, బొమ్మిరెడ్డి పవన్‌కుమార్, కొమ్ము శివకుమార్ గత కొంతకాలంగా తెలంగాణ నుంచి రేషన్ బియ్యం కొనుగోలు చేసి రాత్రి వేళల్లో ఆంధ్రాకు తరలిస్తున్నారు. పలుమార్లు వాహనాలు దొరికనప్పటికీ వీరు మాత్రం పరారీలో ఉంటున్నారు. ఈ క్రమంలో శుక్రవారం దాచేపల్లి పోలీసుల సమాచారంతో వాడపల్లి పోలీసులు నిందిదులను అదుపులోకి తీసుకున్నారు. వీరిలో నర్సింహారావుపై తెలంగాణాలోని వాడపల్లి పోలీస్‌స్టేషన్‌లో మూడు, మఠంపల్లి, హుజూర్‌నగర్, మాడ్గులపల్లి పోలీస్‌స్టేషన్లలో ఒక్కొక్క కేసు నమోదయింది. వీరు తెలంగాణ నుండి బియ్యాన్ని ఆంధ్రాకు తరలించి చిలకలూరిపేటలో డంప్ చేసి అక్కడ నుండి కాకినాడ రేవు పోర్టుద్వారా ఇతర రాష్ర్టాలకు తరలిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. నిందుతులను మిర్యాలగూడ కోర్టుకు రిమాండ్ చేసినట్లు తెలిపారు. వీరితో పాటుగా రేషన్ బియ్యం తరలింపు కేసులో గరిడేపల్లి మండలం గానుగబండ గ్రామానికి చెందిన డీలర్ అరిబండి కిరణ్‌కుమార్‌ను కూడా అరెస్ట్ చేసినట్లు తెలిపారు. సమావేశంలో పోలీసు సిబ్బంది సంతోష్‌రెడ్డి, కాశయ్య, నాగార్జున, గోపి, అజీం, జోజీ తదితరులు పాల్గొన్నారు.



నిందితులను చూపుతున్న పోలీసులు

10క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

మేళ్లచెర్వు : మండల పరిధిలోని యతిరాజపురంతండాలో 10క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని శుక్రవారం పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన భూక్యా సైదా ఇంట్లో నిల్వ చేసిన 10 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని ఆటోలో తరలిస్తుండగా పట్టుకున్నారు. బియ్యాన్ని స్టేషన్‌కు తరలించామని, నిందితులు పారిపోగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు.

మహాశివరాత్రి జాతరను విజయవంతం చేయాలి

- కలెక్టర్ సురేంద్రమోహన్

మేళ్లచెర్వు : మేళ్లచెర్వు స్వయంభు శంభులింగేశ్వరస్వా మి ఆలయంలో ఫిబ్రవరి 13నుంచి ఐదురోజుల పాటు జ రుగనున్న మహాశివరాత్రి జాతరను విజయవంతం చేసేందుకు అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సురేంద్రమోహన్ సూచించారు. జాతర ఏర్పాట్లపై శుక్రవారం ఆలయ ఆవరణలో పలు శాఖల అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. జాతరలో పారిశుధ్యలోపం తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అందుకు అవసరమైన సిబ్బందిని సమీప గ్రామాల నుంచి నియమించుకోవాలన్నారు. ఆలయ ఆవరణలో మెడికల్ క్యాంపు ఏర్పా టు చేయడంతో పాటు మైహోం సిమెంట్స్ వారి సహకారం తో 108ను అందుబాటులో ఉంచుకోవాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. జాతరలో విద్యుత్‌కు అంతరా యం కలగకుండా చూడాలని, ఎన్ఎస్పీ కాల్వలకు నీటిని విడుదల చేయాలని సూచించారు. సారా విక్రయాలు జరుగకుండా చూడాలని, జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా ఆర్టీసీ అధికారులు బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఈ సం దర్భంగా అనాదిగా వస్తున్న సం ప్రదాయాన్ని అమలు చేయాలని, ప్రభలపై నిర్వహించుకునేందుకు సినిమా పాటల డ్యాన్సులకు అ నుమతివ్వాలని కలెక్టర్‌ను ప్రజ లు కోరారు. దీనికి స్పందించిన కలెక్టర్ ఈ విషయంపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. అం తకుముందు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఆయనకు స్వాగతం పలికి ఆలయ ప్రాశస్త్యాన్ని వివరించారు. అనంతరం ఆయన కల్యాణ మండపాన్ని, ఎన్ఎస్పీ కాల్వపై ఉన్న ఇరుకు వంతెనను పరిశీలించారు. కార్యక్రమాలలో కోదాడ ఆర్డీఓ భిక్షానాయక్, డీఎస్పీ రమణారెడ్డి, దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ సులోచన, డీపీఓ రామ్మోహన్‌రాజు, తహసీల్దార్ దేవకరు ణ, ఎంపీడీఓ అప్పారావు, ఈఓ ఆర్డీ గ్యామా, ఎంపీపీ భూ క్యా ఝూమాచోక్లానాయక్, సర్పంచ్ బాణోతు బిక్రీ లక్ష్మా, మైహోం డీజీఎం పార్థసారథి, ఆలయ మేనేజర్ సత్యనారాయణ, చైర్మన్ నర్సింహారెడ్డి, ధర్మకర్తలు రాముడు, మాధవరావు, శ్రీనివాసాచారి, చార్లీ పాల్గొన్నారు.



ఎన్ఎస్పీ కాల్వ వద్ద ఇరుకు వంతెనను పరిశీలిస్తున్న కలెక్టర్ సురేంద్రమోహన్

బ్రహ్మోత్సవాలకు పూర్తి ఏర్పాట్లు చేయాలి

నార్కట్‌పల్లి : ఈనెల 22నుంచి 29వరకు నిర్వహించనున్న చెరువుగట్టు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు పూర్తి ఏర్పాట్లు చేయాలని నల్లగొండ జేసీ నారాయణరెడ్డి సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని చెరువుగట్టు ఆలయాన్ని ఆయన సందర్శించి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. అనంతరం మాట్లాడుతూ గతేడాది బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చేపట్టిన చర్యలు బాగున్నాయని అన్నారు. ఈ ఏడాది ఉత్సవాలకు సైతం రెట్టింపు ఏర్పాట్లు చేయాలని చెప్పారు. మౌలిక వసతుల కల్పనపై అధికారులు దృష్టి పెట్టాలని సూచించారు. ఆలయ సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులున్నా శనివారం కలెక్టర్, ఎమ్మెల్యే వీరేశం అధికారులతో నిర్వహించనున్న సమీక్ష సమావేశంలో వారి దృష్టికి తేవాలని సూచించారు. ఆయన వెంట ఆర్డీఓ వెంకటాచారి, తహసీల్దార్ పోల విజయలక్ష్మి, ఇన్‌చార్జి ఈఓ సైకం అంజనారెడ్డి, ఆలయ సూపరింటెండెంట్ తిరుపతి రెడ్డి, ఆలయ సిబ్బంది ఉన్నారు.

పోలీస్ కళాజాతతో అవగాహన సదస్సులు

- ఎస్పీ ప్రకాష్‌జాదవ్
- ఈ వారం డయల్ యువర్ ఎస్పీకి 4ఫిర్యాదులు



ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ ప్రకాష్‌జాదవ్

కుడకుడరోడ్డు : ఆకతాయిల ఆటకట్టించేందుకు విద్యార్థులు, మహిళలపై వేదింపులు అరికట్టేందుకు జిల్లా పోలీసు స్నేహిత, షీటీమ్స్ ఏర్పాటు చేసి అన్ని వేళలా అందుబాటులో ఉంచుతున్నామని వాటి వినియోగం పట్ల శాంతిభద్రతలు మెరుగుపడేలా పోలీసు కళాజాత ఆధ్వర్యంలో ఆటపాటలతో అన్ని ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఎస్పీ ప్రకాష్‌జాదవ్ అన్నారు. శుక్రవారం డయల్ యువర్ ఎస్పీ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పలువురి నుంచి ఫోన్ ద్వారా సమస్యలు స్వీకరించి మాట్లాడారు. స్నేహిత, షీటీమ్స్ ద్వారా విద్యార్థులకు, మహిళలకు ఎంతో భరోసా ఇస్తున్నామన్నారు. ప్రధానంగా విద్యాసంస్థలు, బస్టాండ్, సమస్యాత్మక ప్రదేశాల్లో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ వారం డయల్ యువర్ ఎస్పీకి సూర్యాపేట 1, ఆత్మకూర్.ఎస్ 2, కోదాడ 1 చొప్పున 4ఫిర్యాదులు అందాయన్నారు. సమస్యలను సత్వరమే పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు తెలియజేయడం జరిగిందన్నారు.

విదేశీ విద్యపై అవగాహన సదస్సు



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న హోప్ సంస్థ డైరెక్టర్ శర్మ

అనంతగిరి : స్థానిక అనురాగ్ కళాశాలలో విదేశాలలో ఉచిత విద్యా విధానంపై 'ది హోప్' సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సును శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ ఎంఎస్ఎస్ శర్మ మాట్లాడుతూ యూరేపియన్ యూనియన్లలో ఇరవై నాలుగు అధికారిక భాషలున్నప్పటికీ చాల దేశాలలోని విద్యాలయాలలో ఆంగ్ల మాధ్యమంలో బోధన నిర్వహిస్తున్నందున ప్రతి విద్యార్థి ఆంగ్లపై పట్టు సాధించాలని అన్నారు. యూరప్‌లో వెయ్యికి పైగా పరిశోధన కేంద్రాలు, ప్రపంచస్థాయి విశ్వవిద్యాలయాలు ఉన్నాయని, అవి పరిశ్రమలకు అనుసందానంగా విద్యార్థులకు ఉపాధి అవకాశాలను అందిస్తున్నాయన్నారు. ఫిన్‌లాండ్, నార్వే, ఆస్ట్రియా, జర్మనీ దేశాలలో ఉచిత విద్య లభిస్తుందన్నారు. తమ సంస్థ ద్వారా అడ్మిషన్ నుంచి వీసా వరకు అన్ని విధాల సలహాలను అందిస్తామన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ ఎంవీ శివప్రసాద్ మాట్లాడుతూ విదేశాలలో ఉచిత విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులు హోప్ సంస్థ వారి సలహాలను వినియోగించుకోవాలన్నారు. కళాశాల టీపీఓ విద్యాసాగర్ పర్యవేక్షించిన ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు సుభాషిని, సమత, లక్ష్మణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ఏలకు రక్షణ కల్పించాలి : వెంకన్న

మద్దిరాల : విధులు నిర్వహిస్తూ గ్రామాల్లో ప్రభుత్వ ఆస్తులను కాపాడుతున్న వీఆర్ఏలకు రక్షణ కల్పించాలని రిక్రూట్‌మెంట్ వీఆర్ఏల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాల్వాయి వెంకన్న కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అధికారుల ఆదేశానుసారం ప్రభుత్వ ఆస్తుల రక్షణలో భాగంగా అక్రమ ఇసుక దందాను అరికట్టడంలో వీఆర్ఏలు కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. కామారెడ్డి జిల్లాలో వీఆర్ఏను హత్య చేసిన ఇసుక మాఫీయాను కఠినంగా శిక్షించాలన్నారు. విధి నిర్వహణలో మృతి చెందిన వీఆర్ఏ కుటుంబానికి రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రమేష్, అశోక్, ఉపేంద్ర, భాగ్యలక్ష్మి, మల్లయ్య, శైలజ పాల్గొన్నారు.

సీతమ్మ కుటుంబానికి మందుల సామేల్ పరామర్శ


సీతమ్మ కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న మందుల సామేల్

మద్దిరాల : అనంతరం పోలుమళ్ల టీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పాతూరి లింగారెడ్డి తల్లి పాలూరి సీతమ్మ అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ మందుల సామేల్ పరామర్శించారు. ఆయన వెంట సర్పంచ్ పచ్చిపాల సుమతి వెంకన్న, శాగంగి యాదగిరి, లింగయ్య, అచ్చయ్య, రమేష్, సత్యం, కృష్ణ, గంట నాగార్జున, మల్లేష్, వెంకన్న, మల్లయ్య, వీరారెడ్డి, ఉపేందర్, నగేష్, రాజు, వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

విద్యుదాఘాతంతో కందిపంట దగ్ధం


దగ్ధమవుతున్న కందిపంట

మద్దిరాల : విద్యుదాఘాతంతో కందిపంట దగ్ధమైన సంఘటన మండల పరిధిలోని ముకుందాపురంలో శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. బాధితుడు పగిళ్ల గోపయ్య తెలిపిన వివరాల ప్రకారం తనకున్న రెండున్నర ఎకరాల కంది చేనును కోసి ఓ దగ్గర పొదలా పెట్టగా పొదపైన ఉన్న కరెంటు తీగలు అనుకోని నిప్పురవ్వలు పడి కందిపంట పూర్తిగా నష్టపోయినట్లు తెలిపారు. పంట విలువ సుమారు రూ.30వేల వరకు ఉంటుందని బాధితుడు వాపోయాడు.

హైదరాబాద్‌కు తరలిన క్రైస్తవులు


తిరుమలగిరి : హైదరాబాద్‌కు వెళ్తున్న పాస్టర్లు

తిరుమలగిరి, నమస్తేతెలంగాణ : హైదరాబాద్‌లో క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ ప్రేర్‌డేకు మండల కేంద్రం నుంచి శుక్రవారం పాస్టర్లు తరలివెళ్లారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చెడు అలవాట్ల నుంచి దైవ చింతనలో జీవనం సాగించేలా ప్రేర్‌డే ఉపయోగపడుతుందన్నారు. తరలిన వారిలో మండల పాస్టర్లు ఉన్నారు

మద్దిరాల


మద్దిరాల : వాహనాన్ని ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ రజాక్

మద్దిరాల : క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో హైదరాబాద్ పరేడ్‌గ్రౌండ్‌లో నిర్వహించిన క్రైస్తవుల ప్రత్యేక ప్రార్థనలకు తరలిన క్రైస్తవుల వాహనాన్ని సింగిల్ విండో చైర్మన్ ఎస్.ఏ. రజాక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రైస్తవుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో పాస్టర్ల సంఘం మండల ప్రధాన కార్యదర్శి సీహెచ్.కిరణ్‌కుమార్, గొడ్డలి నర్సన్న, గిరిశెట్టి మల్లయ్య, కొండ మహేష్, రాంపాక జాన్, అన్నపర్తి భగత్‌సింగ్, జంపన్న తదితరులు ఉన్నారు.

'ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు స్థలం మంజూరు చేయించాలి'


సర్వోత్తంరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఎంఎస్ఎఫ్ నాయకులు

తుంగతుర్తి : ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు స్థలాన్ని మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రం రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డికి శుక్రవారం స్థానిక ఎంఎస్ఎఫ్ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి మాట్లాడుతూ తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఎంఎస్ఎఫ్ నియోజకవర్గ కన్వీనర్ తడకమళ్ల రవికుమార్, రాజేష్, నవీన్, పరుశరాం సంపత్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.


ఎంఈఓకు వినతిపత్రం ఇస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

కనీస వేతనం ఇవ్వాలి

అర్వపల్లి : ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్నభోజన పథకంలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాన్ని ఇవ్వాలని కోరుతూ శుక్రవారం మండల కేంద్రంలో ఎంఈఓ బాలూనాయక్‌కు మధ్యాహ్నభోజన కార్మికులు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసినవారిలో అన్నపూర్ణ, రమాదేవి, రాధ, మంగమ్మ, యల్లమ్మ, రేణుక, తదితరులున్నారు.

పది మందికి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి : రాజానంది


మాట్లాడుతున్న రాజానంది

కోదాడ, నమస్తే తెలంగాణ : విద్యార్థులు తమ నైపుణ్యాన్ని పెంచుకొని ఉద్యోగం పొందడానికే పరిమితం కాకుండ పదిమందికి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని ఐకాన్ల ఐటీ కంపెనీ పీఈఓ రాజానంది స్పష్టం చేశారు. స్థానిక ఈవీరెడ్డి డిగ్రీ కళాశాలలో శుక్రవారం విద్యార్థులకు అమృతరామానుజరావు ట్రస్టు ఆధ్వర్యంలో విద్యార్థులను నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఏఆర్టీ చైర్మన్ కొండపల్లి శైష్టుప్రసాద్, కార్యదర్శి శ్రీధర్‌రావు, సభ్యులు శివరాం, రంగనాథ్, ఉపేందర్, కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు

యువత క్రీడల్లో రాణించాలి : భిక్షం


క్రికెట్ పోటీలు ప్రారంభిస్తున్న భిక్షం

తుంగతుర్తి : యువత క్రీడల్లో రాణించాలని మోదాల భిక్షం అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామంలో తన కుమారుడు శేఖర్ జ్ఞాపకార్థ జిల్లా స్థాయి నిర్వహించిన క్రికెట్ క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడల్లో రాణించినప్పుడే గ్రామానికి గుర్తింపు లభిస్తుందన్నారు. కార్యక్రమంలో మోదా ల పరమేష్, సైదులు, సతీష్, రాజేష్, అర్జున్, క్రీడాకారులు పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి : సత్తన్నగౌడ్

తుంగతుర్తి : బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని టీఆర్ఎస్ తుంగతుర్తి నియోజకవర్గ నాయకుడు తీగల సత్తన్నగౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత మూడున్నరేళ్ల కాలంలో 365 సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. గౌడ కులస్తుల కోసం పార్లమెంట్‌లో నీరా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని భువనగిరి ఎంపీ బూర నర్సయ్యగౌడ్ మంజూరు చేసేలా చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. బంగారు తెలంగాణ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.

బాలెంలల సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు పూర్తి

- రూ.1.15కోట్లతో నిర్మాణం
- త్వరలో మంత్రి జగదీష్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

సూర్యాపేటరూరల్ : తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం రోజురోజుకు అభివృద్ధి చెందుతూ దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా ముందుకు దూసుకుపోతుంది. గత 60 ఏళ్ల కాలంలో దేశంలో ఎన్నో రాజకీయ పార్టీలు అధికారంలోకి వచ్చినా వారు ఇచ్చిన హామీలను నేరవేర్చక పోవడంతో అభివృద్ధి కుంటుపడింది. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో ఉంచుకోని వారికి కావాల్సిన పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఆదుకుంటున్నారు. అదే విధంగా దేశానికి అన్నం పెట్టే రైతన్నను ఆదుకునేందుకు వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడం కోసం మిషన్ కాకతీయ పేరుతో చెరువులను పునరుద్ధరించడం జరిగింది. ఇప్పటికే వ్యవసాయానికి 24గంటల కరెంటు ఇవ్వడంతో ఇక రైతులకు కరెంటు ఇబ్బందులు తొలగిపోయాయి. 24గంటల కరెంటు సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు ఉండకుండా కొన్ని వేల కోట్లతో నూతన సబ్‌స్టేషన్లు ప్రభుత్వం నిర్మిస్తుంది. అందులో భాగంగా మండల పరిధిలోని బాలెంలలో 33,11కేవీ సబ్‌స్టేషన్ నిర్మించేందుకు రాష్ట్ర విద్యుత్ ఎస్సీ అభివృద్ధిశాఖల మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సహకారంతో రూ.1.15కోట్ల నిధులు విడుదల చేయడంతో నేడు సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు పూర్తయ్యాయి. త్వరలో మంత్రి జగదీష్‌రెడ్డి చేతుల మీదుగా సబ్‌స్టేషన్ ప్రారంభానికి సిద్ధంగా ఉంది. సబ్‌స్టేషన్ నిర్మాణంతో బాలెంల, దాస్‌తండా, బుర్కపిట్టతండా, రామన్నగూడెం, రేఖ్యానాయక్‌తండా, ఆరెగూడెం, ఎరుకలతండాలల్లో లోఓల్టేజ్ సమస్య తగ్గుతుంది. ఇంతకు మునుపు సబ్‌స్టేషన్ లేక కరెంటు సమస్యతో ఇబ్బందులు పడేవాళ్లమని, నేడు నూతన సబ్‌స్టేషన్ నిర్మాణంతో లోఓల్టేజ్ సమస్య తీరుతుందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మా గ్రామంలో నూతన సబ్‌స్టేషన్ నిర్మించిన తెలంగాణ ప్రభుత్వానికి మంత్రి జగదీష్‌రెడ్డికి ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.


బాలెంలలో నిర్మించిన నూతన సబ్‌స్టేషన్

సబ్‌స్టేషన్ నిర్మించడం సంతోషంగా ఉంది



ఇంతకు మునుపు మా గ్రామంలో సబ్‌స్టేషన్ లేక పోవడంతో కరెంటు ఇబ్బందులు ఉండేవి. నేడు నూతనంగా సబ్‌స్టేషన్ నిర్మించడంతో కరెంటు ఇబ్బందులు తొలగనున్నాయి. సబ్‌స్టేషన్ నిర్మించిన తెలంగాణ ప్రభుత్వానికి మంత్రి జగదీష్‌రెడ్డికి మా గ్రామ ప్రజలు రుణపడి ఉంటారు.

– పల్స నరేష్‌గౌడ్, బాలెంల

ఉండ్రుగొండ లక్ష్మీనృసింహ ఆలయంలో అధ్యయనోత్సవాలు


స్వామి వారికి పూజలు చేస్తున్న ఆచార్యులు, అర్చకులు

చివ్వెంల : మండల పరిధిలోని వల్లభాపురం ఆవాసం ఉండ్రుగొండ గిరి దుర్గంలోని కొలువైన లక్ష్మీనృసింహ ఆలయంలో శుక్రవారం ఘనంగా అధ్యయనోత్సవ కార్యక్రమాలు ఆచార్యులు అరవిందాచార్యులు జరిపించారు. ఈ సందర్భంగా తీర్థగోష్టితో ప్రారంభించి నమ్మళ్ వారి పరమపదోత్సవం, తెతిరువాయుముడి సేవాకాలం, ఇరామనీషమత్తందారి సేవాకాలం, ఉపదేశవ తిరుమలై సేవాకాలం, నిత్య సేవాకాలం, ధనుర్మాసం మహోత్సవ సేవాకాలం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు కృష్ణమాచార్యులు, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ చకిలం కృష్ణకుమార్, డాక్టర్ ఆదుర్తి రామయ్య, పాండురంగాచారి, మధుసూదన్‌రావు, గోపాలకృష్ణ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి


క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న దామోదర్‌రెడ్డి

చివ్వెంల : గ్రామస్థాయిలో యువకులు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కుడకుడ గ్రామానికి చెందిన యువకులు ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించి ఆయన మాట్లాడారు. క్రీడాకారులు సొంతంగా క్రీడా ప్రావీణ్యం ఏర్పర్చుకోవాలన్నారు. క్రీడల ఏర్పాటు చేసిన యువజన నాయకులు ఎల్మినేటి అభినవ్‌ను అభినందించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పద్మ, మాజీ జడ్పీటీసీ చింతమళ్ల రమేష్, జిల్లా నాయకులు గుర్రం సత్యనారాయణరెడ్డి, బంటు చొక్కయ్య, అన్వర్, నాగరాజు, ఫయాజ్, ఉపేందర్, స్వామినాయుడు, లింగయ్య, సమీర్, పండు, రాకేష్‌రెడ్డి, జహీర్, లక్ష్మణ్, దయాకర్, విజయ్‌లు పాల్గొన్నారు.

7న ఆప్ సర్పంచ్ అభ్యర్థుల ఎంపిక


సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

భానుపురి : ఆప్ కార్యాలయంలో ఈ నెల 7న ఉదయం10 గంటలకు నియోజకవర్గ పరిధిలోని 25 గ్రామాలకు ఆప్ సర్పంచ్ అభ్యర్థులను ప్రకటిస్తుందని ఆ పార్టీ జిల్లా కన్వీనర్ లింగిడి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అవినీతి రహిత సమాజ స్థాపనే లక్ష్యంగా పని చేస్తున్న ఆప్ రానున్న పంచాయతీ ఎన్నికల్లో అన్ని గ్రామల్లో అభ్యర్థులను వారి బయోడేటా, సేవా కార్యక్రమాల ఆధారంగా ఎంపిక చేస్తామని అన్నారు. నేడు 25 గ్రామాల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సర్పంచ్ అభ్యర్థులను ఎంపిక చేయనున్న కార్యక్రమానికి కేంద్ర కమిటీ ప్రతినిధులు కూడా వస్తారని అన్నారు. కార్యక్రమంలో ఆప్ నాయకులు మనోహర్, సోమయ్య, మల్సూర్, లింగిడి శ్రీను, తన్నీరు వెంకన్న, అల్లి వీరన్న, కోల సైదులు, ఉప్పల సందీప్, శిగ వెంకన్న, కె.సుధాకర్‌రెడ్డి, మహిపాల్, రాహుల్ పాల్గొన్నారు.

‘అయుత ధర్మదీక్షను విజయవంతం చేయాలి’

చివ్వెంల : ఈ నెల 7న ప్రజ్ఞాపూర్ గజ్వేల్‌లో జరిగే అయుత ధర్మదీక్షను విజయవంతం చేయాలని టీఎస్‌సీపీఎస్ఈయూ మండల అధ్యక్షుడు వై.కృష్ణారెడ్డి శుక్రవారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలనే ప్రధాన డిమాండ్‌తో జరిగే దీక్షకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రవీందర్, దిలీప్, నవీన్‌కుమార్, సురేష్‌కుమార్, కమల, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

చెట్లముకుందాపురంలో ఉచిత మెగా వైద్య శిబిరం

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని చెట్లముకుందాపురంలో సూర్యతేజ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 7న ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు మిర్యాల మంగయ్యగౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వైద్య శిబిరం ద్వారా హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ వైద్య నిపుణులతో గుండె, రక్త పరీక్షలు, అన్ని రకాల వ్యాధులకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి : యల్లయ్య

భానుపురి : కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశ పెట్టాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు గుద్దేటి యల్లయ్య, రాష్ట్ర నాయకుడు చింతలపాటి చిన్న శ్రీరాములు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో బీజేపీ జిల్లా కార్యాలయం ఎదుట నల్ల జెండాలతో మౌన దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీల చిరకాల డిమాండ్ వర్గీకరణేనని, దాన్తోనే ఎస్సీలకు సరైన న్యాయం జరగుతుందని అన్నారు. కేంద్రం పలు సామాజిక విషయాల్లో అద్భుతమైన సంస్కరణలు చేస్తుందని, అదే బాటలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని కోరారు. తమ వాణి పార్లమెంట్‌కు వినబడే వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి నిరసన కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. కార్యక్రమంలో నాయకులు వీరస్వామి, వెంకన్న, శ్రీరాములు, ఏడుకొండలు, సావిత్రమ్మ, శ్రీను, కనకయ్య పాల్గొన్నారు.

వ్యవసాయ పరిశోధన కేంద్రాల సందర్శన


వ్యవసాయ విద్యాలయ పరిశోధన కేంద్రాలను పరిశీలిస్తున్న డీలర్లు

గరిడేపల్లి : మండలంలోని గడ్డిపల్లి గ్రామంలో గల కృషి విజ్ఞాన కేంద్రంలో దేశీ డిప్లొమో కోర్సు చేస్తున్న కోరమాండల్ ఫర్టిలైజర్స్ (మన గ్రోమోర్) రిటైల్ స్టోర్స్ మేనేజర్లను ఒక రోజు శిక్షణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో గల ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయంలోని వివిధ పరిశోధన క్షేత్రాలను సందర్శించేందకు తీసుకవెళ్లినట్లు కేవీకే డైరెక్టర్, దేశీ ఫెసిలిటేటర్ ఘంటా అమరేందర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా డిజిటల్ టెక్నాలజీ ద్వారా చేపడుతున్న వివిధ కార్యక్రమాల గురించి ఎలక్ట్రానిక్ వింగ్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.సుధాకర్‌రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించినట్లు తెలిపారు. దేశంలోనే ఎలక్ట్రానిక్ వింగ్‌ను ఏర్పాటు చేసిన ఘనత తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయానిదని వివరించారన్నారు. వివిధ పంటలపై రూపొందించిన లఘు చిత్రాల డీవీడీలు, పుస్తక ప్రచురణలు, కాల్‌సెంటర్‌లు, డిజిటల్ రికార్డింగ్ ల్యాబ్‌లను చూపుతూ వాటిపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. అలాగే వరి పరిశోధనా కేంద్రాన్ని సందర్శించి వివిధ రకాల వరి సాగు గురించి డాక్టర్ చంద్రమోహన్ వివరించినట్లు చెప్పారు. అనంతరం సమగ్ర వ్యవసాయ విభాగపు ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ గోవర్ధన్ క్షేత్రంలో మోడల్‌గా ఏర్పాటు చేసిన ప్రదర్శనా క్షేత్రాన్ని పూర్తిగా వివరించారన్నారు. చిరుధాన్యాల క్షేత్రాలను సైతం సందర్శించినట్లు తెలిపారు. ఈ సందర్శనలో కేవీకే శాస్త్రవేత్త లవకుమార్, కార్యాలయ సహాయకుడు ఎం.సైదులు, కోరమాండల్ మేనేజర్స్ తదితరులు ఉన్నారు.

సంక్షిప్తం...

బొడ్రాయిబజార్ : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఓబీసీ డిపార్ట్‌మెంట్ స్టేట్ కన్వీనర్‌గా సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన యలగందుల రాము నియామకమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ పార్టీ పటిష్టతకు పాటుపడుతానన్నారు. తన నియామకానికి సహకరించిన ఏఐసీసీ నాయకురాలు సోనియా గాంధీ, అధ్యక్షుడు రాహుల్‌గాంధీ, ఏఐసీసీ ఓబీసీ చైర్మన్ కేసీ లెంకా, టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తంకుమార్‌రెడ్డి, మల్లు భట్టి విక్రమార్క, తెలంగాణ రాష్ట్ర చైర్మన్ జె.చిత్తరంజన్ దాస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

బొడ్రాయిబజార్ : ఏకీకృత ఫీజు విధానంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన తిరుపతిరావు కమిటీని వెంటనే రద్దు చేయాలని టీఎస్‌యూ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు గుండగోని శేషుగౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం పట్టణంలోని 60ఫీట్ల రోడ్డులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా 10శాతం ఫీజులు పెంచుకోవచ్చని ఆ కమిటీ నివేదిక ఇవ్వడం ప్రైవేట్ విద్యా సంస్థలకు వత్తాసు పలకడమే అన్నారు. సమావేశంలో హుస్సేన్, యశ్వంత్, భరత్, చంద్రరెడ్డి పాల్గొన్నారు.

బొడ్రాయిబజార్ : ఈ నెల 10న నిర్వహించే టీఎస్ ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల చలో రవీంద్రభారతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీఎస్ ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సంఘం డిపో కార్యదర్శి ఈదుల శంకరయ్య శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. సూర్యాపేట జిల్లాలోని విశ్రాంత ఉద్యోగులంతా సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు.

బొడ్రాయిబజార్ : నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా సూర్యాపేట జిల్లా తెలంగాణ అర్చక సమాఖ్య తరపున నూతన డైరీని జిల్లా కలెక్టర్ సురేంద్రమోహన్‌కు సంఘం జిల్లా అధ్యక్షుడు వలివేటి వీరభద్రశర్మ అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు రామాచార్యులు, కార్యదర్శి సీతరామాచార్యులు, రామానుజచార్యులు, సతీష్‌కుమారాచార్యులు, నల్లగొండ జిల్లా అధ్యక్షుడు కుమారాచార్యులు, మోహన్‌శర్మ పాల్గొన్నారు.

బొడ్రాయిబజార్ : పూలే, అంబేద్కర్ ప్రచార రథయాత్ర నేడు శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రైతుబజార్ అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకోనుందని తెలంగాణ సామాజిక, ప్రజా సంఘాల ఐక్యవేదిక జిల్లా చైర్మన్ వసంత సత్యనారాయపిళ్లై, జిల్లా కన్వీనర్ ధీరావత్ రవినాయక్ తెలిపారు. శుక్రవారం టీమాస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా పూలే విగ్రహం వద్ద నిర్వహించే సభకు వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాలు, సామాజిక సంఘాలు, దళిత సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. సమావేశంలో నాయకులు సైదులు, గోపి, గోవింద్, నర్సింహారావు, శ్రీకాంత్, జ్యోతి, యాదగిరిరావు, రవి, నాగయ్య, వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, అహ్మద్ పాల్గొన్నారు.



మొక్కలకు నీళ్లు పోస్తున్న ఏపీడీ రాజు, అధికారులు

నాటిన ప్రతీ మొక్కను సంరక్షించాలి

- ఏపీడీ రాజు

సూర్యాపేటరూరల్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారంలో నాటిన ప్రతీ మొక్కను సంరక్షించాలని ఏపీడీ రాజు, ఎంపీడీఓ నాగిరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయం, మండల పరిధిలోని కుసుమవారి గూడెంలో గ్రీన్‌డే కార్యక్రమంలో భాగంగా మొక్కలకు నీళ్లు పోసి వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణాన్ని కాపాడేందుకు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టిందని, నాటిన మొక్కలను రక్షించే బాధ్యత ప్రతి ఒక్కరి ఉందన్నారు. చెట్లు లేనిదే జీవకోటి లేదన్నారు. కార్యక్రమంలో అధికారులు సూపరింటెండెంట్ శ్రీనివాస్‌రావు, ఈఓపీఆర్డీ శోభరాణి, రాము, కృష్ణ, కార్యాలయ సిబ్బంది శ్రీను, స్వామి, కౌసర్, నాగరాజు పాల్గొన్నారు.

సమస్యలు ఉంటే ఫిర్యాదు చేయాలి



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రవళికాప్రకాష్

సూర్యాపేట అర్బన్ : మున్సిపాలిటీలో సమస్యలు ఉంటే నేరుగా కార్యాలయానికి వచ్చి చైర్‌పర్సన్‌కు, కమిషనర్‌కు ఫిర్యాదు చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గండూరి ప్రవళికాప్రకాష్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కార్యాలయంలో పనులు ఉంటే దళారులను ఆశ్రయించకుండా ప్రజలు నేరుగా వచ్చి పనులు చేయించుకోవాలని తెలిపారు. దళారుల వల్ల చెడ్డ పేరు వస్తుందని, ప్రజలు సహకరరించాలని కోరారు. స్వచ్ఛ సర్వేక్షణ్-2018లో భాగంగా 1969 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి పట్టణంలోని సమస్యలపై ఫీడ్‌బ్యాక్ అందిస్తే మనకు దేశ స్థాయిలో మెరుగైన ర్యాంకు వస్తుందని తెలిపారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. తడి, పొడి చెత్తను వేరు చేసి పురపాలిక వాహనాలకు అందించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్.శంకర్, మేనేజర్ రాంచందర్‌రావు, ఆర్వో విజయేందర్‌రెడ్డి, టీపీఓ వసుంధర, పాల్గొన్నారు.

ప్రగతి యువజన సంఘం నూతన కమిటీ

ఆత్మకూర్.ఎస్ : మండల పరిధిలోని మొక్కుడుదేవులపల్లిలో ప్రగతి యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఇరుగు అనీల్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కోడి ఉదయ్, ఉపాధ్యక్షుడిగా బెల్లంకొండ సాయి, ప్రధాన కార్యదర్శిగా ఇరుగు సుధీర్, సహాయ కార్యదర్శిగా ఉపేందర్, కోశాధికారిగా ఇరుగు కరుణాకర్, క్రీడల అధికారిగా ఈ.మధు, సాంస్కృతిక అధ్యక్షుడిగా కె.ఉపేందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

'దాడి చేసిన వారిని శిక్షించాలి'

బొడ్రాయిబజార్ : దళితులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు యర్రమల్ల రాములు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం ఆ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. హింసను అరాచక సంఘాలను వెంటనే రద్దు చేసి ప్రజలు ప్రశాంతంగా జీవించేలా చర్యలు చేపట్టాలన్నారు. రాజ్యాంగ హక్కులు అందరికి అందేలా చూడాలన్నారు. సమావేశంలో నాగేశ్వర్‌రావు, వినయ్‌బాబు, పురుషోత్తం, పరమేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ దవాఖానలో పచ్చదనం

- దవాఖాన ఆవరణలో గ్రీనరీ ఏర్పాటు
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు



ఏరియా దవాఖాన ఎదుట ఏర్పాటు చేసిన పూల మొక్కలు

సూర్యాపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని ఏరియా దవాఖాన ఎదుట ఎటు చూసినా పచ్చని మొక్కలు దర్శనమిస్తూ దవాఖానకు వచ్చిపోయే వారికి ఆహ్లాదాన్ని పంచుతున్నాయి. ఇప్పటికే ప్రభుత్వ వైద్యశాలలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దుతున్న తెలంగాణ ప్రభుత్వం దవాఖానలో రోగుల తాకిడికి తగినట్లు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తుంది. కాగా దవాఖానకు వచ్చిన రోగులకు, సందర్శకులకు ఆహ్లాదకరంగా ఉండే విధంగా దవాఖాన ఎదుట కుడి ఎడమ వైపుల్లో పార్కులను ఏర్పాటు చేసి చుట్టూ రక్షణ తీగను అమర్చడంతో అవి అందంగా పెరిగి అందరిని ఆకర్శిస్తున్నాయి. మంత్రి జగదీష్‌రెడ్డి ప్రత్యేక కృషితో దవాఖాన అభివృద్ధి నిధులతో గతంలో పెంచుతున్నవి కాకుండా ఇటీవల మరికొన్ని ప్రత్యేక ఆకర్షణగా ఉండే మొక్కల్ని తెప్పించి దవాఖాన ఎదుట ఏర్పాటు చేయడంతో వచ్చిపోయే ప్రతి ఒక్కరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎప్పుడు ఇక్కడ ఇంత మంచి వాతావరణం చూడలేదు. తెలంగాణా ఏర్పాటుతో అన్ని రంగాల్లో సూర్యాపేట అభివృద్ధి జరుగుతుందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



దవాఖాన వెనుక భాగంలో ఏర్పాటు చేసిన పచ్చని పార్క్



దవాఖాన వెనుక భాగంలో పెంచుతున్న గ్రీనరీ

పార్క్‌కు వచ్చినట్లే ఉంది



ఏరియా దవాఖానకు రాగానే పార్క్‌కు వచ్చామా అన్నట్లు కనిపిస్తుంది. దవాఖాన ఎదుట, లోపల మంచి వాతావరణం ఏర్పాటు చేస్తున్నారు. గతంలో ఒకసారి వచ్చాను ఇక్కడి నుంచి ఎప్పుడు వెళ్లిపోదామా అన్నట్లు ఉండేది. కానీ ఇప్పుడు పూర్తి భిన్నంగా కనిపిస్తుంది. చక్కని వాతావరణాన్ని కాసేపు కూర్చొని ఆస్వాదించాలనిపిస్తుంది. ఇలా చెట్లు పెట్టడం మంచి పరిణామం.

– ఆంజనేయులు, సూర్యాపేట

మంత్రి సలహా మేరకే ఏర్పాటు చేశాం



దవాఖాన ఇంత మంచిగా కావడానికి మంత్రి జగదీష్‌రెడ్డి చేసిన కృషి ఎంతో ఉంది. ఇప్పుడు దవాఖానకు వచ్చిన వారు కూడా చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడ రాజీ పడకుండా పచ్చదనం, పరిశుభ్రత పాటిస్తున్నాం. ఇంకా అభివృద్ధి చేస్తాం.

– సంపత్‌కుమార్, సూపరింటెండెంట్, ఏరియా దవాఖాన

వైభవంగా సాగుతున్న ధనుర్మాసోత్సవాలు

- వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఘనంగా లక్ష కుంకుమార్చన
- భక్తులతో కిక్కిరిసిన ఆలయం

బొడ్రాయిబజార్ : ధనుర్మాసోత్సవ పూజలను సూర్యాపేట జిల్లా కేంద్రంలో శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఆలయ ప్రధానార్చకుడు ఎన్.సీహెచ్.వేణుగోపాలచార్యులు చేతుల మీదుగా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు, మహిళలతో దేవాలయం ప్రతి రోజు కిక్కిరిసిపోతుంది. శుక్రవారం ఆలయంలో లక్ష కుంకుమార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో తెల్లవారుజాము నుంచే అమ్మవారికి అష్టోత్తర శతనామార్చాన పూజలు, తిరుప్పావై ప్రభాకాలం, బాలభోగం నివేదన నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించిన మంటపంలో లక్ష్మి అమ్మవారిని అలంకరించారు. సుమారు 600మంది మహిళలు అమ్మవారికి లక్ష కుంకుమార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు పూజా వైభవాన్ని భక్తులకు వివరించారు. ధనుర్మాసంలో సకల సౌభాగ్యాలు, సిరి సంపదలు అనుగ్రహించే లక్ష్మి అమ్మవారిని పూజించడం వల్ల ప్రజలంతా సుఖ సంతోషాలు, సిరి సంపదలు పొంది అమ్మవారి అనుగ్రహాన్ని పొందుతారన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని పట్టు వస్త్రాలు, విశేష పూలమాలలతో అలంకరించగా దేవాలయం మహిళా భక్తులతో కిక్కిరిపోయింది. పూజ అనంతరం హాజరైన భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గవ్వ వనజ కృష్ణారెడ్డి, ఆలయ నిర్వహణ అధికారి సీహెచ్.వెంకటనారాయణ, ధర్మకర్తలు గజ్జల రవీందర్, మిర్యాల రమేష్, రంగినేని మాధవరావు, వికాస తరంగిణి అధ్యక్షుడు టీఎస్వీ సత్యనారాయణ, ఉప్పల గోపాలకృష్ణ, తాటికొండ మంజుల, అరుణమ్మ, ఆండాల్‌గోష్టి భక్త బృందం సభ్యులు పాల్గొనగా ఆలయ అర్చకులు సంకర్షణచార్యులు, శ్రీహరిచార్యులు, రవికుమారాచార్యులు అమ్మవారిని కుంకుమతో అర్చించారు.



అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న అర్చకులు



పూజా ప్రాశస్త్యాన్ని భక్తులకు వివరిస్తున్న ప్రధాన అర్చకుడు వేణుగోపాలాచార్యులు



సామూహిక కుంకుమార్చన చేస్తున్న మహిళలు

What is dimensional analysis?



For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

P. Sreenivas
Physics Sr.Faculty,
Hyderabad
9700724464



Long Answer Questions

Continue from Dec 24th **Senior inter**

10) State basic postulates of Bohr's model of Hydrogen atom & hence derive an expression for the radius or orbit and the energy of orbital electron in a hydrogen action.

A) **BOHR'S POSTULATES: -**

→ Electron can revolve around the nucleus in certain orbits called stationery orbits. And the coulombs force of attraction between electron and positively charged nucleus provides necessary centripetal force $\frac{K(Ze)(e)}{r^2} = \frac{my^2}{r}$

→ The angular momentum of the electron is equal to integral multiple of $\frac{h}{2\pi}$ i.e., $mvr = \frac{nh}{2\pi}$, where n – 1, 2, 3, ... principle quantum numbers.

→ Electrons in the stationary orbits have a definite amount of energy which equals to the total energy of the electron in that orbit. So, they revolve without radiating energy

→ Energy is radiated or absorbed when an electron jumps from one stationery orbit to another stationery orbit. This energy is equal to the energy difference between these two orbits and emitted or absorbed as one quantum of radiation of frequency (v) given by planck's equation

$E_2 - E_1 = hv \Rightarrow E_2 - E_1 = hv = \frac{hc}{\lambda}$

This frequency is called Bohr's frequency condition or Bohr's frequency

RADIUS OF BOHR'S ORBIT: When mass of the nucleus is large compared to revolving electron then electron revolues around the nucleus in circular orbit. According to first postulate $\frac{K(Ze)(e)}{r^2} = \frac{mY^2}{r}$ ------- ⑴

According to 2nd postulate $mvr = \frac{nh}{2\pi} (OR)\ V = \frac{NH}{2\pi MR}$ ---- ⑵

After solving equations $r = \frac{n^2h^2}{4\pi^2 KZe^2 m}$

For nth orbit $r_n = \left[\frac{n^2}{4\pi^2 Kme^2}\right]\frac{n^2}{Z}$ ----------- ⑶

→ For hydrogen atom z = 1, radius of the 1st orbit

$r_1 = 0.529 \times 10^{-10}$ m ≙ $0.53\ A^o$

This value is called Bohr's radius & orbit is called Bohr's orbit

→ In general radius of nth orbit of a hydrogen like atom is given by $r_n = 0.53 \times \frac{n^2}{Z} A^o$

ENERGY OF ELECTRON IN THE ORBIT: The kinetic energy of electron revolving round the nucleus in nth orbit is given by

$K_n = \frac{1}{2}mv^2 = \frac{2\pi^2K^2e^4m}{n^2} \cdot \frac{Z^2}{n^2}$ ---------- ⑷ $\therefore K_n \alpha \frac{Z^2}{n^2}$

→ If the reference level is at infinite then electrostatic P.E. is given by $U_n = \frac{-K(Ze)(e)}{r_n} = -Ke^2\left[\frac{4\pi^2 KMZe^2}{n^2h^2}\right]$

$\therefore U_n = \frac{-4\pi^2K^2e^2M}{h^2}\left(\frac{Z^2}{n^2}\right)$ ------ ⑸

Total energy of the $E_n = K_n + U_n = \frac{-2\pi^2K^2mz^2e^4}{n^2n^2}$ in the nth orbit $En = \frac{-2\pi^2K^2e^4m}{n^2}\left(\frac{z^2}{n^2}\right)$ ....⑹

Above equation can be simplified as $En = -13.6\frac{z^2}{n^2}ev$


→ When -13.6 ev in the T.E. of the e- in the ground state of an Hydrogen atom

∴ P.E. : K.E.: T.E = - 2:1:-1.

11) Explain the principle and working of a nuclear reactor with the help of a diagram

A) **NUCLEAR REACTOR: -** A nuclear reactor is a device in which nuclear fission can be carried out through sustained & a controlled chain reaction. By making use of Uranium as a fuel, the products such as neutrons, Radio isotopes & heat energy are produced.

Construction: A nuclear reactor consists of thick blocks of carbon surrounded by thick absorbing walls of concrete as in fig



→ The other parts of the nuclear reactor are as follows

1) **Nuclear Fuel: -**

The fissionable material used in the reactor is called nuclear fuel. The nuclear fuels used are natural Uranium, enriched uranium platinum U – 233

2) **Moderator:** Moderators are used to slow down the fast moving neutrons those participate in fission process. Heavy water, graphite are used as moderators.

3) **Control Rods: -** Control rods absorb the neutrons and control the chain reaction. Cadmium & boron are used as control rods.

4) **Coolant**: -The heat generated in fuel elements is removed by using suitable coolant to flow around them. The coolants used are water, molten sodium etc.

5) **Protective Shield: -** Nuclear radiations are harmful for human body. To protect from these radiations thick walls of cement, concrete & lead is provided around the reactor. This is called shielding.

Working of Reactor: - Uranium fuel rods are placed in the aluminum cylinders which are separated by some distance. The graphite moderator is placed in between the fuel cylinder. When a few ^{235}U nuclei undergo fission, fast neutrons are liberated. These neutrons pass through graphite moderator, it slows down the fast moving neutrons. These are captured by U^{235} to carry out chain reaction the heat generated is used for heating water & produce steam. This steam is made to rotate turbines and generate electricity

Uses:

i) To generate electric power

ii) To produce nuclear fuel plutonium – 239 & other Radioactive materials

INTER SPECIAL PHYSICS

12) What is radioactivity? State the law of radioactive decay, show that radioactive decay is exponential in nature.

A) **Radio – Activity: -** It is a nuclear phenomenon in which an unstable nucleus disintegrate spontaneously by emitting α, β, γ rays is called Radio – activity.

Law of Radioactivity Decay: -

The no of nuclei decaying per unit time at any instant is directly proportional to the number of nuclei (N) present at that instant & is independent of the external physical conditions like temperature, pressure, chemical composition etc.

Explanation: -

→ Let N be the number of radioactive atoms present at a time t & N_o is the initial no of radioactive nuclei

→ Let d_N atoms disintegrates in time dt according to the law of radioactive decay $\frac{dN}{dt} \alpha N \Rightarrow \frac{dN}{dt} = -\lambda N$ ------ ⑴

Where λ - proportionality constant & is called decay constant (or) disintegration constant

→ -ve sign indicates that as time increased N decreases

$\frac{dN}{N} = -\lambda dt$ I.O.B.S

$Log_e N = -\lambda t + C$, C – constant of integration


At time t = 0, N = N_o

We get $\log_e N_o = e$

$\log_e N = -\lambda t + \log_e N_o$

$\log_e N - \log_e N_o = -\lambda t$

$log_e\left(\frac{N}{N_o}\right) = -\lambda t$ ∴ $N = N_o\, e^{-\lambda t}$



→ Above equation is known as the decay law. It is an exponential law

Very Short Answers

1. PHYSICAL WORLD **Junior inter**

1) What is Physics?

A) i) Physics deals with the study of the basis laws of nature and their manifestation in different phenomena

ii) The basic laws of physics are universal and apply in widely different context and conditions

2) What is discovery of C.V. Raman?

A) Sir C.V. Raman discovered Raman effect scattering of light by molecules is known as Raman effect

3) Which of the following has symmetry

a) Acceleration due to gravity (b) law of gravitation

A) a) Acceleration due to gravity is symmetry

b) Law of gravitation is symmetry

4) What is contribution of S. Chadra Sekhar to Physics?

A) Chadra Sekhar limit structure and evolution of stars i.e. Chadra sekhar limt = 1.4 times of mass of sun

5) What are the fundamental forces in nature?

A) They are four fundamental forces in nature

1) The Gravitational force
2) The Electromagnetic force
3) The strong nuclear force and
4) The weak nuclear force

2. UNITS AND MEASUREMENTS

1) Distinguish between Accuracy and Precision?

A)

Accuracy	Precision
1) The degree of closeness of a measured value to its true value is accuracy	1) The degree of closeness among several measured value is precision
2) It depends on the errors	2) Precision depends on the least count of the measuring instrument

2) What are the different types of errors that can occur in a measurement?

A) Mainly they are three types of errors

1) Systematic errors
2) Random errors
3) Gross erros

3) Distinguish between fundamental units and derived units?

A) Fundamental units: - The units of the fundamental physical quantities are called "Fundamental units".

Ex: - Meter, Kilogram, Second etc

4) Express unified atomic mass unit in Kg?

A) 1 unified atomic mass unit = 1 amu = $\frac{1}{12}$ of the mass of carbon 12 atom. 1 amu = 1.66×10^{-27} Kg.

5) What is dimensional analysis?

A) The analysis in which a physical quantity is represented as mathematical powers of fundamental physical quantities is called the dimensional analysis

Ex: - [Force] = mLT^{-2}

6) The velocity of a body is given by V = At^2 + Bt + C if V and t are expressed in SI, what are the units of A, B and C ?

A) Here V = At^2 + Bt + C according to principle of Homogeneity

[V] = [At^2] = [Bt] = [C]

[V] = [At^2] ⇒ LT^{-1}

LT^{-1} = [A].T^2 ⇒ [A] = LT^{-3}

So, unit of A is ms^{-3} similarly

And [V] = [C] ⇒ [C] = LT^{-1} so unit of C is ms^{-1}

7) State the number of significant figures in the following

a) 6729 b) 0.024 c) 0.08240 d) 6.032 e) 4.57 x 10^8

A) a) 6729 contains four significant figures

b) 0.024 contains only two significant figures

c) 0.08240 contains four significant figures

d) 6.032 contains four significant figures

e) 4.57 x 10^8 contains three significant figures

8) How can systematic errors be minimized or eliminated?

A) By improving experimental techniques, selecting better instruments

9) The error in measurement of radius of a sphere is 1% What is the error in the measurement of volume?

A) Given

Volume of sphere

$(v) = \frac{4}{3}\pi r^3$ i.e $v \propto r^3$

$\Rightarrow \frac{\Delta v}{v} = 3\left(\frac{\Delta r}{r}\right)$

$\therefore \frac{\Delta v}{v} \times 100 = 3\left(\frac{\Delta r}{r} \times 100\right)$

$\Rightarrow \frac{\Delta v}{v} \times 100 = 3(1\%)$

$\Rightarrow \frac{\Delta v}{v} \times 100 = 3\%$

10) The parentage error in the mass and speed are 2% and 3% respectively. What is the maximum error in kinetic energy calculate using these quantities.

A) Given:-

$\frac{\Delta m}{m} \times 100 = 2\%$

$\frac{\Delta v}{v} \times 100 = 3\%$

But K.E = $\frac{1}{2}mv^2$

i.e, K.E $\alpha\ mv^2$

$\Rightarrow \frac{\Delta KE}{KE} \times 100$

$\Rightarrow \frac{\Delta m}{m} \times 100 + 2\frac{\Delta v}{v} \times 100$

3. MOTION IN A STRAIGHT LINE

1) The states of motion are relative explain?

A) Motion is relative a person standing in a moving bus is at rest with respect to bus and is in motion with respect to observer.

2) How is the average velocity different from instantaneous velocity?

A) Average velocity is defined as the ratio of total displacement to the total time.

Velocity of a particle at a particular instant of time is known as instantaneous velocity.

Incase of uniform motion instantaneous velocity = average velocity

3) Give an example where the velocity of an object is zero but the acceleration is not zero?

A) For a body vertically projected, it reaches maximum height velocity v = 0, acceleration due to gravity 'g' acts on it.

4) A vehicle travels half the distance 'L' with speed v_1 and the other half with speed v_2 . what is the average velocity?

A) Average speed = $\frac{Total\ distance}{Total\ time}$

$s_1 = \frac{L}{2}; t_1 = \frac{L}{2v_1}$

$s_2 = \frac{L}{2}; t_2 = \frac{L}{2v_2}$

$(v) = \frac{\frac{L}{2}+\frac{L}{2}}{\frac{L}{2v_1}+\frac{L}{2v_2}} = \frac{\frac{2L}{2}}{\frac{L}{2}\left[\frac{1}{v_1}+\frac{1}{v_2}\right]}$

$[v] = \frac{2}{\left[\frac{v_1+v_2}{v_1v_2}\right]}$

$\boxed{[v] = \frac{2v_1v_2}{v_1+v_2}}$

4. MOTION IN A PLANE

1) The vertical component of a vector is equal to its horizontal component. What is the angle made by the vector with x-axis?

A) Let the vector is $\bar{A}$

Vertical component of $\bar{A}$ = A sinθ

Horizontal component of $\bar{A}$ = A cosθ

When θ is the angle with x -axis

Given A sinθ = A cos θ

$\Rightarrow \frac{\sin\theta}{\cos\theta} = 1 \Rightarrow Tan\theta = 1$

$\therefore \boxed{\theta = 45}$

2) A vector $\bar{v}$ makes an angle with the horizontal the vector is rotated through an angle α. Does this rotation change the vector $\bar{v}$?

A) Magnitude remains constant direction changes for any value of α other than 2Tv, 4Tv, 6Tv......

3) Two forces of magnitude 3 units and 5 units acts at 60° with each other what is the magnitude of their resultant?

A) Given $|P| = 3$ $|\bar{Q}| = 5, Q = 60^o$

Magnitude of resultant

$R = \sqrt{P^2 + Q^2 + 2PQ\cos\theta}$


$R = \sqrt{3^2 + 5^2 + 2.3.5\cos 60}$

R = ≠ units

4) $\bar{A} = i + j$ what is the angle between the vectors and x - axis

A) $\bar{A} = i + j$

If α is the angle made with x - axis



$Tan\alpha = \frac{AY}{AX} = 1$ $\boxed{\alpha = 45^o}$

5) If $\bar{P} = 2i + 4j + 14K$ and $\bar{Q} = 4i + 4j + 10K$. Find the magnitude of $\bar{P} + \bar{Q}$?

A) $\bar{P} + \bar{Q} = (Q + 4)i + (4 + 4)j + (10 + 14)K$

$\bar{P} + \bar{Q} = 6i + 8j + 24K$

Magnitude of P + Q = $|\bar{P} + \bar{Q}|$

$= \sqrt{36 + 64 + 576}$

$= \sqrt{676}$

= 26 units

6) Can vector of magnitude zero have non zero components?

A) A vector of magnitude zero cannot have non zero components magnitude of a vector is,

If $\bar{a} = axi + ayj + az\bar{K}$ then its magnitude is

$a = \sqrt{a^2x + a^2y + a^2z}$ Here $a = 0$ only when $ax = 0, ay = 0, az = 0$

7) What is the acceleration of a projectile at the top of its trajectory ?

A) Acceleration of a projectile at the top of its trajectory is equal to acceleration due to gravity (g) .

8) When two right angled vectors of magnitude 7 units and 24 units combine, what is the magnitude of their resultant?

A) Let $|\bar{P}| = 7$ $|\bar{Q}| = 24$

Given , angle between $\bar{P}$ and $\bar{Q}$, $\theta = 90^o$

Magnitude of their resultant,

$R = \sqrt{P^2 + Q^2 + 2PQ\cos\theta}$

$R = \sqrt{7^2 + 24^2 + 2 \cdot 7 \cdot 24\cos 90^0}$

$R = \sqrt{625}$

R = 25 units

- ఆపదలో రక్తం అందించేందుకు సోషల్ మీడియాలో ఒక్కటయ్యారు...
- నాలుగు నెలల వ్యవధిలో 50 మందికి రక్తం అందించారు..
- ప్లేట్‌లెట్స్ ఇవ్వడంపై విస్తృత ప్రచారం.. ఇప్పటికే ఓ పేషెంట్‌కు దానం
- 'సేవ్ లైఫ్ బ్లడ్ డోనర్స్' పేరుతో వాట్సప్ గ్రూప్ నిర్వహిస్తున్న పాతికేళ్ల యువ 'రక్తం'

సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టులు పెడుతూ చిక్కుల్లో పడి చివరకు ఊచలు లెక్కించడం.. స్నేహం పేరుతో కొత్త పరిచయాలు చేసుకుంటూ చివరకు జీవితాన్ని అర్ధాంతరంగా ముగిస్తున్న ఘటనలు మనం చూస్తూనే ఉన్నాం. ఇలాంటి తరుణంలో సామాజిక సేవా దృక్పథం కలిగిన కొందరు యువకులు ముందుకొచ్చారు. సోషల్ మీడియా ద్వారా ఒక్కటయ్యారు. ప్రమాదాల్లో గాయాలైన వారికి, గర్భిణులకు రక్తం అందజేస్తున్నారు 'సేవ్ లైఫ్ బ్లడ్ డోనర్స్' గ్రూప్ సభ్యులు. ప్లేట్‌లెట్స్ సైతం దానం చేయాలని ప్రచారం చేస్తూ ఓ పేషెంట్‌కు ప్లేట్‌లెట్స్‌ను అందించడం విశేషం. ఓ వైపు కుటుంబాన్ని పోషించేందుకు వివిధ వృత్తులను ఎంచుకున్న 'సేవ్ లైఫ్ బ్లడ్ డోనర్స్' గ్రూప్ యువకులు సమాజ సేవకు తగిన సమయం కేటాయిస్తూ ఆపదలో ఉన్న వారికి చేయూతను అందిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు సుమారు 350 మంది కలిగిన ఈ గ్రూపులో సభ్యులు అందిస్తున్న సేవలపై ప్రత్యేక కథనం.

– మిర్యాలగూడ రూరల్

వాట్సప్ స్నేహం.. సేవకు మార్గం



రక్తదానం చేసే వారి వివరాల నమోదు, రక్త పరీక్షల శిబిరం ఏర్పాటు చేసిన సేవ్ లైఫ్ బ్లడ్ డోనర్స్ సభ్యులు (ఫైల్)

మిర్యాలగూడ పట్టణంలోని బంగారు గడ్డ నివాసి బొడ్డు నరేష్ ప్రైవేట్ ఫైనాన్స్‌లో ఉద్యోగం చేస్తున్నాడు. ఈ క్రమంలో తన స్నేహితుని కుటుంబ సభ్యులలో ఒకరికి ఆపరేషన్ సమయంలో రక్తం కావాల్సి ఉంది. రక్తం కోసం పలువురిని సంప్రదించినా స్పందన రాలేదు. మొత్తానికి ఆపద నుంచి గట్టెక్కారు. రక్తం అవసరాన్ని గుర్తించిన నరేష్ వివిధ రంగాల్లో ఉన్న తన స్నేహితులకు ఈ విషయం తెలిపి నాలుగు నెలల క్రితం 'సేవ్ లైఫ్ బ్లడ్ డోనర్స్' గ్రూప్‌ను క్రియేట్ చేసి అవసరమైన వారికి రక్త దాతల సహకారంతో రక్తాన్ని అందిస్తున్నారు. తరచూ బ్లడ్ డోనర్స్, రక్త పరీక్షల శిబిరాలు నిర్వహించి రక్తదాతల పేర్లు సేకరించడంతో పాటు రక్త దానం చేస్తున్నారు.

రక్తం అవసరమని పోస్టు పెడితే క్షణాల్లో రక్త దాతలు సిద్ధం

'సేవ్ లైఫ్ బ్లడ్ డోనర్స్' గ్రూప్‌లో గర్భిణి, చిన్న పిల్లలతో పాటు ఇతరులకు రక్తం అవసరముందని పోస్టు పెట్టిన క్షణాల్లో రక్తం ఇచ్చేందుకు దాతలు ముందుకొస్తున్నారు. రక్తం అవసరమైన వారిని కలిసి రక్తం అందిస్తున్నారు. నాలుగు నెలల కాలంలోనే సుమారు 55 మందికి ఈ గ్రూపు సభ్యులు రక్తం ఇవ్వడం విశేషం. మిర్యాలగూడ, హైదరాబాద్, నల్లగొండతో పాటు ఇతర ప్రాంతాల వారికి రక్తం అందిస్తుంటం గమనార్హం.

ప్లేట్ లెట్స్ దానం..

డెంగ్యూ, ఇతర ప్రమాదకర అనారోగ్య పరిస్థితుల్లో ప్లేట్‌లెట్స్ తగ్గి మృత్యువాత పడుతున్న విషయాన్ని గుర్తించిన వాట్సప్ గ్రూప్ అడ్మిన్ నరేష్ ప్లేట్‌లెట్స్‌ను దానం చేయడంపై తన గ్రూప్ ద్వారా విస్తృత ప్రచారం కల్పిస్తున్నాడు. ఈ తరుణంలో మిర్యాలగూడ పట్టణానికి చెందిన సైదులు ఆపదలో ఉన్న పేషెంట్‌కు ప్లేట్‌లెట్స్‌ను అందించి వితరణ చాటుకున్నాడు.


రక్తదానం చేస్తున్న వాట్సప్‌గ్రూపు సభ్యుడు సాయి

సోషల్ మీడియాను సేవకే ఉపయోగించాలి



ఎంతో మంది రక్తం అందక చనిపోతున్నారు. 18 నుంచి 60 ఏళ్ల వయసు లోపు వ్యక్తులు 45 కిలోలకు మించి బరువు కలిగి ఉంటే మూడు నెలలకు ఒకసారి రక్తం దానం చేయడంలో ఎలాంటి ఇబ్బంది ఉండదు. అందుకే సహచర ఉద్యోగులను, వివిధ రంగాల్లో ఉన్న స్నేహితులను వాట్సాప్ గ్రూప్ ద్వారా ఒక్కటి చేసి రక్తదానం, ప్లేట్ లెట్స్ ప్రాధాన్యాన్ని తెలిపి అవసరమైన వారికి అందిస్తున్నాం. యువత సోషల్ మీడియాను సేవ చేసేందుకు ఉపయోగించాలి.

– బొడ్డు నరేష్, 'సేవ్ లైఫ్ బ్లడ్ డోనర్స్' వాట్సాప్ గ్రూప్ అడ్మిన్, మిర్యాలగూడ

ఫోన్ చేయగానే దవాఖానకు వెళ్తాం..



మన వంతుగా ఇతరులకు ఏదైనా సహాయం చేయాలనే ఆలోచన వచ్చింది. ఈ క్రమంలోనే మా స్నేహితుడు నరేష్ రక్తదానం చేస్తే ప్రాణాలను కాపాడే విధంగా ఉంటుందని చెప్పారు. దీంతో వాట్సప్ గ్రూప్‌ను ఏర్పాటు చేసుకున్నం. రక్తం అవసరమై వారు ఫోన్ చేయగానే దవాఖానకు చేరుకుని ఇస్తున్నం.

– పి.అజయ్, మొబైల్ దుకాణం యజమాని, మిర్యాలగూడ

సోషల్ మీడియాను సద్వినియోగం చేసుకుంటున్నం



వాట్సాప్, ఫేస్‌బుక్ లాంటి సోషల్ మీడియాను టైంపాస్ కోసం వాడటం సరైన విధానం కాదు. అవసరమైన సమాచారం చేరవేసేందుకు, యువత బాధ్యతగా సామాజిక సేవా కార్యక్రమాలు చేసేందుకు ఉపయోగించాలి. ప్రస్తుతం 'సేవ్ లైఫ్ బ్లడ్ డోనర్స్' గ్రూప్ ద్వారా రక్తం ఇస్తున్నాం.

– శేఖర్‌రెడ్డి

సేవ చేసేందుకు ముందుకు రావాలి



యువత తమ పరిధిలో నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చేందుకు ప్రయత్నించాలి. ఆర్థికమైన భారం పడకుండా సేవ చేసేందుకు ఎన్నో మార్గాలు ఉన్నాయి. గ్రామాలలో పరిశుభ్రతపై అవగాహన కల్పించడంతో ఇతర సేవా కార్యక్రమాలను చేపట్టేందుకు ముందుకు రావాలి.

– గణేష్, ప్రైవేట్ ఉద్యోగి

రెండువారాలకు ఒకసారి ప్లేట్‌లెట్లు ఇవ్వవచ్చు



సాధారణంగా వ్యక్తిలో 1,50,000 నుంచి 5 లక్షల వరకు ప్లేట్స్‌లెట్స్ ఉంటాయి. వాటి జీవితకాలం ఐదు రోజులు. ఆరోగ్య వంతుల నుంచి 1 లక్ష ప్లేట్ లెట్స్ తీసుకోవచ్చు. రెండు వారాలకు ఒకసారి ప్లేట్‌లెట్స్ అవసరమైన వారికి ఇవ్వవచ్చు.

– డాక్టర్ మువ్వా రామారావు, మిర్యాలగూడ

సందడే.. సందడి..

- లతీఫ్‌షా ఉర్సుకు భక్తుల తాకిడి..
- కొనుగోళ్లతో కిక్కిరిసిన దుకాణాలు
- దర్గాను సందర్శించుకున్న హిందూ, ముస్లింలు

నల్లగొండ జిల్లా కేంద్రంలో సయ్యద్ లతీఫ్‌ల్లాషా ఖాద్రి ఉర్సులో మత సామరస్యం వెల్లివిరిసింది. రెండో రోజైన శుక్రవారం సందడి నెలకొంది. ఉమ్మడి జిల్లాతో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో హిందూ, ముస్లింలు తరలివచ్చారు. గుట్టపైకి వెళ్లి దర్గాను సందర్శించుకున్నారు. మరోవైపు గుట్ట కింద పరిసరాలు దుకాణాల్లో కొనుగోళ్లతో కిక్కిరిసిపోయాయి. సర్కస్‌లో పట్టణవాసులు ఆనందంగా గడిపారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు సందడి చేశారు.

– నల్లగొండకల్చరల్

నేడు ఖవ్వాలి..

సయ్యద్ లతీఫ్‌షా ఖాద్రి ఉర్సులో భాగంగా శనివారం రాత్రి ఖవ్వాలి నిర్వహించనున్నారు. రాత్రి 7 గంటల నుంచి ఈ ప్రత్యేక కార్యక్రమం కొనసాగనుంది. ఈ కార్యక్రమానికి జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా మత సామరస్యానికి ప్రతీకగా హిందూ, ముస్లింలు తరలివస్తారు.









జీవచ్ఛవంలా..

- వెన్నెముక విరగడంతో 8ఏళ్లుగా మంచానికే పరిమితం
- కుటుంబాన్ని పోషించలేని దుర్భర స్థితి
- ఆర్థికస్థోమత లేక అవస్థలు
- కూలి పనులతో కుటుంబాన్ని సాకుతున్న ఇల్లాలు
- దాతలు ఆదుకోవాలని దంపతుల వేడుకోలు

రమావత్ నాగునాయక్‌ది నిరుపేద కుటుంబం. అయినా కూలి పనులు చేసుకుంటూ భార్య, ముగ్గురు పిల్లలను సాకుతూ ఆనందంగా జీవనం గడుపుతున్నారు. ఇలాంటి తరుణంలో అనుకోని ప్రమాదంలో నాగునాయక్ తీవ్రగాయాలపాలయ్యాడు. వెన్నెముఖ విరిగింది. నడుము చచ్చుబడింది. దవాఖానలకు తిరిగారు. అయినా నయం కాలేదు. కార్పొరేట్ వైద్యం పొందలేక అసహాయతలో ఉండిపోయారు. ముదిరి పాకాన పడి నేడు మంచానికే పరిమితమై జీవచ్ఛవంలా మిగిలాడు.

– తిరుమలగిరి(సాగర్)


మంచానికే పరిమితమైన నాగునాయక్‌కు అన్నం తినిపిస్తున్న భార్య సునిత


నాగునాయక్, ఇద్దరు కూతుళ్లు

తిరుమలగిరి (సాగర్) మండలంలోని ఎర్రచెర్వు తండాకు చెందిన 35 సంవత్సరాల వయసు గల రమావత్ నాగునాయక్ కూలి పనులతో కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. అతడికి ఎల్లాపురం తండాకు చెందిన సరితతో 15ఏళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఇద్దరు కూతుళ్లు, ఒక బాబు కలిగారు. పెద్ద కుమార్తె ప్రత్యూష ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతోంది. రెండో కుమార్తె సింధుప్రియ అనారోగ్యంతో బాధపడుతోంది. కుమారుడు మూడో తరగతి చదువుతన్నాడు. రోజూ కూలిపనులతో వచ్చే దాంతోనే కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఇంటిల్లిపాదీ ఆనందంగా గడుపుతున్నారు. ఎనిమిది సంవత్సరాల క్రితం ఒకరోజు నాగునాయక్ నాగార్జునసాగర్‌లోని భవన నిర్మాణ పనుల కోసం గ్రామస్తులతో కలిసి కూలిపనులకు వెళ్లాడు. అక్కడే మూడో అంతస్థులో నుంచి స్లాబు (పరంజాలు) కూలడంతో పైనుంచి నేలపై పడ్డాడు. ఈ ప్రమాదంలో నాగునాయక్ నడుము వెన్నెముక, పక్కటెముకలు విరిగాయి. వైద్యం కోసం హైదరబాద్‌లోని ఓ దవాఖానకు తీసుకెళ్లి వైద్యం చేయించారు. మెరుగైన వైద్యం చేయించుకోలేక అలాగే ఉండిపోయారు. అప్పటి నుంచి జబ్బు ముదిరి మంచానికే పరిమితమయ్యాడు.

మంచానికే పరిమితం

నిరుపేద కుటుంబం కావడంతో, ఆ రోజుల్లో మెరుగైన వైద్యం చేయించుకునే స్థోమతలేక నాగునాయక్‌కు నామమాత్రపు చికిత్సతో సరిపెట్టుకున్నారు. కొద్ది కాలానికి కాళ్లు, చేతులు పనిచేయకుండా పోయాయి. దీంతో నాగు మంచానికే పరిమిత కావాల్సి వచ్చింది. ఈ దశలో నాగునాయక్ భార్య సునిత కూలి పనులు చేసి వచ్చిన దాంతో కుటుంబాన్ని పోషిస్తోంది. నాగుకు ప్రతినెలా మందులను కొనుగోలు చేసి, పిల్లల చదువులకు ఫీజులు చెల్లించలేక ధీనస్థితిలో కొట్టుమిట్టాడుతోంది. ఇటు భర్తకు సేవలు చేస్తూ, పిల్లలను సాకుతూ కన్నీటితో సునీత కాలం వెళ్లదీస్తోంది.

కూతురుకు గుండెజబ్బు

నాగునాయక్ మంచాన పడి అసహాయస్థితిలో ఉండగా, నాగు రెండోకూతురు సింధుప్రియా అనారోగ్యానికి గురికావడంతో 2014లో గుండె ఆపరేషన్ చేయించారు. వైద్యం ఖర్చుల కోసం ఇప్పటికి రూ.10లక్షల వరకు ఖర్చు చేశారు. ఉన్న ఎకరం పొలం అమ్మి ఇప్పటి వరకు తండ్రి, కూతుళ్లకు వైద్యం చేయించారు. ఇక స్థోమత లేదు. ప్రస్తుతం వైద్యం చేయించుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దాతలు స్పందించి తమకు సహాయం చేస్తే మెరుగైన వైద్యం చేయిస్తానని ఆ దంపతులు ధీనంగా వేడుకుంటున్నారు.

ఏడ్వని రోజంటూ లేదు



మాది నిరుపేద కుటుంబం, నా భర్తకు మంచానికే పరిమితమైంది. నాబిడ్డ సింధుప్రియకు గుండె ఆపరేషన్ అయింది. వారిద్దరి వైద్యం కోసం ఉన్న ఎకరం అమ్మాము. చేసిన అప్పులు తీరేదారిలేదు. నిత్యం కూలిపనులతో ఇంటిని పోషించుకుంటున్నా. మెరుగైన వైద్యం చేయించాలన్నా, కుటుంబం గడవాలన్నా మనసున్న మారాజులు ఆదుకోవాలని చేతులెత్తి వేడుకుంటున్నా. ప్రభుత్వం కూడా మాకు ఆర్థికసాయం చేసి ఆదుకోవాలి.

– సునిత, నాగునాయక్ భార్య

దాతలు సంప్రదించాల్సిన నెంబర్లు


సెల్ నెంబర్ : 9985966925
ఎస్‌బీఐ ఖాతా నెంబర్ : 37039072332
ఐఎఫ్‌సీ కోడ్ నెంబర్ :SBHY0020172

వృథా కానీయకు.. ఈ జీవితం



- ఒత్తిడితో పెరుగుతున్న ఆత్మహత్యలు
- బాధితులకు వెన్నుదన్నుగా నిలవాలి
- అదే విషాద ఘటనలకు అడ్డుకట్ట

మేళ్లచెర్వు : ఒకటే జననం.. ఒకటే మరణం.. గెలుపు పొందే వరకు అలుపు లేదు మనకు.. అన్నారో సినీ కవి. ప్రతి ఓటమినీ విజయానికి నిచ్చెనగా మలుచుకుంటేనే జీవితం సాకారమవుతుంది. ఇంటాబయట కలిగే ఒత్తిళ్లతో తీవ్ర ఆవేశాలకులోనై విలువైన ప్రాణాలను పోగొట్టుకుంటే అంతకు మించిన పిచ్చిపని మరోటి ఉండదు. బాధాకరమైన విషయం ఏమిటంటే తెలిసీ తెలియని వయసులో విద్యార్థులు కృత్రిమ ఒత్తిళ్లతో కన్నుమూస్తుంటే, పెద్ద వయస్కులు ఆర్థిక ఇబ్బందులతో చనిపోతున్నారు. యువతీ యువకులు ప్రేమ ఆకర్షణలో క్షణికావేశానికిలోనై విలువైన ప్రాణాలను తీసుకుంటూ తల్లిదండ్రులకు గర్భశోకాన్ని మిగులుస్తున్నారు. చనిపోతుంది ఎవరైనా ప్రాణం ఎంతో విలువైంది. విద్యార్థుల చదువుల సమయంలో తల్లిదండ్రులు, రైతుల సాగులో ప్రభుత్వం, యువతీ యువకులు ప్రేమ వ్యవహారాల్లో పెద్దలు.. పెద్దన్నల పాత్ర పోషిస్తే విషాదర ఘటనలు తొంగిచూడకుండా చేయొచ్చు.



ఇవీ కారణాలు..

- ప్రతికూల ఉద్వేగాలైన అభద్రత, ఒత్తిడి, భయం, అశాంతి, నిరాశ, నిస్పృహ వంటి మానసిక కారణాలు.
- ఓటమి, అవమానం, సున్నితమైన, తీక్షణమైన మనోభావాలకు భంగం వాటిల్లడం.
- ఉద్రేకపూరకమైన మనస్థత్వం.
- మానసిక వ్యాధులు, భ్రమలు

ఇవీ నష్టాలు..

- ఆత్మహత్యలతో ఎంతో విలువైన జీవితం అర్ధంతరంగా ముగిసిపోతుంది.
- కుటుంబాన్ని పోషించే వ్యక్తులు ఆత్మహత్య చేసుకుంటే ఆ కుటుంబం దిక్కుతోచనిదిగా మారుతుంది.
- చదువుకున్న యవతీ యువకులు బలవన్మరణానికి పాల్పడితే వారి తల్లిదండ్రులకు తీరని వేదన మిగుల్చుతుంది.
- దేశం విలువైన మానవ వనరులను కోల్పోతుంది.

ఇలా చేస్తే మేలు..

- ప్రభుత్వ పరంగా పలు రూపాల్లో చర్యలను తీసుకోవడం ద్వారా ఆత్మహత్యలకు అడ్డుకట్ట వేయొచ్చు.
- రైతుల ఆత్మహత్యలను నివారించేందుకు వారికి అన్ని రకాలుగా సహకారం అందించాలి. పంట ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించేలా చూడటం, ప్రకృతి వైపరీత్యాల సమయంలో పరిహారం అందించడం తదితరాలతో నష్టనివారణ చేయొచ్చు.
- యువత ప్రేమ అనే ఆకర్షణలో పడి ఆ మోజులో సమస్యల్లో చిక్కుకుంటున్నారు. ప్రేమ విఫలం కావడం, పెద్దలు అంగీకరించకపోవడం లాంటి కారణాలతో యువతీ యువకులు విలువైన ప్రాణాలను పోగొట్టుకుంటున్నారు. కౌన్సెలింగ్ ద్వారా ఈ సమస్యలను రూపుమాపొచ్చు.
- కార్పొరేట్ విద్య, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మార్కుల ఒత్తిడి కారణంగా విద్యార్థులు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ప్రశాంతంగా ఉంటూ సానుకూల ధోరణితో ప్రమాదాలకు అడ్డుకట్ట వేయొచ్చు. అలాంటి ఒత్తిడులను తగ్గించడం ద్వారా పిల్లలకు తల్లిదండ్రులు మేలు చేసిన వారవుతారు.

మీకు తెలుసా?

- ఏటా ప్రపంచవ్యాప్తంగా 16లక్షల మంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.
- జాతీయ నేర విభాగం గణాంకాల ప్రకారం మన దేశంలో ఏటా 1.35 లక్షల మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.
- దేశంలో ప్రతి గంటకు సరాసరి ఆత్మహత్యలు 15. యేటా పురుషులు 242 మంది, మహిళలు 120 మంది చనిపోతున్నారు.
- 15–20 ఏళ్ల మధ్య వయస్సులో ఉన్న వారే యేటా 48వేలమంది ఈ అఘాయిత్యాలతో చనిపోతున్నారు.
- దేశంలో జరుగుతున్న ఆత్మహత్యల్లో యేటా 5–7శాతం కళాశాలల పరిధిలోనివే.

కొన్ని జాగ్రత్తలతో ఆత్మహత్యల నివారణ



అనుమానితులను ఒంటరిగా ఉంచొద్దు. ప్రతిక్షణం వారిని గమనిస్తూ ఉండాలి. ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లకుండా ప్రమాదకర వస్తువులకు దగ్గరగా ఉండకుండా చూసుకోవాలి. ఆరోగ్య సంబంధ, మానసిక సమస్యలతో బాధపడుతున్న వారి విషయంలో వైద్యుల, మానసిక నిపుణుల సలహాలు తీసుకోవాలి. కుటుంబ వాతావరణం ఆనందంగా, ఆహ్లాదకరంగా ఉండేలా చూసుకోవాలి. పాఠశాలల్లో, కళాశాలల్లో స్కూల్ కౌన్సిలర్లను నియమించడం ద్వారా విద్యార్థులను మంచి ఆలోచనలతో ముందుకెళ్లేలా చేయొచ్చు.

– చారుగుండ్ల రాజశేఖర్, మానసిక విశ్లేషకులు, దొండపాడు, మేళ్లచెర్వు మండలం

వాట్సప్ స్నేహం..
సేవకు మార్గం

- ఆపదలో రక్తం అందించేందుకు సోషల్ మీడియాలో ఒక్కటయ్యారు...
- నాలుగు నెలల వ్యవధిలో 50 మందికి రక్తం అందించారు..
- ప్లేట్‌లెట్స్ ఇవ్వడంపై విస్తృత ప్రచారం.. ఇప్పటికే ఓ పేషెంట్‌కు దానం
- 'సేవ్ లైఫ్ బ్లడ్ డోనర్స్' పేరుతో వాట్సప్ గ్రూప్ నిర్వహిస్తున్న పాతికేళ్ల యువ 'రక్తం'

సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టులు పెడుతూ చిక్కుల్లో పడి చివరకు ఊచలు లెక్కించడం.. స్నేహం పేరుతో కొత్త పరిచయాలు చేసుకుంటూ చివరకు జీవితాన్ని అర్ధాంతరంగా ముగిస్తున్న ఘటనలు మనం చూస్తూనే ఉన్నాం. ఇలాంటి తరుణంలో సామాజిక సేవా దృక్పథం కలిగిన కొందరు యువకులు ముందుకొచ్చారు. సోషల్ మీడియా ద్వారా ఒక్కటయ్యారు. ప్రమాదాల్లో గాయాలైన వారికి, గర్భిణులకు రక్తం అందజేస్తున్నారు 'సేవ్ లైఫ్ బ్లడ్ డోనర్స్' గ్రూప్ సభ్యులు. ప్లేట్‌లెట్స్ సైతం దానం చేయాలని ప్రచారం చేస్తూ ఓ పేషెంట్‌కు ప్లేట్‌లెట్స్‌ను అందించడం విశేషం. ఓ వైపు కుటుంబాన్ని పోషించేందుకు వివిధ వృత్తులను ఎంచుకున్న 'సేవ్ లైఫ్ బ్లడ్ డోనర్స్' గ్రూప్ యువకులు సమాజ సేవకు తగిన సమయం కేటాయిస్తూ ఆపదలో ఉన్న వారికి చేయూతను అందిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు సుమారు 350 మంది కలిగిన ఈ గ్రూపులో సభ్యులు అందిస్తున్న సేవలపై ప్రత్యేక కథనం.

– మిర్యాలగూడ రూరల్



రక్తదానం చేసే వారి వివరాల నమోదు, రక్త పరీక్షల శిబిరం ఏర్పాటు చేసిన సేవ్ లైఫ్ బ్లడ్ డోనర్స్ సభ్యులు (ఫైల్)

మిర్యాలగూడ పట్టణంలోని బంగారు గడ్డ నివాసి బొడ్డు నరేష్ ప్రైవేట్ ఫైనాన్స్‌లో ఉద్యోగం చేస్తున్నాడు. ఈ క్రమంలో తన స్నేహితుని కుటుంబ సభ్యులలో ఒకరికి ఆపరేషన్ సమయంలో రక్తం కావాల్సి ఉంది. రక్తం కోసం పలువురిని సంప్రదించినా స్పందన రాలేదు. మొత్తానికి ఆపద నుంచి గట్టెక్కారు. రక్తం అవసరాన్ని గుర్తించిన నరేష్ వివిధ రంగాల్లో ఉన్న తన స్నేహితులకు ఈ విషయం తెలిపి నాలుగు నెలల క్రితం 'సేవ్ లైఫ్ బ్లడ్ డోనర్స్' గ్రూప్‌ను క్రియేట్ చేసి అవసరమైన వారికి రక్త దాతల సహకారంతో రక్తాన్ని అందిస్తున్నారు. తరచూ బ్లడ్ డోనర్స్, రక్త పరీక్షల శిబిరాలు నిర్వహించి రక్తదాతల పేర్లు సేకరించడంతో పాటు రక్త దానం చేస్తున్నారు.

రక్తం అవసరమని పోస్టు పెడితే క్షణాల్లో రక్త దాతలు సిద్ధం

'సేవ్ లైఫ్ బ్లడ్ డోనర్స్' గ్రూప్‌లో గర్భిణి, చిన్న పిల్లలతో పాటు ఇతరులకు రక్తం అవసరముందని పోస్టు పెట్టిన క్షణాల్లో రక్తం ఇచ్చేందుకు దాతలు ముందుకొస్తున్నారు. రక్తం అవసరమైన వారిని కలిసి రక్తం అందిస్తున్నారు. నాలుగు నెలల కాలంలోనే సుమారు 55 మందికి ఈ గ్రూపు సభ్యులు రక్తం ఇవ్వడం విశేషం. మిర్యాలగూడ, హైదరాబాద్, నల్లగొండతో పాటు ఇతర ప్రాంతాల వారికి రక్తం అందిస్తుంటం గమనార్హం.

ప్లేట్ లెట్స్ దానం..

డెంగ్యూ, ఇతర ప్రమాదకర అనారోగ్య పరిస్థితుల్లో ప్లేట్‌లెట్స్ తగ్గి మృత్యువాత పడుతున్న విషయాన్ని గుర్తించిన వాట్సప్ గ్రూప్ అడ్మిన్ నరేష్ ప్లేట్‌లెట్స్‌ను దానం చేయడంపై తన గ్రూప్ ద్వారా విస్తృత ప్రచారం కల్పిస్తున్నాడు. ఈ తరుణంలో మిర్యాలగూడ పట్టణానికి చెందిన సైదులు ఆపదలో ఉన్న పేషెంట్‌కు ప్లేట్‌లెట్స్‌ను అందించి వితరణ చాటుకున్నాడు.



రక్తదానం చేస్తున్న వాట్సప్‌గ్రూపు సభ్యుడు సాయి

సోషల్ మీడియాను సేవకే ఉపయోగించాలి



ఎంతో మంది రక్తం అందక చనిపోతున్నారు. 18 నుంచి 60 ఏళ్ల వయసు లోపు వ్యక్తులు 45 కిలోలకు మించి బరువు కలిగి ఉంటే మూడు నెలలకు ఒకసారి రక్తం దానం చేయడంలో ఎలాంటి ఇబ్బంది ఉండదు. అందుకే సహచర ఉద్యోగులను, వివిధ రంగాల్లో ఉన్న స్నేహితులను వాట్సాప్ గ్రూప్ ద్వారా ఒక్కటి చేసి రక్త దానం, ప్లేట్ లెట్స్ ప్రాధాన్యాన్ని తెలిపి అవసరమైన వారికి అందిస్తున్నాం. యువత సోషల్ మీడియాను సేవ చేసేందుకు ఉపయోగించాలి.

– బొడ్డు నరేష్, 'సేవ్ లైఫ్ బ్లడ్ డోనర్స్' వాట్సాప్ గ్రూప్ అడ్మిన్, మిర్యాలగూడ

ఫోన్ చేయగానే దవాఖానకు వెళ్తాం..



మన వంతుగా ఇతరులకు ఏదైనా సహాయం చేయాలనే ఆలోచన వచ్చింది. ఈ క్రమంలోనే మా స్నేహితుడు నరేష్ రక్తదానం చేస్తే ప్రాణాలను కాపాడే విధంగా ఉంటుందని చెప్పారు. దీంతో వాట్సప్ గ్రూప్‌ను ఏర్పాటు చేసుకున్నం. రక్తం అవసరమై వారు ఫోన్ చేయగానే దవాఖానకు చేరుకుని ఇస్తున్నం.

– పి.అజయ్, మొబైల్ దుకాణం యజమాని, మిర్యాలగూడ

సోషల్ మీడియాను సద్వినియోగం చేసుకుంటున్నం



వాట్సాప్, ఫేస్‌బుక్ లాంటి సోషల్ మీడియాను టైంపాస్ కోసం వాడటం సరైన విధానం కాదు. అవసరమైన సమాచారం చేరవేసేందుకు, యువత బాధ్యతగా సామాజిక సేవా కార్యక్రమాలు చేసేందుకు ఉపయోగించాలి. ప్రస్తుతం 'సేవ్ లైఫ్ బ్లడ్ డోనర్స్' గ్రూప్ ద్వారా రక్తం ఇస్తున్నాం.

– శేఖర్‌రెడ్డి


సేవ చేసేందుకు ముందుకు రావాలి



యువత తమ పరిధిలో నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చేందుకు ప్రయత్నించాలి. ఆర్థికమైన భారం పడకుండా సేవ చేసేందుకు ఎన్నో మార్గాలు ఉన్నాయి. గ్రామాలలో పరిశుభ్రతపై అవగాహన కల్పించడంతో ఇతర సేవా కార్యక్రమాలను చేపట్టేందుకు ముందుకు రావాలి.

– గణేష్, ప్రైవేట్ ఉద్యోగి

రెండువారాలకు ఒకసారి ప్లేట్‌లెట్లు ఇవ్వవచ్చు



సాధారణంగా వ్యక్తిలో 1,50,000 నుంచి 5 లక్షల వరకు ప్లేట్స్‌లెట్స్ ఉంటాయి. వాటి జీవితకాలం ఐదు రోజులు. ఆరోగ్య వంతుల నుంచి 1 లక్ష ప్లేట్ లెట్స్ తీసుకోవచ్చు. రెండు వారాలకు ఒకసారి ప్లేట్‌లెట్స్ అవసరమైన వారికి ఇవ్వవచ్చు.

– డాక్టర్ మువ్వా రామారావు, మిర్యాలగూడ

సందడే.. సందడి..

- లతీఫ్‌షా ఉర్సుకు భక్తుల తాకిడి..
- కొనుగోళ్లతో కిక్కిరిసిన దుకాణాలు
- దర్గాను సందర్శించుకున్న హిందూ, ముస్లింలు

నల్లగొండ జిల్లా కేంద్రంలో సయ్యద్ లతీఫ్‌ల్లాషా ఖాద్రి ఉర్సులో మత సామరస్యం వెల్లివిరిసింది. రెండో రోజైన శుక్రవారం సందడి నెలకొంది. ఉమ్మడి జిల్లాతో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో హిందూ, ముస్లింలు తరలివచ్చారు. గుట్టపైకి వెళ్లి దర్గాను సందర్శించుకున్నారు. మరోవైపు గుట్ట కింద పరిసరాలు దుకాణాల్లో కొనుగోళ్లతో కిక్కిరిసిపోయాయి. సర్కస్‌లో పట్టణవాసులు ఆనందంగా గడిపారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు సందడి చేశారు.

– నల్లగొండకల్చరల్

నేడు ఖవ్వాలి..

సయ్యద్ లతీఫ్‌షా ఖాద్రి ఉర్సులో భాగంగా శనివారం రాత్రి ఖవ్వాలి నిర్వహించనున్నారు. రాత్రి 7 గంటల నుంచి ఈ ప్రత్యేక కార్యక్రమం కొనసాగనుంది. ఈ కార్యక్రమానికి జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా మత సామరస్యానికి ప్రతీకగా హిందూ, ముస్లింలు తరలివస్తారు.









జీవచ్ఛవంలా..

- వెన్నెముక విరగడంతో 8ఏళ్లుగా మంచానికే పరిమితం
- కుటుంబాన్ని పోషించలేని దుర్భర స్థితి
- ఆర్థికస్థోమత లేక అవస్థలు
- కూలి పనులతో కుటుంబాన్ని సాకుతున్న ఇల్లాలు
- దాతలు ఆదుకోవాలని దంపతుల వేడుకోలు

రమావత్ నాగునాయక్‌ది నిరుపేద కుటుంబం. అయినా కూలి పనులు చేసుకుంటూ భార్య, ముగ్గురు పిల్లలను సాకుతూ ఆనందంగా జీవనం గడుపుతున్నారు. ఇలాంటి తరుణంలో అనుకోని ప్రమాదంలో నాగునాయక్ తీవ్ర గాయాలపాలయ్యాడు. వెన్నెముఖ విరిగింది. నడుము చచ్చుబడింది. దవాఖానలకు తిరిగారు. అయినా నయం కాలేదు. కార్పొరేట్ వైద్యం పొందలేక అసహాయతలో ఉండిపోయారు. ముదిరి పాకాన పడి నేడు మంచానికే పరిమితమై జీవచ్ఛవంలా మిగిలాడు.

– తిరుమలగిరి(సాగర్)



మంచానికే పరిమితమైన నాగునాయక్‌కు అన్నం తినిపిస్తున్న భార్య సునిత



నాగునాయక్, ఇద్దరు కూతుళ్లు

తిరుమలగిరి (సాగర్) మండలంలోని ఎర్రచెర్వు తండాకు చెందిన 35 సంవత్సరాల వయసు గల రమావత్ నాగునాయక్ కూలి పనులతో కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. అతడికి ఎల్లాపురం తండాకు చెందిన సరితతో 15ఏళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఇద్దరు కూతుళ్లు, ఒక బాబు కలిగారు. పెద్ద కుమార్తె ప్రత్యూష ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతోంది. రెండో కుమార్తె సింధుప్రియ అనారోగ్యంతో బాధపడుతోంది. కుమారుడు మూడో తరగతి చదువుతన్నాడు. రోజూ కూలిపనులతో వచ్చే దాంతోనే కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఇంటిల్లిపాదీ ఆనందంగా గడుపుతున్నారు. ఎనిమిది సంవత్సరాల క్రితం ఒకరోజు నాగునాయక్ నాగార్జునసాగర్‌లోని భవన నిర్మాణ పనుల కోసం గ్రామస్తులతో కలిసి కూలిపనులకు వెళ్లాడు. అక్కడే మూడో అంతస్థులో నుంచి స్లాబు (పరంజాలు) కూలడంతో పైనుంచి నేలపై పడ్డాడు. ఈ ప్రమాదంలో నాగునాయక్ నడుము వెన్నెముక, పక్కటెముకలు విరిగాయి. వైద్యం కోసం హైదరబాద్‌లోని ఓ దవాఖానకు తీసుకెళ్లి వైద్యం చేయించారు. మెరుగైన వైద్యం చేయించుకోలేక అలాగే ఉండిపోయారు. అప్పటి నుంచి జబ్బు ముదిరి మంచానికే పరిమితమయ్యాడు.

మంచానికే పరిమితం

నిరుపేద కుటుంబం కావడంతో, ఆ రోజుల్లో మెరుగైన వైద్యం చేయించుకునే స్థోమతలేక నాగునాయక్‌కు నామమాత్రపు చికిత్సతో సరిపెట్టుకున్నారు. కొద్ది కాలానికి కాళ్లు, చేతులు పనిచేయకుండా పోయాయి. దీంతో నాగు మంచానికే పరిమిత కావాల్సి వచ్చింది. ఈ దశలో నాగునాయక్ భార్య సునిత కూలి పనులు చేసి వచ్చిన దాంతో కుటుంబాన్ని పోషిస్తోంది. నాగుకు ప్రతినెలా మందులను కొనుగోలు చేసి, పిల్లల చదువులకు ఫీజులు చెల్లించలేక ధీనస్థితిలో కొట్టుమిట్టాడుతోంది. ఇటు భర్తకు సేవలు చేస్తూ, పిల్లలను సాకుతూ కన్నీటితో సునీత కాలం వెళ్లదీస్తోంది.

కూతురుకు గుండెజబ్బు

నాగునాయక్ మంచాన పడి అసహాయస్థితిలో ఉండగా, నాగు రెండోకూతురు సింధుప్రియా అనారోగ్యానికి గురికావడంతో 2014లో గుండె ఆపరేషన్ చేయించారు. వైద్యం ఖర్చుల కోసం ఇప్పటికి రూ.10లక్షల వరకు ఖర్చు చేశారు. ఉన్న ఎకరం పొలం అమ్మి ఇప్పటి వరకు తండ్రి, కూతుళ్లకు వైద్యం చేయించారు. ఇక స్థోమత లేదు. ప్రస్తుతం వైద్యం చేయించుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దాతలు స్పందించి తమకు సహాయం చేస్తే మెరుగైన వైద్యం చేయిస్తానని ఆ దంపతులు ధీనంగా వేడుకుంటున్నారు.

ఏడ్వని రోజంటూ లేదు



మాది నిరుపేద కుటుంబం, నా భర్తకు మంచానికే పరిమితమైండు. నాబిడ్డ సింధుప్రియకు గుండె ఆపరేషన్ అయింది. వారిద్దరి వైద్యం కోసం ఉన్న ఎకరం అమ్మాము. చేసిన అప్పులు తీరేదారిలేదు. నిత్యం కూలిపనులతో ఇంటిని పోషించుకుంటున్నా. మెరుగైన వైద్యం చేయించాలన్నా, కుటుంబం గడవాలన్నా మనసున్న మారాజులు ఆదుకోవాలని చేతులెత్తి వేడుకుంటున్నా. ప్రభుత్వం కూడా మాకు ఆర్థికసాయం చేసి ఆదుకోవాలి.

– సునిత, నాగునాయక్ భార్య

దాతలు సంప్రదించాల్సిన నెంబర్లు


సెల్ నెంబర్ : 9985966925
ఎస్‌బీఐ ఖాతా నెంబర్ : 37039072332
ఐఎఫ్‌సీ కోడ్ నెంబర్ :SBHY0020172

వృథా కానీయకు..
ఈ జీవితం



- ఒత్తిడితో పెరుగుతున్న ఆత్మహత్యలు
- బాధితులకు వెన్నుదన్నుగా నిలవాలి
- అదే విషాద ఘటనలకు అడ్డుకట్ట

మేళ్లచెర్వు : ఒకటే జననం.. ఒకటే మరణం.. గెలుపు పొందే వరకు అలుపు లేదు మనకు.. అన్నారో సినీ కవి. ప్రతి ఓటమినీ విజయానికి నిచ్చెనగా మలుచుకుంటేనే జీవితం సాకారమవుతుంది. ఇంటాబయట కలిగే ఒత్తిళ్లతో తీవ్ర ఆవేశాలకులోనై విలువైన ప్రాణాలను పోగొట్టుకుంటే అంతకు మించిన పిచ్చిపని మరోటి ఉండదు. బాధాకరమైన విషయం ఏమిటంటే తెలిసీ తెలియని వయసులో విద్యార్థులు కృత్రిమ ఒత్తిళ్లతో కన్నుమూస్తుంటే, పెద్ద వయస్కులు ఆర్థిక ఇబ్బందులతో చనిపోతున్నారు. యువతీ యువకులు ప్రేమ ఆకర్షణలో క్షణికావేశానికిలోనై విలువైన ప్రాణాలను తీసుకుంటూ తల్లిదండ్రులకు గర్భశోకాన్ని మిగులుస్తున్నారు. చనిపోతుంది ఎవరైనా ప్రాణం ఎంతో విలువైంది. విద్యార్థుల చదువుల సమయంలో తల్లిదండ్రులు, రైతుల సాగులో ప్రభుత్వం, యువతీ యువకులు ప్రేమ వ్యవహారాల్లో పెద్దలు.. పెద్దన్నల పాత్ర పోషిస్తే విషాదర ఘటనలు తొంగిచూడకుండా చేయొచ్చు.



ఇవీ కారణాలు..

- ప్రతికూల ఉద్వేగాలైన అభద్రత, ఒత్తిడి, భయం, అశాంతి, నిరాశ, నిస్పృహ వంటి మానసిక కారణాలు.
- ఓటమి, అవమానం, సున్నితమైన, తీక్షణమైన మనోభావాలకు భంగం వాటిల్లడం.
- ఉద్రేకపూరకమైన మనస్థత్వం.
- మానసిక వ్యాధులు, భ్రమలు

ఇవీ నష్టాలు..

- ఆత్మహత్యలతో ఎంతో విలువైన జీవితం అర్ధంతరంగా ముగిసిపోతుంది.
- కుటుంబాన్ని పోషించే వ్యక్తులు ఆత్మహత్య చేసుకుంటే ఆ కుటుంబం దిక్కుతోచనిదిగా మారుతుంది.
- చదువుకున్న యవతీ యువకులు బలవన్మరణానికి పాల్పడితే వారి తల్లిదండ్రులకు తీరని వేదన మిగుల్చుతుంది.
- దేశం విలువైన మానవ వనరులను కోల్పోతుంది.

ఇలా చేస్తే మేలు..

- ప్రభుత్వ పరంగా పలు రూపాల్లో చర్యలను తీసుకోవడం ద్వారా ఆత్మహత్యలకు అడ్డుకట్ట వేయొచ్చు.
- రైతుల ఆత్మహత్యలను నివారించేందుకు వారికి అన్ని రకాలుగా సహకారం అందించాలి. పంట ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించేలా చూడటం, ప్రకృతి వైపరీత్యాల సమయంలో పరిహారం అందించడం తదితరాలతో నష్టనివారణ చేయొచ్చు.
- యువత ప్రేమ అనే ఆకర్షణలో పడి ఆ మోజులో సమస్యల్లో చిక్కుకుంటున్నారు. ప్రేమ విఫలం కావడం, పెద్దలు అంగీకరించకపోవడం లాంటి కారణాలతో యువతీ యువకులు విలువైన ప్రాణాలను పోగొట్టుకుంటున్నారు. కౌన్సెలింగ్ ద్వారా ఈ సమస్యలను రూపుమాపొచ్చు.
- కార్పొరేట్ విద్య, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మార్కుల ఒత్తిడి కారణంగా విద్యార్థులు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ప్రశాంతంగా ఉంటూ సానుకూల ధోరణితో ప్రమాదాలకు అడ్డుకట్ట వేయొచ్చు. అలాంటి ఒత్తిడులను తగ్గించడం ద్వారా పిల్లలకు తల్లిదండ్రులు మేలు చేసిన వారవుతారు.

మీకు తెలుసా?

- ఏటా ప్రపంచవ్యాప్తంగా 16లక్షల మంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.
- జాతీయ నేర విభాగం గణాంకాల ప్రకారం మన దేశంలో ఏటా 1.35 లక్షల మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.
- దేశంలో ప్రతి గంటకు సరాసరి ఆత్మహత్యలు 15. యేటా పురుషులు 242 మంది, మహిళలు 120 మంది చనిపోతున్నారు.
- 15–20 ఏళ్ల మధ్య వయస్సులో ఉన్న వారే యేటా 48వేలమంది ఈ అఘాయిత్యాలతో చనిపోతున్నారు.
- దేశంలో జరుగుతున్న ఆత్మహత్యల్లో యేటా 5–7శాతం కళాశాలల పరిధిలోనివే.

కొన్ని జాగ్రత్తలతో ఆత్మహత్యల నివారణ




అనుమానితులను ఒంటరిగా ఉంచొద్దు. ప్రతిక్షణం వారిని గమనిస్తూ ఉండాలి. ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లకుండా ప్రమాదకర వస్తువులకు దగ్గరగా ఉండకుండా చూసుకోవాలి. ఆరోగ్య సంబంధ, మానసిక సమస్యలతో బాధపడుతున్న వారి విషయంలో వైద్యుల, మానసిక నిపుణుల సలహాలు తీసుకోవాలి. కుటుంబ వాతావరణం ఆనందంగా, ఆహ్లాదకరంగా ఉండేలా చూసుకోవాలి. పాఠశాలల్లో, కళాశాలల్లో స్కూల్ కౌన్సిలర్లను నియమించడం ద్వారా విద్యార్థులను మంచి ఆలోచనలతో ముందుకెళ్లేలా చేయొచ్చు.

– చారుగుండ్ల రాజశేఖర్, మానసిక విశ్లేషకులు, దొండపాడు, మేళ్లచెర్వు మండలం

NEET MODEL PAPER

For Feedback...
vijetha.nt@gmail.com
విజేత

Nakrekanti Seenaiah
Senior Lecturer
Expert in Neet
Hyderabad



Continue From Jan 5th

53) (A): Ovulation takes place When the blood level of luteinizing hormone is high
(R): Luteinizing hormone is responsible for ovulation
1) If both A & R are true and R is the correct explanation of the A
2) If both A & R are true but R is not the correct explanation of the A
3) If A is true, but R is false
4) If both A & R are false

54) Correct sequence of hormone secretion from the beginning of menstruation is
1) FSH, progesterone, estrogen
2) Estrogen, FSH, Progesterone
3) FSH, estrogen, progesterone
4) Estrogen, progesterone, FSH

55) Which of the following chemicals can be used under chemical methods for contraception ?
1) Lactic acid 2) Boric acid
3) Citric acid 4) All of these

56) Find the correct match

Column I	Column II
a) Phenotype	i) G. Shull
b) Heterosis	ii) Johansson
c) Heterozygous	iii) Correns
d) Incomplete dominance	iv) Bateson

1) a-ii,b-I,c-iv,d-iii 2) a-ii,b-I,c-iii,d-iv
3) a-iv,b-I,c-iii,d-ii 4) a-I,b-ii,c-iii,d-iv

57) When red and white flowered Mirabilis plants are crossed all pink flower are produced in F1 generation . When F_1 progeny is selfed, the expected phenotypic and genotypic ratios are, respectively
1) 1:2:1 & 3:1 2) 3:1 & 1:2:1
3) 1:2:1 & 1:2:1 4) 1:1 & 1:1:1

58) In a cross in Drosophila, the heterozygous member with gray body (b+) and long wings (vg+) was crossed with the one with black body and vestigial wings. The progeny had the following ratio: grey vestigial-24; grey long- 126; black long -26; black vestigial-124;. What is the frequency of recombinants in the population ?
1) 15.8% 2) 16.7 %
3) 17.5 % 4) 14.5 %

59) According to Mendelism, which character is showing dominance ?
1) Terminal position of flower
2) Green color in seed coat
3) Wrinkled seeds
4) Green pod color

60) Hemophilia is more commonly seen in human males than in human females because
1) This disease is due to a Y-linked recessive mutation
2) This disease is due to a x-linked recessive mutation
3) This disease is due to a x-linked dominant mutation
4) A greater proportion of girls die in infancy

61) ABO blood group in humans are controlled by gene I. It has three alleles- IA, IB and I. Since there are three different alleles ,six different genotypes are possible . How many phenotypes can occur ?
1) Three 2) One 3) Four 4) Two

62) In Which one of the following combinations , 1-4, of the number of chromosomes is the present day hexaploid wheat correctly represented ?

Combination	1	2	3	4
Monosomic	21	7	21	41
Haploid	28	28	7	21
Nullisomic	42	40	42	40
Trisomic	43	42	43	43

63) Which one of the following triplet codes is correctly matched with its specificity for an amino acid in protein synthesis or as a start or stop codon ?
1) UCG-Start 2) UUU-Stop
3) UGU-Leusine 4) UAC-Tyrosine

64) The production of a human protein in bacteria by genetic engineering is possible because
1) Bacterial cell can carry out the RNA splicing reactions
2) The mechanism of gene regulation is identical in humans and bacteria
3) The human chromosome can replicate in bacterial cell
4) The genetic code is universal

65) During transcription , holoenzyme RNA polymerase binds to a DNA sequence and the DNA assumes a saddle-like structure at that point. What is that sequence called ?
1) CAAT box 2) GGTT box
3) AAAT box 4) TATA box

66) Which one of the following statement is true for protein synthesis (translation) ?
1) Amino acids are directly recognized by mRNA
2) The third base of the codon is less specific
3) Only one codon codes for an amino acid
4) Every tRNA molecule has more than one amino acid attachment site

67) Which one correctly describes homologous structures ?
1) Organs with anatomical similarities but performing different functions
2) Organs with anatomical similarities but performing same functions
3) Organs that have no function now but had an important function in ancestors
4) Organs appearing only in embryonic stage and disappearing later in the adult

68) Potato and sweet potato have edible parts that are
1) Homologous 2) Analogous
3) Recent introductions
4) Two species of the same genus

69) Which of the following is the correct sequence of events in the origin of new species according to Darwinism ?
1) Natural selection, variation & their inheritance , survival of fittest, struggle for existence , high rate of reproduction
2) High rate of reproduction ,constancy in number, struggle for existence, inheritable variations, survival of fittest natural selection
3) High rate of reproduction, variations, constancy in number, struggle for existence, survival of fittest
4) Variation, high rate of reproduction , constancy in number, struggle for existence, survival of fittest, natural selection

70) A prescription letter reads the following treatment advise – Metronidazole, Tinidazole, Emetine. Which amongst the following diseases is it dealing with ?
1) Dengue 2) Malaria
3) Amoebiasis 4) Pneumonia

71) Which of the following immunity is conferred by the transfer of immune products such as antibodies from an individual into a non-immune individual ?
1) Adaptive immunity
2) Specific immunity
3) Active immunity
4) Passive immunity

72) The use of cannabis products(bhang, charas,ganja,marijuana, and hashish)
1) Causes depression of brain activity and feeling of calmness
2) Alters thought , perception, and feelings
3) Suppresses brain function and relieves pain
4) Stimulates the nervous system and increases alertness and activity

73) Cybrid is a result of
1) Fusion of cytoplasm and nuclei of the two somatic cells
2) Fusion of cytoplasm of two somatic cells but the nuclei remain unfused
3) Fusion of cytoplasm of two somatic cells, but the nucleus of one cell persists and the nucleus of the second cell degenerates
4) Fusion of cytoplasm of two somatic cells, but one part of the nucleus of one cell fuses with the entire nucleus of the second cell

74) Which one of the following is an example of carrying out biological control of pests/diseases using microbes ?
1) Nucleo polyhedral virus against white rust in Brassica
2) Bt-cotton to increase cotton yield
3) Lady bird beetle against aphids in mustard
4) Trichoderma sp. against certain plant pathogens

75) The conventional method for naming restriction enzymes is followed. In case of Eco RI, the "R" indicates
1) Genus 2) Species
3) Name of the scientist 4) Strain

76) Restriction endonucleases are most widely used in recombinant DNA technology . They are obtained from
1) Bacteriophage 2) Bacterial cells
3) Plasmids 4) All prokaryotic cells

77) DNA fingerprinting refers to
1) Techniques used for the identification of fingerprints of individuals
2) Molecular analysis of profiles of DNA samples
3) Analysis of DNA samples using imprinting devices
4) Techniques used for molecular analysis of different specimens of DNA

78) Which of the following cry gene codes for the protein which can control the corn borer effectively ?
1) cry I Ac 2) cry II Ab
3) cry I A b 4) cry II Ac

79) Which of the following techniques is based upon the principle of antigen-antibody interaction ?
1) PCR 2) ELISA
3) Recombinant DNA technology
4) RNA interference

80) The capacity to blend with surroundings is called
1) Hibernation 2) Mimicry
3) Camouflage 4) Aestivation

81) The increased number & density of species in the region of ecotone is called
1) Edge effect
2) Sympatric speciation
3) Dominance 4) Abundance

82) The interaction between two living organisms of different species which is beneficial to both but is not obligatory because they can live without each other is known as
1) Proto-cooperation
2) Mutualism or symbiosis
3) Commensalism 4) Amensalism

83) Sacred groves are especially useful in
1) Generating environmental awareness
2) Preventing soil erosion
3) Year-round flow of water in rivers
4) Conserving rare and threatened species

84) The amount of living material & nutrients present in different trophic levels & soil at any given time are called, respectively
1) Standing state & standing crop
2) Standing crop & standing state
3) Standing state & standing quality
4) Biomass & standing crop

85) Which one of the following is not a functional unit of an ecosystem ?
1) Decomposition 2) Productivity
3) Stratification 4) Energy flow

86) Threats to biodiversity come from
1) Habitat loss
2) Over exploitation
3) Intensive agriculture
4) All of the above

87) Establishment of national parks and sanctuaries is a strategy for
1) Conservation of wildlife
2) Studying wildlife biology
3) Creating awareness about wildlife
4) Preventing wild animals entering villages

88) Greenhouse gases are
1) Absorbers of long-wave radiations from the earth
2) Transparent to both solar radiations and long-wave radiation from the earth
3) Absorbers of solar radiations for warming the atmosphere
4) Transparent to emissions from the earth for passage into outer space

Key

53) 1	54) 3	55) 4	56) 1	57) 3	58) 2
59) 4	60) 2	61) 3	62) 4	63) 4	64) 4
65) 4	66) 2	67) 1	68) 2	69) 2	70) 3
71) 4	72) 2	73) 3	74) 4	75) 4	76) 2
77) 2	78) 3	79) 2	80) 3	81) 1	82) 1
83) 4	84) 2	85) 3	86) 4	87) 1	88) 1

అధికారులు అంకితభావంతో పనిచేయాలి

● మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

అర్వపల్లి : అధికారులు అంకిత భావంతో ప్రజాప్రతినిధులతో కలిసి అభివృద్ధికి కృషి పనిచేయాలని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ సూచించారు. శుక్రవారం మండలకేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ దావుల మనీషావీరప్రసాద్ అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయా శాఖల పని తీరుపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ల పనితీరు పట్ల ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలకేంద్రంలోని ఎస్సీ బాలుర వసతిగృహం వార్డెన్‌పై ఎమ్మెల్యే మండిపడ్డారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని హెచ్చరించారు. ఎస్సీ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వ్యవహారశైలి పట్ల ఎమ్మెల్యే అ సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్ అక్రమాలపై ఆర్సీఓ విచారణ నివేదిక ప్రకారమే చర్యలు ఉంటాయన్నారు. అవినీతి, అక్రమాలకు పాల్పడే వారిపై కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ పథకాలను వినియోగించుకుని మండలాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దాలని కోరారు. ఇప్పటికే మండలంలో రూ.కోట్లాదిలతో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. రూ.10కోట్లలతో సీసీరోడ్ల నిర్మాణం చేయగా, మళ్లీ ఇప్పుడు మరో రూ.2కోట్ల నిధులు వచ్చాయని తెలిపారు. మండలకేంద్రంలో రూ.50లక్షల లతో అంబేద్కర్ భవనం నిర్మాణంతో పాటు కాసర్లపహాడ్, కొమ్మాల, కోడూరు, పర్సాయపల్లి గ్రామాలలో రూ.7.50 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీహాల్స్ మంజూరైనట్లు తెలిపారు. మండలపరిధిలోని గ్రామాలలో రూ.10లక్షల వ్యయంతో శ్మశాన వాటికలు మంజూరయ్యాయని త్వరలోనే నిర్మించనున్నట్లు చెప్పారు. సమావేశంలో ఎంపీడీఓ బి.శిరీష, మండల తహసీల్దార్ పులి సైదులు, ఎంపీటీసీలు తోట కృష్ణకళ, రేఖల రాణి, బొడ్డు భద్రమ్మ, వంగూరి రజిత, బండగొర్ల మంగమ్మ, మన్నె రేణుక, సర్పంచులు, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



అర్వపల్లి : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్



అర్వపల్లి : సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్

సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

మండల పరిధిలోని రామన్నగూడెంలో రూ.5లక్షల వ్యయం తో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రేఖల రాణి, టీఆర్ఎస్ నాయకులు దావుల వీరప్రసాద్, గుండగాని సోమేష్, రేఖల సైదులు, పొట్టిపాక సైదులు, తన్నీరు సత్యనారాయణ, కర్నాటి మురళి, అనిరెడ్డి శేఖర్‌రెడ్డి, లక్ష్మికాంతరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పెంటయ్య కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

నూతనకల్ : మండలపరిధిలోని వెంకేపల్లి గ్రామ టీఆర్ఎస్ ఉపాధ్యాక్షుడు చెరుకు పాపయ్య తండ్రి చెరుకు పెంటయ్య(75)గత కొంత కాలంగా అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. ఆయన మృతదేహంపై ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయన వెంట పార్టీ మండలాధ్యక్షుడు కందాల దమోదర్ రెడ్డి, ఎలిమినేటి కృష్ణప్రశాంత్, చూడి లింగారెడ్డి, రేసు వెంకటేశ్వర్లు, మల్లికార్జున్, సాయిల్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

సంక్షిప్తంగా...

● **అర్వపల్లి :** మండలపరిధిలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతున్నట్లు విద్యుత్ ఏఈ ఉమామహేశ్వర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రహదారి విస్తరణ పనులు సాగుతున్నందున విద్యుత్ లైన్ల మరమ్మతు చేస్తున్నట్లు తెలిపారు. దీంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ప్రజలు సహకరించాలని కోరారు.

● **తిరుమలగిరి, నమస్తేతెలంగాణ :** మండల కేంద్రంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తన్నీరు రాంప్రభు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ మండలంలో అగ్నిప్రమాదాలు జరిగితే జిల్లాకేంద్రం నుంచి అగ్నిమాపక కేంద్రం సిబ్బంది వచ్చేలోపు జరగాల్సిన నష్టం జరిగిపోతుందన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో శ్రీను, లక్ష్మయ్య, యాదగిరి, సురేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

● **నాగారం :** ఈ నెల 7న మండల కేంద్రంలోని నాగారంబంగ్లాలో నిర్వహించే ఉచిత కంటి వైద్యశిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నాగారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ వినయ్‌ఆనంద్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ సురేంద్రమోహన్, డీఎంహెచ్ఓ తండు మురళీమోహన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని దీన్ని మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

● **తిరుమలగిరి, నమస్తేతెలంగాణ :** పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని కుల వివక్ష పోరాట సమితి మండల కార్యదర్శి ఎర్ర గణేష్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని తాటిపాముల ఆవాసం శ్రీరాంతండా రైతులు గత సంవత్సరం పంట నష్టపోయి దరఖాస్తులు చేసుకున్నా నష్ట పరిహారం ఇవ్వలేదన్నారు. కార్యక్రమంలో కడెం లింగయ్య, నగేష్, లక్ష్మి, నాగరాజు, శ్రీను, అంజయ్య పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోలాసం పెంపు : రజాక్

మద్దిరాల : క్రీడలతో మానసికోల్లాసాన్ని పెంపొందించడంతో పాటు క్రీడాకారుల మధ్య మంచి స్నేహభావాన్ని పెంపొందిస్తాయని సింగిల్ విండో చైర్మన్ ఎస్.ఏ.రజాక్ అన్నారు. శుక్రవారం మండలపరిధిలోని రెడ్డిగూడెం గ్రామంలో ఐదు జిల్లాలస్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించి మాట్లాడారు. క్రీడల్లో గెలుపోటములు సహజమన్నారు. ఓడిన వారు నిరుత్సాహపడకుండా తిరిగి ఎలా గెలువాలో ఆలోచించాలని పసూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ బలరాంనాయక్, గ్రంథాలయ కమిటీ డైరెక్టర్ దుగ్యాల రవీందర్‌రావు, మారేల్లి యాకయ్య, బెడద వెంకన్న, నాగెల్లి శ్రావన్‌కుమార్, ఉపసర్పంచ్ బరపటి అంజయ్య, బెజ్జంకి శ్రీరాంరెడ్డి, కొలగాని వెంకన్న, రాజు, ప్రభాకర్, ప్రతాప్, కిరణ్, రవీందర్ తదితరులు న్నారు.



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న సింగిల్ విండో చైర్మన్ రజాక్

గాలికుంటు వ్యాధి నివారణకు టీకా వేయించాలి : అనిల్‌కుమార్



వ్యాధి నివారణ టీకాలు వేస్తున్న పశువైద్యాధికారి అనిల్‌కుమార్

నూతనకల్ : రైతులు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని మండల పశువైద్యాధికారి అనిల్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలపరిధిలోని మిర్యాల, అల్లునూరు గ్రామలలో పశువులకు గాలికుంటు టీకాలు వేసి మాట్లాడారు. ప్రభుత్వం పశువులకు ఉచితంగా అందింస్తున్న గాలికుంటు నివారణ టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది లింగయ్య, వెంకన్న, సైదులు రైతులు తదితరులు ఉన్నారు.

విద్యార్థులు మార్షల్ ఆర్ట్స్‌ను సద్వినియోగం చేసుకోవాలి : పద్మజ

నాగారం : ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు మార్షల్ ఆర్ట్స్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని మండల పరిధిలోని డి.కొత్తపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మజ అన్నారు. శుక్రవారం పాఠశాలలో 8, 9తరగతి చదువుతున్న విద్యార్థులకు మార్షల్ ఆర్ట్స్ ఉచిత శిక్షణను ప్రారంభించి మాట్లాడారు. బాలికలకు ఆత్మరక్షణకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో మార్షల్ ఆర్ట్స్ శిక్షకులు పోతరాజు మల్లేష్, ఉపాధ్యాయులు నాగరాజు, వెంకన్న, నాగయ్య, రామచంద్రయ్య విద్యార్థులు పాల్గొన్నారు.



శిక్షణ పొందుతున్న విద్యార్థులు

'బస్సు సౌకర్యం కల్పించాలి'



రాజీవ్‌సాగర్‌కు వినతిపత్రం అందజేస్తున్న గొట్టిపర్తి జాగృతినాయకులు

తుంగతుర్తి : మండల పరిధిలోని గొట్టిపర్తికి బస్సు సౌకర్యం క్పంచాలని జాగృతి నాయకులు గురువారం తెలంగాణ జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మేడే రాజీవ్‌సాగర్‌కి వినతిపత్రం అందజేశారు. గొట్టిపర్తి క్రాస్‌రోడ్ నుంచి గ్రామానికి బస్సుసౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని వినతిలో కోరారు. కార్యక్రమంలో తెలంగాణ జాగృతి అసెంబ్లీ కన్వీనర్ ఎస్.కే.మౌలానా, మండల కన్వీనర్ సన్నాయిల సంపత్, యూత్ కన్వీనర్ సతీష్, గొట్టిపర్తి గ్రామకన్వీనర్ సురేష్, క్రాంతి, ఉమేష్, నవీన్, చంద్రశేఖర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

'నాయీ బ్రాహ్మణులకు సబ్సిడీ రుణాలివ్వా లి'



ఎంబీసీ చైర్మన్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయీబ్రాహ్మణ నాయకులు

మద్దిరాల : నాయీబ్రాహ్మణులకు సబ్సిడీ రుణాలను త్వరితగతిన విడుదల చేయాలని జిల్లా నాయీబ్రాహ్మణ సంఘాల నాయకులు రాష్ట్ర అధ్యక్షుడితో కలిసి ఎంబీసీ కార్పోరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్‌కు హైదరాబాద్‌లో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాచమల్ల బాలకృష్ణ మాట్లాడుతూ సబ్సిడీ రుణాలు అందించినట్లయితే నాయీబ్రాహ్మణులు మోడల్ హెయిర్ సెల్యూన్లు ఏర్పాటు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో నాయీసేవా సంఘం జిల్లా అధ్యక్షుడు జంపాల లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి పోలెపల్లి యాకయ్య, కోడూరు సాయి, వెంకన్న ఉన్నారు.

ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి నిర్మించుకోవాలి



లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న జడ్పీటీసీ, సర్పంచ్

నూతనకల్ : ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి నిర్మించుకోవాలని జడ్పీటీసీ గుగులోతు నర్సింగ్‌నాయక్ అన్నారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా మండలపరిధిలోని సోమ్లా తండాలో మరుగుదొడ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు శుక్రవారం వారు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు చిన్న రాజేష్ లబ్ధిదారులు పూలమ్మ, లక్ష్మి తదితరులు ఉన్నారు.

టీపీటీఎఫ్ మండల కన్వీనర్‌గా యశ్వంత్

మద్దిరాల : మండల కేంద్రంలో శుక్రవారం తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫెడరేషన్ మండలసమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో టీపీటీఎఫ్ మండల కన్వీనర్‌గా యశ్వంత్‌ను ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వీరబోయిన వెంకట్ నియమించారు. ఈ సందర్భంగా యశ్వంత్ మాట్లాడుతూ తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మహిమూద్‌అలీ, శ్రావణ్, లింగమూర్తి, సురేష్, వేణుగోపాలరావు, సోమయ్య, కిరణ్, మౌనిక, శేషమ్మ, ఊర్మిళ,సరిత, సుధాకర్, సైదులు తదితరులు ఉన్నారు.

గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ

మేషం: ఆరోగ్య విషయంలో కొంత జాగ్రత్త అవసరం. మానసికం గా కొంత ఆందోళనగా ఉంటుంది. ఆహార విషయంలో జాగ్రత్త అవసరం. దూర ప్రయాణం కానీ, ఉద్యోగంలో మార్పు కానీ ఉం టుంది. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం. వ్యాపార లావాదేవీలకు అనుకూల దినం కాదు. దైవ దర్శనం చేసుకోవటం కానీ, ఆధ్యాత్మిక క్షేత్రాల్ని సందర్శించటం కానీ చేస్తారు.

వృషభం : పని ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. ఇంటి విషయాలకు ఎక్కువ సమయం కేటాయిస్తారు. వాహన కొనుగోలు లేదా భూ సంబంధ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది. మానసిక ఆందోళనకు, ఆవేశానికి గురికాకండి. ప్రశాంత చిత్తంతో ఉంటేనే అన్ని పనులు చేయగలుగుతారు.

మిథునం : ఈ రోజు అనుకూలంగా ఉంటుంది. ముఖ్యంగా మీ వృత్తిపరంగా మంచి గుర్తింపును పొందుతారు. ఉద్యోగంలో ప్రమోషన్ లేదా ట్రాన్స్ఫర్ కొరకు ఎదురుచూస్తున్నవారికి ఈ రోజు ముఖ్యసమాచారం అందుతుంది. మిత్రులను లేదా బంధువులను కలుస్తారు. మానసికంగా ఉత్సాహంగా ఉంటారు.

కర్కాటకం : మానసికంగా కొంత అశాంతిగా ఉంటారు. పని చేయటానికి బద్ధకిస్తారు. అలాగే ముఖ్యమైన పనులు వాయిదా వేసే అవకాశముంటుంది. ఆహార విషయంలో జాగ్రత్త అవసరం. అలాగే బంధువులతో మాట కారణంగా సమస్య వచ్చే అవకాశముంటుంది. దూర ప్రయాణాల విషయంలో అనుకూలంగా ఉంటుంది. పెట్టుబడులకు అనుకూల దినం కాదు.

సింహం : ఆర్థికంగా ఈ రోజు అనుకూలిస్తుంది. మొండి బకాయిలువసూలవుతాయి. ఆర్థికాభివృద్ధిలో మీరు అనుకున్న లక్ష్యాలను చేరుకోవటానికి చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. చేపట్టిన పనులు విజయవంతంగా పూర్తి చేస్తారు.

కన్య : బద్ధకానికి, అసూయకు చోటివ్వకండి. మీ ప్రవర్తన కారణం గా సమస్యలు వచ్చే అవకాశముంటుంది. మీరు తీసుకునే నిర్ణయాల విషయంలో కూడా జాగ్రత్త అవసరం. ఏమరుపాటుగా తీసుకునే నిర్ణయాల కారణంగా భవిష్యత్తులో ఇబ్బంది పడే అవకాశముంటుంది. గర్వానికి, అహంకారానికి తావివ్వకండి.

తుల : మీరు ఈ రోజు ఆనందంగా గడుపుతారు. అనుకున్న పనులు నెరవేర్చుకోగలుగుతారు. అవకాశాలు అందివస్తాయి. ఆరోగ్యం బాగుంటుంది, మానసికంగా ఉత్సాహంగా ఉంటారు. వినోద కార్యక్రమాల్లో మునిగితేలుతారు.

వృశ్చికం : మీరు ఏదైనా కొత్త పని ప్రారంభించాలనుకుంటే దానికి ఈ రోజు చాలా అనుకూలమైనది. మీరు ప్రారంభం చేసే పనుల్లో విజయం సాధిస్తారు. ఉద్యోగంలో ప్రగతి సాధిస్తారు. ఆటంకాలు తొలగి పోతాయి. చెప్పుడు మాటలను పట్టించుకోకండి.

ధనుస్సు : ఈ రోజు ఆర్థిక వ్యవహారాల్లో జాగ్రత్త అవసరం. కొత్త వ్యక్తుల కారాణంగా లేదా నూతన లావాదేవీల కారణంగా డబ్బు నష్టపోయే అవకాశముంటుంది. మీ శత్రువులమీద ఒక కన్నేసి ఉం చండి వారి కారణంగా ఆర్థికంగా నష్టపోయే అవకాశముంటుంది. పెట్టుబడులకు అనువైన రోజు కాదు.

మకరం : ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం. మూత్ర సంబంధ సమస్యలు కాని, చర్మ సంబంధ ఆరోగ్య సమస్యలతో కానీ బాధ పడే అవకాశముంది. ఆర్థికంగా ఖర్చులు పెరుగుతాయి. ఇతరులతో మాట్లాడేప్పుడు జాగ్రత్తగా ఉండటం మంచిది. ఎక్కువ ఆవేశానికి కాని, అసహనానికి కాని లోనవకండి. పనులు వాయిదా పడినా, పట్టుదల వీడకుండా ప్రయత్నం చేయటం మంచిది.

కుంభం : మానసికంగా ప్రశాంతంగా ఉంటారు. కుటుంబంలో సమస్యలు తగ్గుతాయి. కుటుంబంతో ఎక్కువ సమయం గడుపుతారు. ఆనందంగా ఉంటారు. కొత్త పనులు చేపట్టడానికి అనుకూల సమయం. పనులు విజయవంతంగా పూర్తి చేస్తారు.

మీనం : ఆరోగ్యం బాగుంటుంది. వినోద కార్యక్రమాలకు ఎక్కువ సమయం కేటాయిస్తారు. కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతారు. వాహనసౌఖ్యం ఉంటుంది. చిరకాల మిత్రులు కలుస్తారు. ఖర్చుల విషయంలో ఆచి, తూచి అడుగేయండి.


సలహాలు సూచనల కోసం.. onlinejyotish.comని చూడండి

ప్లాట్ అమ్మి మోసం చేసిన వ్యక్తికి జైలు

నల్లగొండక్రైం : తన తండ్రి పేరు మీదున్న ప్లాట్ తనదే అని చెప్పి అమ్మి మోసం చేసిన వ్యక్తికి 3 సంవత్సరాల జైలు శిక్ష విధిస్తూ నల్లగొండ జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ రోజారాణి శుక్రవారం తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. నల్లగొండకు చెందిన కర్నాటి హరిప్రసాద్ విద్యుత్‌నగర్‌లో 1511 సర్వే నెంబర్‌లో ప్లాట్ నెంబర్ 11 గల భూమి తన తండ్రి వీరయ్య పేరున ఉండగా ఆ ప్లాట్ తనదే అని చెప్పి తుమ్మల రామకిషన్‌రావుకు అమ్మాడు. ఆ తర్వాత ప్లాట్‌పై తనకెలాంటి హక్కులేదని తెలిపి రామకిషన్‌రావు మోసం చేశాడు. దీంతో బాధితుడు రామకిషన్‌రావు టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు దీనిపై విచారించి నేరం రుజువుకావడంతో హరిప్రసాద్‌ను కోర్టుకు రిమాండ్ చేశారు. కోర్టులో విచారణ చేపట్టగా హరిప్రసాద్ మోసంచేసినట్లు నేరం రుజువు కావడంతో హరిప్రసాద్‌కు 3 సంవత్సరాల జైలుశిక్ష, రూ.5వేల జరిమానా విధించారు.

సంక్రాంతి శుభాకాంక్షలతో...

ఈ నెల 10న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 MM A/C ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

దేవి 70 MM A/C ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

సంధ్య 35 MM A/C ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ (2 DAYS)

SVC మహాలక్ష్మి 70 ఎంఎం - కొత్తపేట్ | శాంతి 70 ఎంఎం - నారాయణగూడ | SVC మహాలక్ష్మి 35 ఎంఎం - కొత్తపేట్

SVC సంగీత - ఆర్.సి.పురం | SVC ఈశ్వర్ - అత్తాపూర్

- PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్
- INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
- INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ
- PVR పివిఆర్ - బంజారాహిల్స్
- PVR పివిఆర్ ఇన్ఆర్బిట్‌మాల్-మాదాపూర్
- PVR పివిఆర్ - పంజాగుట్ట
- PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి
- Cinépolis సినీపోలిస్-కూకట్‌పల్లి
- Cinépolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి
- Cinépolis మంత్రామాల్ -అత్తాపూర్
- BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్
- BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్
- సినీప్లానెట్ - కొంపల్లి
- మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
- ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి
- ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్
- ASIAN రాధిక - కాప్రా
- ASIAN M CUBE - అత్తాపూర్
- ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
- LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ -మూసాపేట్
- ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్
- MULTIPLEX విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్
- తాల్లూరి - ఐసిఐఎల్‌క్రాస్‌రోడ్స్
- Cinetown సినీటౌన్ - మియాపూర్
- TIVOLI టివోలి - సికింద్రాబాద్

- తారకరామ - కాచిగూడ
- పద్మావతి - కాచిగూడ
- రామకృష్ణ - అబిడ్స్
- మంజు - సికింద్రాబాద్
- భ్రమరాంబ - కూకట్‌పల్లి
- మల్లిఖార్జున - కూకట్‌పల్లి
- శివపార్వతి - కూకట్‌పల్లి
- అర్జున్ - కూకట్‌పల్లి
- రాజధాని కాంప్లెక్స్ 70 ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్
- వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్
- కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్
- శ్రీరాములు 70 - మూసాపేట్
- రాఘవేంద్ర 70 - మల్కాజ్‌గిరి
- రాఘవేంద్ర 35 - మల్కాజ్‌గిరి
- రాఘవేంద్ర డీలక్స్ - మల్కాజ్‌గిరి
- శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి
- శారద - కాప్రా
- SVR'S శివశక్తి - కాప్రా
- భుజంగ - జీడిమెట్ల
- రంగ - జీడిమెట్ల

- శ్రీసాయిరాజ - ముషీరాబాద్
- గోకుల్ - ఎర్రగడ్డ
- నాగేంద్ర - కర్మన్‌ఘాట్
- శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్
- ఇంద్ర - కర్మన్‌ఘాట్
- జ్యోతి - ఆర్.సి.పురం
- శ్రీలత - ఆర్.సి.పురం
- శ్రీదేవి - ఆర్.సి.పురం
- శ్రీకృష్ణ - ఉప్పల్
- శ్రీనివాస - ఉప్పల్
- రాజ్యలక్ష్మి - ఉప్పల్
- లక్ష్మీకళామందిర్ - అల్వాల్
- నర్తకి - అల్వాల్
- సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్
- సెన్సేషన్ ఇన్సోమ్నియా - ఖైరతాబాద్
- శ్రీరమణ 35 - అంబర్‌పేట్
- శ్రీరమణ 70 - అంబర్‌పేట్
- సుష్మ - వనస్థలిపురం
- సంపూర్ణ - వనస్థలిపురం
- విష్ణు - వనస్థలిపురం

- రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్
- వైజయంతి - నాచారం
- సాయిరంగ - మియాపూర్
- అంబ - మెహదీపట్నం
- అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌజ్
- విజేత - బోరబండ
- సత్యం - అమీర్‌పేట్
- BR హైటెక్ - మాదాపూర్
- సూపర్ - బాలాపూర్
- ఆరాధన - తార్నాక
- విమల్ - బాలానగర్
- కళ్యాణి మూవీమ్యాక్స్ - బోయిన్‌పల్లి
- యాకుత్ మహల్ - యాకుత్‌పుర
- విజయలక్ష్మి - మహేశ్వరం
- SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు
- రుక్మిణి - పటాన్‌చెరు
- వెంకట్రామ - కాచిగూడ
- శ్రీరామ - బహదూర్‌పుర

- గెలాక్సీ - టోలిచౌకి
- యాదగిరి - సంతోష్‌నగర్
- ప్రియా - మల్లేపల్లి
- శ్రీదేవి - చిలకలగూడ
- శ్రీప్రేమ - తుక్కుగూడ
- కృష్ణ సినిమా - నాగారం
- స్వప్న 70 - కాటేదాన్
- స్వప్న 35 - కాటేదాన్
- సంతోష్ - ఇబ్రహీంపట్నం
- జగదాంబ - ఘట్‌కేసర్
- జ్యోతి - ఐడిఎ బొల్లారం
- కృష్ణ సినిమా - అలియాబాద్
- సెలక్ట్ - మచ్చబొల్లారం
- వెంకటసాయి - కీసర
- లక్ష్మి - శంషాబాద్
- గణేష్ - శంషాబాద్
- వెంకటేశ్వర - మేడ్చల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

ఫోన్ కొట్టు..ర్యాంకు పట్టు

సూర్యాపేట అర్బన్ : స్వచ్ఛ సర్వేక్షణ్-2018లో కీలక గట్టం మొదలైంది. సూర్యాపేట మున్సిపాలిటీ స్వచ్ఛ సర్వేక్షన్ 2017లో దేశ స్థాయిలో 30వ ర్యాంకు పొంది దక్షిణాది రాష్ట్రాలలో ప్రథమ ర్యాంకు సాధించిన విషయం విదితమే. ఈ స్వచ్ఛ సర్వేక్షణ్ 2018లో 4వేల మార్కులకుగాను 1400 మార్కులు ప్రజల నుంచి తీసుకునే ఫీడ్‌బ్యాక్ (ప్రజాభిప్రాయ సేకరణ) టోల్‌ఫ్రీ నెంబర్‌పై అధారపడింది. అధికంగా ప్రజలు ఫోన్ చేస్తే అంత ఎక్కువగా మార్కులు వస్తాయి. దీంతో దేశ స్థాయిలో మంచి ర్యాంకు వస్తుంది. సూర్యాపేట మున్సిపాలిటీ కీర్తి పెరుగుతుంది.

ప్రజాభిప్రాయ సేకరణ రెండు రకాలు

ప్రజాభిప్రాయ సేకరణలో ముందస్తుగా పట్టణంలోని 18వేల మంది మహిళా సంఘాల సభ్యురాళ్ల ఫోన్ నెంబర్లను ఢిల్లీకి ఆన్‌లైన్ ద్వారా పంపించారు. ఈ నెంబర్లకు ఢిల్లీ నుంచి ఫోన్ ద్వారా పట్టణ పారిశుధ్య విషయంపై సమాచారం సేకరిస్తారు. ఇది మొదటి పద్ధతి. రెండో విధానంలో టోల్‌ఫ్రీ నెంబర్ 1969 ద్వారా ప్రజాభిప్రాయ సేకరిస్తారు. ఈ పద్ధతిలో పట్టణ ప్రజలు ఈ నెంబర్‌కు ఫోన్ చేయాల్సి ఉంటుంది. చేయగానే రింగ్ అయ్యి కట్ అవుతుంది. తిరిగి మన నెంబర్‌కు ఇంటెన్సివ్ వాయిస్ రికార్డింగ్ పద్ధతిలో ఫోన్ కాల్ వస్తుంది. ఇందులో అడిగే ఆరు ప్రశ్నలకు సమాధానం ఇవ్వాల్సి ఉంటుంది. ఈ అభిప్రాయ సేకరణ అధారంగా మనకు 1400 మార్కుల నుంచి ఎన్ని వస్తాయనేది ప్రజల స్పందన బట్టి ఉంటుంది.



ప్రజలు చేయాల్సినవి

మొదటగా ఈ నెంబర్‌ను ప్రతి ఒక్కరూ ఫీడ్ చేసుకొని టోల్‌ఫ్రీ నెంబర్‌కు రింగ్ ఇవ్వాలి. తిరిగి వాయిస్ కాల్ వచ్చిన తరువాత ఆరు ప్రశ్నలు ఉంటాయి. అవి..

1.స్వచ్ఛ సర్వేక్షణ-2018 సర్వే నిర్వహిస్తున్నట్లు మీకు తెలుసా?

2.గత ఏడాది కంటె పట్టణం పరిశుభ్రంగా ఉందని భావిస్తున్నారా? 3.బహిరంగ ప్రదేశాల్లో పురపాలికచే ఏర్పాటు చేయబడిన చెత్త బుట్టలు బహిరంగ ప్రదేశాలలో ఉపయోగిస్తున్నారా?

4.మీ ఇంటి నుంచి చెత్త సేకరణ విషయంలో సంతృప్తిగా ఉన్నారా?

5.మీ పట్టణంలో బహిరంగ ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉన్నట్లు సంతృప్తి చెందుతున్నారా?

- స్వచ్ఛ సర్వేక్షణ్-2018 కీలక గట్టం 1669 టోల్‌ఫ్రీ నెంబర్
- ఫోన్ చేసి సమస్య తెలుపాలి
- ఫీడ్ బ్యాక్‌కు 1400 మార్కులు

6. పట్టణంలో నిర్మించిన పబ్లిక్ మరుగుదొడ్లు, కమ్యూనిటీ మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉన్నట్లు భావిస్తున్నారా?. ఈ ప్రశ్నలు అడుగుతారు.

సంతృప్తికరమైన సమాధానం ఇవ్వాలి



పట్టణ ప్రజలు టోల్‌ఫ్రీ నెంబర్‌కు ప్రతి ఒక్కరూ కాల్ చేయాలి. తిరిగి వాయిస్ కాల్ వచ్చే వాటికి పాజిటివ్‌గా సంతృప్తికరమైన సమాధానాలు ఇవ్వాలని కోరుతున్నాం. మున్సిపాలిటీ నుంచి మంచి సేవలే చేస్తున్నాం. ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే స్వచ్ఛతా యాప్ ద్వారా సమస్య, ఫొటో అప్‌లోడ్ చేస్తే పరిష్కరిస్తాం.

-ఎన్.శంకర్, మున్సిపల్ కమిషనర్ సూర్యాపేట



మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతలు చేపట్టాలి : సామేల్

మద్దిరాల : ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతలు చేపట్టాలని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ మందుల సామేల్ అన్నారు. శుక్రవారం మద్దిరాల మండలం చందుపట్లలో హరితహారంలో భాగంగా మొక్కలు నాటి నీరు పోశారు.

టెండర్లే తరువాయి...

- మిషన్‌కాకతీయ నాలుగో విడుత నిధులు మంజూరు
- ఉమ్మడి జిల్లాలో 642 చెరువుల పునరుద్ధరణకు ప్రతిపాదనలు
- ఇప్పటికే 103 చెరువులకు రూ.23 కోట్లు విడుదల
- వారం రోజుల్లో మిగిలిన చెరువులకు నిధులు
- నెలాఖరుకు టెండర్లు పూర్తి చేయాలని ప్రభుత్వ ఆదేశం

నల్లగొండ, నమస్తే తెలంగాణ : చెరువుల పునరుద్ధరణతో నీటి నిల్వలు పెంచడం ద్వారా సాగు, తాగునీటికి కొరత లేకుండా చూసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మిషన్ కాకతీయ పథకం కింద జిల్లాలో 4వ దశకు బీజం పడనుంది. ఇప్పటికే మూడు దశల్లో 27,29 చెరువుల పునరుద్ధరణ కార్యక్రమం ప్రారంభమవగా అందు లో 1760 చెరువుల పనులు ఇప్పటికే పూర్తి కాగా మిగిలినవి ప్రగతిలో ఉన్నాయి. అయితే అయిదు దశల్లో ఈ చెరువుల పునరుద్ధరణ కార్యక్రమం జరగనుండగా నాలుగో దశలో 642 చెరువుల పనులను పునరుద్ధరించేందుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయి. ఇందుకు గాను 103 చెరువులకు నిధులు మంజూరు కాగా మిగిలిన చెరువులకు సైతం ఈ వారంలోనే నిధులు రానున్నాయి. మంజూరైన వాటికి ఎప్పటికప్పుడు టెండర్లు నిర్వహించి పనులు ఈ నెలలోనే ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

103 చెరువులకు రూ. 23.74 కోట్లు

మిషన్‌కాకతీయ నాలుగో దశ కింద ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 642 చెరువులకు అధికార యంత్రాంగం ప్రతిపాదనలు పంపింది. అందులో నల్లగొండ నుంచి 249, సూర్యాపేట నుంచి 176, యాదాద్రిభువనగిరి జిల్లాలో 270 చెరువులు ఉన్నాయి. వీటిలో తొలి విడతగా నల్లగొండలో 42, సూర్యాపేటలో 43, యాదాద్రిలో 18 చెరువులకు మంజూరు నిస్తు రూ. 23.74 కోట్లు విడుదల చేసింది. మిగిలిన చెరువులకు ఈ వారంలోనే నిధులు మంజూరు చేయనుంది. అయితే 642 చెరువులను పునరుద్ధరించి వాటి పరిధిలో 60,472 ఎకరాల ఆయకట్టుకు నీరు అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. రూ. 377 కోట్లతో వీటి పునరుద్ధరణకు జిల్లా యంత్రాంగం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. తొలి దశలో 78,139 ఎకరాలు, రెండో దశలో 85,103 ఎకరాలు, మూడో దశలో 57,669 ఎకరాల్లో ఆయా చెరువుల కింద స్థిరీకరించబడి మొత్తంగా మూడు దశల్లో 2,79,374 ఎకరాల ఆయకట్టు సాగులోకి వచ్చింది.

ఈ నెలలోనే పనులు ప్రారంభం

మిషన్ కాకతీయ కింద గతానికంటే భిన్నంగా ఈ సారి ముందస్తుగా పనులు చేపట్టి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. అందుకు అనుగుణంగానే నిధుల కేటాయింపు కూడా చేసింది. అధికారులు నిధులు మంజూరైన చెరువులకు టెండర్లు నిర్వహించి ఈ నెల చివరి వారంలో పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో తొలి దశలో 2729 చెరువులకు మంజూరు రాగా అందులో 1760 చెరువుల పనులు ఇప్పటికే పూర్తయ్యాయి. మిగిలినవి మార్చిలోపు చేసే విధంగా పనులు ముమ్మరమయ్యాయి. తొలి దశలో 807 చెరువులకు గాను 802 పూర్తి కాగా రెండో దశలో 1063 చెరువులకు గాను 864 పూర్తయ్యాయి. ఇక మూడో దశలో 859 చెరువులకు గాను 94 పూర్తి కాగా మిగిలినవి ప్రగతిలో ఉన్నాయి. ఈ ఏడాది వర్షాలతో పాటు ప్రాజెక్టు నుంచి నీరు విడుదల కావడంతో ఆచెరువులు నిండి రైతుల కళ్లలో సంతోషం వెల్లివిరుస్తుంది.

మూడు దశల్లో 4.15 కోట్ల క్యూబిక్ మీటర్ల మట్టితీత...

చెరువుల పునరుద్ధరణలో తూముల మరమ్మతులతో పాటు కాల్వ కట్టలను బలోపేతం చేయడం, రివిట్‌మెంట్‌ను కట్టడం లాంటి పనులను చేపట్టారు. అయితే చెరువుల్లో మట్టి పేరుకుపోయి నీరు నిల్వ ఉండని పరిస్థితి నెలకొనడంతో పూడిక తీతపై సర్కార్ దృష్టి సారించింది. జిల్లా వ్యాప్తంగా 3 దశల్లో 4.15 కోట్ల క్యూబిక్ మీటర్ల మట్టిని చెరువుల నుంచి తీశారు. తొలి దశలో 1,77,43,094 క్యూబిక్ మీటర్ల మట్టిని 802 చెరువుల నుంచి తీయగా, రెండో దశలో 1,52,51,845 క్యూబిక్ మీటర్ల మట్టిని 864 చెరువుల నుంచి తీశారు. మూడో దశలో సుమారు 500 చెరువుల నుంచి 85,58,133 క్యూబిక్ మీటర్ల మట్టిని తీసి రైతుల పొలాల్లో వేశారు. మన జిల్లాలోని చెరువుల్లో మట్టి 95 శాతం మేరకు పోషకాలు కలిగి ఉండటంతో ఎక్కువగా రైతుల చేలల్లోకే వెళ్లింది.

యాదాద్రి ఆలయంలో ఊంజలి సేవోత్సవం

యాదగిరిగుట్ట టౌన్ :యాదాద్రి ఆలయంలో శుక్రవారం లక్ష్మీ అమ్మవారికి ఘనంగా ఊంజలి సేవోత్సవం నిర్వహించారు. అర్చక బృందం లక్ష్మీ అమ్మవారిని దివ్య మనోహరంగా అలంకరించి బాలాలయ మండపంలో ఊంజలి సేవోత్సం నిర్వహిచారు. ఉదయం కవచ మూర్తులను ఆరాధించిన అర్చకులు అభిశేకం, అర్చనలతోపాటు అష్టోత్తర పూజలు నిర్వహించారు. గజ వాహనంపై కల్యాణ సేవను ఊరేగించి నిత్య కల్యాణ పర్వాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత పూజలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సత్య దేవునికి ప్రత్యేక పూజలు చేశారు. గురువారం సాయంత్రం కొండకు చేరుకున్న భక్తులు ఉదయాన్నే విష్ణు పుష్కరిణిలో స్నానమాచరించి క్షేత్ర పాలకుడైన శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులు శ్రీవారి ప్రత్యేక పూజలలో పాల్గొని తమ మొక్కులు చెల్లించుకున్నారు. శుక్రవారం స్వామివారిని 15000 వేల మంది దర్శించుకున్నారు.

దివ్యాంగులకు గ్రూప్-1,2లకు ఉచిత కోచింగ్

సూర్యాపేటటౌన్ : డిగ్రీ, సంబంధిత కోర్సులు పూర్తి చేసిన దివ్యాంగులకు గ్రూప్-1,2 పరీక్షల కోసం ఉచిత కోచింగ్ ఇవ్వనున్నట్లు జిల్లా శిశు, మహిళా, వికలాంగుల, వృద్ధుల సంక్షేమశాఖ అధికారి మున్నయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన విద్యార్థులు ఈ నెల 20న జిల్లా కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని చెప్పారు. దరఖాస్తు ఫారాలను WWW.TVCC.TELANAGANA.GOV.IN వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని పేర్కొన్నారు.

మిశ్రమ పంటల ద్వారా అధిక లాభాలు



అలుగునూరులో రైతు పంటను క్షేత్ర సందర్శన చేస్తున్న అధికారులు

నూతనకల్ : మిశ్రమ ఉద్యాన పంటల సాగుతో రైతులు అధిక లాభాలు పొందవచ్చని జిల్లా ఉద్యానవన పట్టుపరిశ్రమల శాఖ అధికారి శ్రీధర్ అన్నారు. శుక్రవారం నూతన్‌కల్ మండల పరిధిలోని అలుగునూరు గ్రామానికి చెందిన అండెం వెంకన్న అధిక సాంద్ర పద్ధతి ద్వారా ఒక ఎకరం భూమిలో సాగు చేసిన పంటలను రైతులతో క్షేత్రసందర్శన చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్కువ నీటితో తక్కువ విస్తీర్ణంలో బంతి, ఆలుగడ్డ, పుచ్చ, కర్బూజ, మొగరం గడ్డలను సాగు చేశాడు. రైతులు మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా పంటలు సాగు చేసుకొని అధిక దిగుబడులు పొందవచ్చని ఆయన అన్నారు. ఉద్యాన పట్టు క్లస్టర్ అధికారి శ్రవంతి, జగన్, విస్తరణ అధికారి గోపిరెడ్డి, రైతులు ఉన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- పేదింటి ఆడబిడ్డల ఇళ్లలో కాంతులు నింపుతున్న కల్యాణలక్ష్మి, షాదీముబారక్
- ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్
- 100 మందికి కల్యాణలక్ష్మి చెక్కుల అందజేత

అర్వపల్లి : తెలంగాణలో ప్రతి అంగుళం అభివృద్ధి చేయడమే ధ్యేయంగా, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. అర్వపల్లి, నాగారం మండలాలకు చెందిన 100 మంది ఆడపడుచుల కుటుంబాలకు మంజూరైన సుమారు రూ.76 లక్షల కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను శుక్రవారం నాడాయన పంపిణీ చేశారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే ప్రసంగించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి పేదింటి ఆడపడుచును ఆదుకోవాలనే లక్ష్యంతో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం ద్వారా సీఎం కేసీఆర్ పెళ్లి చేసిన ప్రతి ఆడబిడ్డ కుటుంబానికి రూ.75 వేలను అందజేసి అండగా నిలుస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి మహిళలకు సముచిత స్థానం కల్పిస్తున్న ఘనత టీఆర్‌ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అన్నివర్గాల ప్రజల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. కులమతాలకు అతీతంగా రాష్ట్ర ప్రభుత్వం పాలన సాగిస్తుందని తెలిపారు. గత పాలకులు ఓట్ల కోసమే కొంతమందిని వాడుకుని ఓట్ల తర్వాత పట్టించుకున్న పాపానపోలేదని విమర్శించారు. బంగారు తెలంగాణ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ పాశం విజయయాదవరెడ్డి, ఎంపీపీ దావుల మనీషావీరప్రసాద్, తహసీల్దార్లు పులి సైదులు, చంద్రశేఖర్, ఎంపీడీఓ శిరీష, అర్వపల్లి ఆలయ కమిటీ చైర్మన్ బొడ్డు రామలింగయ్య, రైతు సమన్వయ సమితి మండల కో-ఆర్డినేటర్ పి.ఎర్రనర్సయ్య, సర్పంచులు కుంట్ల సురేందర్‌రెడ్డి, జీడి వీరస్వామి, వల్లపు గంగయ్య, మడ్డి పద్మ, మన్నె లక్ష్మీనర్సు, కన్నెబోయిన సావిత్రి, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.



కల్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్

భూ రికార్డుల సర్వేను వెంటనే పూర్తిచేయాలి

• అధికారులకు జేసీ సంజీవరెడ్డి ఆదేశాలు



సమావేశంలో మాట్లాడుతున్న జేసీ సంజీవరెడ్డి

సూర్యాపేట, నమస్తే తెలంగాణ : జిల్లాలోని వివాదాస్పద భూములకు శాశ్వత పరిష్కారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూ రికార్డుల ప్రక్షాళనలో మిగిలిన సర్వే పనులను వెంటనే పూర్తిచేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సంజీవరెడ్డి అధికారులను ఆదేశించారు. సూర్యాపేటలోని కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శుక్రవారం ఆర్డీఓలు, తహసీల్దార్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాలలో భూ రికార్డులను ప్రక్షాళన చేస్తే భూ పంచాయితీలు శాశ్వతంగా పరిష్కారం అవుతాయని భావించిన ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. తప్పుగా ఉన్న సర్వే నెంబర్లను సరిచూసి వాటిని సరిచేయడమే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. జిల్లాలో మిగిలి ఉన్న భూ సర్వే పనులను త్వరలో పూర్తి చేయాలనిఅధికారులను ఆదేశించారు. ప్రతి ఖాతా నెంబర్లకు సంబంధించిన పూర్తి వివరాలను వైట్ ల్యాండ్‌లో నమోదు చెయాలన్నారు. ఆర్ఓఆర్ చట్టం ప్రకారం తహసీల్దార్లకు మాత్రమే తప్పులను సరిదిద్దే అవకాశం ఉందని చెప్పారు. భూ రికారుల ప్రక్షాళన భావితరాలకు స్ఫూర్తిగా అందివ్వాలన్నారు. జిల్లాలోని 7,72,633 సర్వే నెంబర్లు కలిగి ఉన్నాయని, వాటిలో 5,78,930 సర్వే నెంబర్లు స్పష్టంగా ఉన్నాయన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓ మోహన్‌రావు, సర్వేయన్ శ్రీనివాస్, వివిధ మండలాల తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పలువురు సీఐల బదిలీలు

కుడకుడ రోడ్డు : సూర్యాపేట జిల్లాలో పలువురు సీఐలను బదిలీచేస్తూ పోలీస్ శాఖ హైదరాబాద్ వెస్ట్ జోన్ విభాగం గురువారం రాత్రి ఒక ప్రకటన విడుదల చేసింది. ఇప్పటి వరకు హైదరాబాద్ రేంజి ఆఫీస్‌లో వెయిటింగ్‌లో ఉన్న షేక్ అలీ జమాను ఉద్యోగోన్నతిపై సూర్యాపేట సీసీఎస్ సీఐగా, అదేవిధంగా హైదరాబాద్ రేంజి కార్యాలయంలో వెయిటింగ్‌లో ఉన్న మరో అధికారి బి.రాజేష్‌ను సూర్యాపేట ఎస్బీ సీఐగా, నల్లగొండ జిల్లా మిర్యాలగూడ రూరల్ సర్కిల్‌లో పనిచేసిన జే.రవీందర్‌ను సూర్యాపేట జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేసిన నాగారం సర్కిల్‌కు ఇనిస్పెక్టర్‌గా, హైదరాబాద్ రేంజ్ ఆఫీస్‌లో వెయిటింగ్‌లో ఉన్న యు.శ్రీనివాసులురెడ్డిని పదోన్నతిపై కోదాడ టౌన్ సీఐగా, ఇప్పటి వరకు కోదాడ టౌన్ సీఐగా విధులు నిర్వహించిన రజితారెడ్డిని జోగులాంబ గద్వాల్ జిల్లాలోని ఆలంపూర్ సర్కిల్‌కు ఇన్‌స్పెక్టర్‌గా బదిలీచేస్తూ పోలీస్ శాఖ నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి.

18 నుంచి ఎంసీఏ, ఎంబీఏ సెమిస్టర్ పరీక్షలు

ఎంజీ యూనివర్సిటీ: ఎంజీయూ పరిధిలోని ఎంసీఏ, ఎంబీఏ, ఐపీసీ కోర్సుల 1,3వ సెమిస్టర్ పరీక్షలు ఈ నెల 18 నుంచి నిర్వహించనున్నట్లు ఎంజీయూ పరీక్షల నియంత్రణ అధికారి డా.ఆకుల రవి ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షల షెడ్యూల్‌ను www.mguniversity.ac.inలో పొందుపరిచినట్లు తెలిపారు. ఈ విషయాన్ని ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లు, విద్యార్థులు గమనించి పరీక్షలకు హాజరు కావాలని సూచించారు.

ఎన్ఎస్ఎస్ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

ఎంజీ యూనివర్సిటీ: ఎంజీయూ పరిధిలోని డిగ్రీ, పీజీ కళాశాలల్లో ఎన్ఎస్ఎస్ యూనిట్లలో పని చేస్తున్న ప్రోగ్రాం అధికారులకు అందించే అవార్డులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎంజీయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ దోమల రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులకు ఈ నెల 22 వరకు గడువు ఉందని పేర్కొన్నారు. 2015-16లోని 175 యూనిట్, 2016-17లోని 165 యూనిట్లలో పనిచేసిన వారు అర్హులని పేర్కొన్నారు. కార్యక్రమాల వివరాలు, ప్రెస్ క్లిప్పింగ్స్, డాక్యుమెంటరీలను అందజేయాలని తెలిపారు.

నాటిన మొక్కలను రక్షించాలి : ఎంపీడీఓ

హుజూర్‌నగర్‌టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారంలో నాటిన మొక్కలను రక్షించాలని ఎంపీడీఓ శంకరయ్య అన్నారు. శుక్రవారం గ్రీన్‌డేలో భాగంగా లక్కవరం, శ్రీనివాసపురంలో నాటిన మొక్కలను పరిశీలించి నీళ్లు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలను కాపాడడం వల్ల భావి తరాలకు చక్కటి పర్యావరణాన్ని అందించినవాళ్లం అవుతామన్నారు. కార్యక్రమంలో సర్పంచులు చామకూరి గురుపాదం, అల్లపురి శోభశ్రీనివాస్, ఈఓపీఆర్డీ విజయశ్రీ, సూపరింటెండెంట్ శ్రీనివాసులు, ఏపీఓ నిర్మల, కార్యదర్శి శ్రీవిద్య, టీఏ. సతీష్, ఎఫ్ఏ గోవింద్, అనిల్ పాల్గొన్నారు.


హుజూర్‌నగర్‌టౌన్ : లక్కవరంలో నీళ్లు పోస్తున్న ఎంపీడీఓ శంకరయ్య


నేరేడుచర్ల : మొక్కలకు నీళ్లు పోస్తున్న సర్పంచ్ వెంకటమ్మ

నేరేడుచర్ల : ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచి వాటిని పరిరక్షించాలని అప్పుడే మానవాలికి మనుగడ ఉంటుందని దిర్శించర్ల సర్పంచ్ నన్నెపంగు వెంకటమ్మ, ఈఓపీఆర్డీ జ్యోతిలక్ష్మి అన్నారు. శుక్రవారం గ్రీన్‌డేలో భాగంగా మండలంలోని దిర్శించర్ల ప్రభుత్వ పాఠశాలలో మొక్కలకు నీళ్లుపోసిన సందర్భంగా వారు మాట్లాడారు. గ్రామంలోని ప్రతి ఇంటిలో ఐదు మొక్కలను పెంచాలని, ప్రతి విద్యార్థి ఒక మొక్కను పెంచాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకట్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మధు, ఉపాధ్యాయులు సైదిరెడ్డి, రాజు, నరసకుమారి పాల్గొన్నారు.


శంకర్‌కు నియామక పత్రం ఇస్తున్న సైదానాయక్

ఎల్‌హెచ్‌పీఎస్ మండల అధ్యక్షుడిగా శంకర్

నేరేడుచర్ల : ఎల్‌హెచ్‌పీఎస్ మండల అధ్యక్షుడిగా మండలంలోని బూర్గుల తండాకు చెందిన మాళోతు శంకర్‌నాయక్‌ను నియమిస్తూ ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శంకర్ మాట్లాడుతూ లంబాడీ హక్కుల సమస్యలను పరిష్కరించడం కోసం అహర్ణిషలు పనిచేస్తానని అన్నారు. నా ఎంపికకు సహకరించిన నియోజకవర్గ, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి ధీరావత్ శివ, లావుడ్యా శ్రీను, గుగులోతు సందీప్, గుగులోత్ నరేందర్, మాళోతు నాగు, ధశరద్ ఉన్నారు.

గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించిన సర్పంచ్

మఠంపల్లి : మండలంలోని పెదవీడు గ్రామపంచాయతీలో ఉన్న గుర్రంబోడు గిరిజన ఆశ్రమపాఠశాలను శుక్రవారం సర్పంచ్ చిలక సీతమ్మ సందర్శించి, మౌలిక వసతులు పాఠశాలలో మెనూ ప్రకారం అందిస్తున్నారా లేదా వివరాలు సేకరించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బోర్లలో నీరు ఎండిపోయి నీరులేక పిల్లలు ఇబ్బంది పడుతున్నారని తెలపగా వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని సర్పంచ్ అన్నారు.


మాట్లాడుతున్న ఈఓపీఆర్డీ జ్యోతిలక్ష్మి

ఎల్లాపురంలో ప్రత్యేక అంశాలపై అవగాహన

పాలకవీడు : మండలంలోని ఎల్లాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ప్రత్యేక అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఓపీఆర్డీ జ్యోతిలక్ష్మి పలు ధీమాటిక్ అంశాల్లో అవగాహన కల్పించారు. స్వచ్ఛ భారత్, తక్కువ ఖర్చుతో పంచాయతీల అభివృద్ధితో పాటు ఇంకుడుగుంతల వల్ల కలిగే లాభాలు, మహిళా సాధికారతపై వార్డు సభ్యులకు, అధికారులకు సూచనలిచ్చారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ మేడెం మంగమ్మ, పంచాయతీ కార్యదర్శి నాగపద్మజ, ఉపసర్పంచ్ పసుపులేటి సైదులు, నిర్వాహక కమిటీ సభ్యులు శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం


స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

గరిడేపల్లి : మండలంలోని కాల్వపల్లిలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శక్రవారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా ఒక రోజు పాఠాలు బోధించి అలరించారు. దీనిలో డీఈఓగా రవితేజ ఎంఈఓగా ప్రేమ్‌కుమార్, ప్రధానోపాధ్యాయుడిగా మధు వ్యవహరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఘంటా రంగారెడ్డి, ఉపాధ్యాయులు చింతమళ్ల రత్తయ్య, రామిశెట్టి రామనర్సయ్య, అంగన్‌వాడీ టీచర్ పాల్గొన్నారు.

పూలే అవార్డు అందుకున్న వీరమ్మ

మేళ్లచెర్వు : మండల కేంద్రానికి చెందిన కళాకారిణి సాదా వీరమ్మ సావిత్రిబాయిపూలే అవార్డుకు ఎంపికయ్యారు. సంగీత కళారంగంలో సేవలందిస్తున్నందుకు గాను ఇటీవల హన్మకొండలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో తాను అవార్డు అందుకున్నట్లు వీరమ్మ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా వీరమ్మను స్థానిక కళాకారులు అభినందించారు.


వీరమ్మను సన్మానిస్తున్న నిర్వాహకులు

శ్రీగోదాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు

హుజూర్‌నగర్‌టౌన్ : మండలంలోని బూరుగడ్డలో గల శ్రీఆదివరహ వేణుగోపాల లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో గల శ్రీ గోదాదేవి అమ్మవారికి శుక్రవారం ధనుర్మాస పూజల్లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి వేకువజామున సుప్రభాత సేవ, పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి కుంకుమార్చనలు చేశారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.


హుజూర్‌నగర్‌టౌన్ : కుంకుమార్చనలో పాల్గొన్న భక్తులు

మేళ్లచెర్వు : మండల కేంద్రంలోని వేంకటేశ్వర, రామాలయాలతో పాటు మండలంలోని రామాపురం, కందిబండ, రేవూరు గ్రామాల్లోని వైష్ణవాలయాల్లో 21వ రోజు శుక్రవారం ధనుర్మాస వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గోదాఅమ్మవారికి తిరుప్పావై పాశురపఠనం, అభిషేకాలు, అర్చనలు తదితర పూజలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా రామాలయం నుంచి పరిగరాయిగుట్ట నర్సింహస్వామి ఆలయానికి భక్తులు పాదయాత్రతో తరలివెళ్లారు. కార్యక్రమాలలో అర్చకులు సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, వేదాంతం ప్రసాదాచార్యులు, అగ్నిహోత్రం శ్రీనివాసాచార్యులు, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

అలింగాపురంలో పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు అందజేత

పాలకవీడు : పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా ముందస్తుగా టీకాలు అందజేస్తున్నట్లు మండల పశువైద్యాధికారి ఎన్. శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం మండలంలోని అలింగాపురంలో పశువులకు గాలికుంటు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో 469 బర్రెలకు, 23 ఆవులకు గాలికుంటు నివారణ టీకాలను వేశామని, ప్రభుత్వం ఉచితంగా అందజేసే టీకాలను పశువులకు వేయించి పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సిబ్బంది వెంకన్న, గోపాలమిత్రలు బాలకృష్ణ, బాలస్వామి పాల్గొన్నారు.


గాలికుంటు వ్యాధి టీకాలు వేస్తున్న శ్రీకాంత్

చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి

హుజూర్‌నగర్, నమస్తేతెలంగాణ : చట్టసభల్లో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ పట్టణ ప్రధాన కార్యదర్శి సుందరి నాగేశ్వర్‌రావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని బీసీ సంఘం భవనంలో జరిగిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీల ఐక్యతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. సమావేశంలో ముశం సత్యనారాయణ, బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బీసీ పట్టణ ప్రధాన కార్యదర్శి నాగేశ్వర్‌రావు

ఎమ్మెల్సీ రాములునాయక్‌ను కలిసిన ఎస్టీసెల్ నాయకుడు నాగేశ్వర్‌రావు

పాలకవీడు : గిరిజనుల, లంబాడాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని ఎమ్మెల్సీ రాములునాయక్‌ను మర్యాద పూర్వకంగా కలిసి కోరినట్లు నియోజకవర్గ ఎస్టీసెల్ నాయకుడు బాణావత్ నాగేశ్వర్‌రావు శుక్రవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ రాములునాయక్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపి అనంతరం లంబాడాల ప్రధాన సమస్యలైన పంచాయతీలను ప్రత్యేక తండాలుగా గుర్తించడం, ఎస్టీల రిజర్వేషన్ వంటి సమస్యలను ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకొని పోవాల్సిందిగా కోరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్టీల సమస్యలను తెలంగాణ ప్రభుత్వం త్వరలోనే పరిష్కరిస్తుందని ఎమ్మెల్సీ రాములునాయక్ ఆశాభావం వ్యక్తం చేసినట్లు తెలిపారు.


ఎమ్మెల్సీకి పుష్పగుచ్ఛం ఇస్తున్న నాగేశ్వర్‌రావు

పద్మశాలి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ


పద్మశాలి సంఘం నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

నేరేడుచర్ల : పద్మశాలి సంఘం నూతన క్యాలెండర్‌ను శుక్రవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయలంలో ఆ సంఘం నియోజకవర్గ, మండల అధ్యక్షుడు చిన్నం వీరమల్లు, చెరుపల్లి నర్సింహారావు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా పద్మశాలీలు ఐఖ్యం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నేరేడుచర్ల, పాలకవీడు మండలాల పద్మశాలీ సంఘం సభ్యులు గుర్రం మార్కండేయ్య, యర్రమాద సావిత్రి, గుర్రం ధనమూర్తి, పున్న వెంకటేశ్వర్లు, పిల్లలమర్రి పుల్లయ్య, కొంగరి శ్రీనివాస్, నక్క శ్రీనివాస్, బాలెన వెంకటేశ్వర్లు, రమేష్, ఉపేందర్ పాల్గొన్నారు.

కళాకారుల నియోజకవర్గ నూతన కమిటీ

హుజూర్‌నగర్, నమస్తేతెలంగాణ : పట్టణంలోని టౌన్‌హాల్లో కళాకారుల నియోజకవర్గ నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మోర్తాల సీతారాంరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గుంటి పిచ్చయ్య, ఉపాధ్యక్షుడిగా షేక్ ముస్తఫా, కోశాధికారిగా కొట్టు లక్ష్మీనారాయణ, సహాయ కార్యదర్శిగా గుండు వెంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శిగా కందిబండ శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా గొట్టం పెద కాశయ్య, పెరుమాళ్ల రాములు, ధూళిపాళ రామకృష్ణ ప్రసాద్, జగన్నాథరెడ్డి, రాములు, మురళి, జాన్‌సైదా, జగన్, భద్రాచలం, గోవిందు, ఈశ్వరమ్మ, నాగమణి, నాగలక్ష్మి పాల్గొన్నారు.


కళాకారుల నియోజకవర్గ నూతన కమిటీ సభ్యులు

పశువుల్లో సోకుతున్న గాలికుంటు వ్యాధి

- తగ్గుతున్న పాలదిగుబడి ఆందోళనలో పాడిరైతులు
- మండలంలో పలు గ్రామాల్లో విస్తృతంగా ముందస్తు టీకాలు అందజేస్తున్న వెటర్నరీ సిబ్బంది
- నివారణ చర్యలకు సూచనలు

పాలకవీడు : పశువుల్లో గాలికుంట వ్యాధి అధికంగా ప్రబలుతుంది. ఈ వ్యాధి తీవ్రత సంకరజాతి పశువుల్లో కంటే దేశవాళి పశువుల్లో తక్కువగా ఉంటుంది. ఈ వ్యాధి ముదిరితే ప్రాణనష్టం ఉంటుంది. ఈ వ్యాధి వల్ల పశువులు నీరసించిపోయి పాల దిగుబడి తగ్గిపోతుంది. రైతులు వ్యాధి లక్షణాలను ముందుగా గుర్తించకపోతే తీవ్రంగా సష్టపోతారని పశువైద్యులు తెలుపుతున్నారు.

వ్యాధి లక్షణాలు..

– ఈవ్యాధి వైరస్ వల్ల సోకుతుంది.

– వ్యాధి సోకిన పశువులు, ఆవుల పాల ద్వారా దూడలకు వ్యాపిస్తుంది.

– నోరు, గిట్టల మధ్య బొబ్బలు ఏర్పడి 3,4 వారాల్లో బొబ్బలు చితికి పుండ్లుగా మారి చర్మం గరుకుగా మారుతుంది.

– పశువుల నోటిలో, చిగురులపై పొక్కులు ఏర్పడి పశువులు మేత తినక, నీరు తీసుకోక నీరసించి పోతాయి.

– నోటి నుంచి చొంగ కారుతుంది.

– పాల ఉత్పత్తిగణనీయంగా పడిపోతుంది.

– వ్యాధి పీడిత ఆవుల, బర్రెల పాలు తాగితే దూడలు కూడా మరణిస్తాయి.

– వ్యాధి సోకిన పశువులకు జ్వర తీవ్రత 104–106, డిగ్రీల ఫారన్‌హీట్ వరకు ఉంటుంది.

– గిట్టలలో పుండ్లు ఏర్పడడం వల్ల ఎద్దులు సైతం వ్యవసాయ పనులు చేయలేవు

వ్యాధి నివారణ ఇలా..

వ్యాధి సోకిన పశువులను సమూహం నుంచి వేరు చేయాలి. పశువుల పాకలను క్రిమి సంహారక మందులతో, వాషింగ్ సోడాతో కడగాలి. వ్యాధి సోకిన పశువు మల, మూత్రాలను గడ్డితో సహ కాల్చివేయాలి. చనిపోయిన పశువును సున్నపు గోతిలో పూడ్చాలి. వ్యాధి సోకిన పశువుల పాలను దూడలకు తాగించకూడదు. వ్యాధి నిరోధక టీకాలు వేయాలి. కాలి గిట్టల మధ్య పుండ్లను పొటాషియం పర్మాంగనేట్ ద్రావణంతో కడిగి ఈగలు వాలకుండా నీమ్‌లెంట్ వేపనూనె వాడాలి. నోటిలోని పుండ్లకు బోరిక్ పౌడర్, గ్లిసరిన్ కలిపి పూయాలి. డాక్టర్‌ను సప్రందించి అవసరమైన మందులు వాడాలి.



పశువులకు టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది(ఫైల్)

విస్తృతంగా టీకాలు అందజేత

తెలంగాణ ప్రభుత్వం పశువుల్లో గాలికుంటు వ్యాధి రాకుండా ముందస్తుగానే ఈ ఏడాది ఆయా మండలాల్లో పశు వైద్యశాలల ద్వారా టీకాలను అందజేస్తుంది. దానిలో భాగంగా వెటర్నరీ సిబ్బంది పాలకవీడు మండలంలో గ్రామ గ్రామాన ఇంటింటికీ వెళ్లి టీకాలను అందజేస్తున్నారు. వ్యాధి లక్షణాలపై అవగాహన కలగజేస్తున్నారు. దీంతో పాడి రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈనెల చివరి నాటికి మండలంలో 14గ్రామపంచాయతీల్లో పశువులకు టీకాలను వేయనున్నట్లు మండల పశువైద్యాధికారి శ్రీకాంత్ తెలిపారు.

మందులను అందుబాటులో ఉంచడం అభినందనీయం



గాలి కుంటు వ్యాధి నివారణకు గతంలో అధికంగా ఖర్చు చేయవల్సి వచ్చేది. ఈ వ్యాధిపై పాడి రైతులకు అవగాహన లేకపోవడం వల్ల త్వరగా గుర్తించలేక పోతున్నాం. ప్రభుత్వ వెటర్నరీ దవాఖానల ద్వారా తెలంగాణ ప్రభుత్వం మందులను అందించడం సంతోషంగా ఉంది.

– కమలాకర్‌రెడ్డి, పాలకవీడు

రైతులు సద్వినియోగం చేసుకోవాలి



గాలికుంట వ్యాధి సోకిన పశువులను గుర్తించి వెంటనే చికిత్స చేయాలి. లేకపోతే పశువు మరణానికి దారితీస్తుంది. పాడి రైతులు నష్టపోతారు. ఈ వ్యాధి లక్షణాలు సులువుగా గుర్తించలేము. నోటిమూలలలో, గిట్టలలో వ్యాధి లక్షణాలు కన్పిస్తాయి. బాహ్యంగా అయితే చొంగను చూసి గుర్తించవచ్చు. ప్రభుత్వం టీకాలను ఉచితంగా అందిస్తుంది. ఇప్పటికే పలు గ్రామాల్లో పశువులకు ముందస్తుగా టీకాలను వేస్తున్నాం. పాడి రైతులకు అందుబాటులో ఉంటున్నాం. అధికంగా ఉన్న గ్రామాల్లో గుర్తించి గ్రామాల్లోనే టీకాలు వేస్తున్నాం. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

– ఎన్. శ్రీకాంత్, మండల పశువైద్యాధికారి, పాలకవీడు



డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న నగరపంచాయతీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్

13, 14 వార్డుల్లో డ్రైనేజీ పనులు ప్రారంభం

హుజూర్‌నగర్, నమస్తేతెలంగాణ : 13, 14 వార్డుల్లో డ్రైనేజీ పనులను నగరపంచాయతీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డ్రైనేజీ పనులను జేసీబీతో పూడికలు, కంపచెట్లను తొలగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయవద్దన్నారు. కార్యక్రమంలో కమిషనర్ నర్సింహ, కౌన్సిలర్లు వల్లపుదాసు యల్లమ్మ, నాయకులు చింతకాయల రాము, వల్లపుదాసు కృష్ణ, వెంకటేశ్వర్లు, సూర్యనారాయణ, ఫిరోజ్, పద్మ, రసూల్‌బీ, ఎండీ బేగం, గోలేమియా, నగరపంచాయతీ సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

కార్మికులు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలి

- టీఆర్ఎస్ కార్మిక విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు ఉపేందర్

హుజూర్‌నగర్, నమస్తేతెలంగాణ : కార్మికులు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని టీఆర్ఎస్ కార్మిక విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు పచ్చిపాల ఉపేందర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని టీఎస్‌డబ్ల్యూసీ హమాలీల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గోడౌన్లను పెంచి వాటిలో ఎక్కువ ధాన్యాన్ని నిల్వచేయడం వల్ల కార్మికులకు ఎక్కువ రోజులు పని దొరుకుతుందన్నారు. కార్మికునిగా పేరు నమోదు చేసుకున్న కార్మికులు ప్రమాదంలో మృతిచెందిన కార్మికులకు ప్రభుత్వం ఇన్సూరెన్స్ సౌకర్యం, ఈఎస్ఐ వైద్య, పీఎఫ్ సౌకర్యాలను కల్పిస్తుందన్నారు. మహిళా కార్మికుల ఇద్దరు కుమార్తెలకు వివాహ సమయంలో ఒక్కొక్కరికీ రూ.10వేలను ఇస్తుందన్నారు. కార్మికుని భార్య కాన్పుకు రూ.20వేలను ఇస్తుందన్నారు. గోపయ్య, శ్రీను, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, గురవయ్య, వెంకటేష్, దస్తగిరి, వెంకయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఉపేందర్

కళలకు, కళాకారులకు పూర్వవైభవం రావాలి : ఎంపీపీ

మఠంపల్లి : కళాకారులకు, కళలకు పూర్వవైభవం రావాలని ఎంపీపీ మలికంటి అజమ్మ బుచ్చయ్య అన్నారు. నియోజకవర్గ రంగస్థల కళాకారుల నూతన కమిటీలో మండలానికి చెందిన ప్రముఖ కళాకారుడు గుంటి పిచ్చయ్య నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్న సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం తహసీల్దార్ యాదగిరి, ఈఓఆర్డీ జానకిరాములు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడతూ ప్రాచీన కలలకు ప్రాచుర్యం తగ్గుతున్న తరుణంలో ప్రభుత్వం కృషితో కళలు, కళాకారులు ఊపిరిపోసుకున్నారని అన్నారు. కార్యక్రమంలో పశ్యా గోపిరెడ్డి, సోమయాజుల లక్ష్మీనర్సింహమూర్తి, కళాకారుల మండల ప్రధాన కార్యదర్శి బద్రంరాజు వెంకటరామారావు, కంటు లక్ష్మయ్య, గుమ్మడెల్లి సైదులు, భద్రయ్యచారి, దాశరధి రామకృష్ణ, అబుల్ రహీమ్, మలికంటి వెంకటయ్య, కొమ్ము సరవయ్య, ఏసుపాదం, నరసింహారావు, చింతకాయల శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.



కళాకారులను సన్మానిస్తున్న ఎంపీపీ, తహసీల్దార్, ఈఓఆర్డీ

గోపాలపురంలో ఆలయ భూముల వివాదం

- ఆలయ భూములను ఖాళీ చేయాలన్న అధికారులు
- న్యాయం చేయాలంటున్న ప్రజలు

హుజూర్‌నగర్‌టౌన్ : మండలంలోని బూరుగడ్డలో గల శ్రీశాల్మలీకంద ఆదివరహ లక్ష్మీనృసింహవేణుగోపాలస్వామి ఆలయ భూముల విషయంలో శుక్రవారం వి వాదం చోటు చేసుకుంది. ఆలయ భూముల్లో గోపాలపురం శివారులో నూతనంగా ఇండ్లు నిర్మించిన వారందరిని ఖాళీ చేయించాలని దేవాదాయ శాఖా అసిస్టెంట్ కమిషనర్ ఆదేశాల మేరకు దేవాదాయ, రెవెన్యూ, పోలీ సు అధికారులు గ్రామానికి వచ్చారు. ఇండ్లు నిర్మించుకున్న వారు అధికారులకు ఎదురు తిరగడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. దేవాలయ భూముల్లో 20 కుటుంబాల వారు గుడిసెలను వేసుకొని జీవిస్తున్నారు. ఈ విషయంపై దేవాదాయ శాఖ అధికారులకు ఫిర్యాదులు వెళ్ల గా గుడిసెలను ఖాళీ చేయించాలని ఉన్నతాధికారులు ఆదేశాలను జారీచేశారు. ఆలయ భూముల్లో ఉన్నవారు న్యాయం చేయాలని నిరుపేదలమైన తమకు ప్రత్యామ్నా యం చూపించాలని అధికారులను కోరారు. ఆలయ భూముల్లో ఉన్న గ్రామంలో కుటుంబాల సంఖ్య పెరుగుతుండడంతో తప్పనిసరిగా ఆలయ భూముల్లో ఇండ్లు నిర్మించుకోవాల్సి వస్తుందని పలువురు అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్ణీత గడువు లోపల ఖాళీ చేయాలని లేని పక్షంలో చట్టప్రకారం చర్యలు తీసుకోవా ల్సి వస్తుందని గుడిసెల వాసులను అధికారులు హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఐ రంజిత్‌రెడ్డి, దేవాదాయ శాఖ అధికారులు రమేష్, ఎంపీ లక్ష్మణ్‌రావు, కోటిరెడ్డి, చలపతిరావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.



ఎస్ఐ రంజిత్‌రెడ్డి, అధికారులతో చర్చిస్తున్న నాయకులు, గ్రామస్తులు

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి : సర్పంచ్

హుజూర్‌నగర్‌టౌన్ : గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని సర్పంచ్ రాధికాదేశ్‌ముఖ్ అన్నారు. శుక్రవారం మండలంలోని బూరుగడ్డలో ఆర్థిక సంఘం నిధులతో రూ.2లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు పనును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు, వార్డుమెంబర్లు అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్, రాములు, శివాజీ, ప్రమీల, రాగం లింగయ్య, అంకాలు, భిక్షం, నరసింహారావు, రామస్వామి, సైదులు, గురువులు, నాగరాజు, కార్యదర్శి సుధీర్ పాల్గొన్నారు.



సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్ రాధికాదేశ్‌ముఖ్



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీఓ శంకరయ్య

మధ్యాహ్న భోజన మెనూ పాటించాలి : ఎంపీడీఓ

హుజూర్‌నగర్‌టౌన్ : అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం నిర్ధేశించిన మధ్యాహ్న భోజన మెనూను పాటించాలని ఎంపీడీఓ శంకరయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని శ్రీనివాసపురం యూపీఎస్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలను, మధ్యాహ్న భోజనాన్ని, హరితహారంలో నాటిన మొక్కలను పరిశీలించారు. ఎంపీడీఓ దృష్టికి మంచినీటి సరఫరా పాఠశాలకు లేదని ప్రధానోపాధ్యాయుడు దేవరం రాంరెడ్డి కోరగా వారంలోగా నీటి పంపిణీకి పైపులైను వేయించాలని కార్యదర్శిని ఆదేశించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ శ్రీనివాసులు, ఈఓపీఆర్డీ విజయశ్రీ, శ్రీవిద్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వెటర్నరీ ఏడీగా శంకర్‌రావు బాధ్యతల స్వీకరణ

నేరేడుచర్ల : వెటర్నరీ అసిస్టెంట్ డైరక్టర్‌గా ఎం. శంకర్‌రావు శుక్రవారం బాధ్యతలను స్వీకరించినట్లు విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గరిడేపల్లి మండల కల్మల్‌చెర్వులో వెటర్నరీ డాక్టర్‌గా పని చేస్తూ పదోన్నతిపై నేరేడుచర్లలో అసిస్టెంట్ డైరక్టర్‌గా పూర్తిస్థాయి బాధ్యతలను చేపడుతున్నట్లు తెలిపారు. మండలంలోని పాడి రైతులకు అందుబాటులో ఉంటానని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మండల పశువైద్యాధికారులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.



ఏడీగా బాధ్యతలు స్వీకరిస్తున్న శంకర్‌రావు

వ్యవసాయశాఖలో జీఓ ఎంఎస్ 428 అమలుచేయాలని తహసీల్దార్‌కు వినతి

మునగాల : వ్యవసాయ శాఖలో ఏఈఓ ఉద్యోగాలకు క్రాప్ ప్రొడక్షన్ మేనేజ్‌మెంట్ కోర్సు చదివిన అభ్యర్థులను అర్హులుగా ప్రకటిస్తూ విడుదలైన జీఓ ఎంఎస్ 428 అమలుచేయాలని కోరుతూ మండల కేంద్రానికి చెందిన కాసాని గోపినాథ్ శుక్రవారం మునగాల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ భద్రయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయశాఖ అధికారులు ఏఈఓ ఉద్యోగాలకు క్రాప్ ప్రొడక్షన్ మేనేజ్‌మెంట్ కోర్సు చదివిన అభ్యర్థులను అనర్హులుగా చెబుతున్నారని, ప్రభుత్వ జీఓ ఎంఎస్ 428 అమలుచేసి క్రాప్ ప్రొడక్షన్ మేనేజ్‌మెంట్ కోర్సు చదివిన అభ్యర్థులను అర్హులుగా ప్రకటించాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో శివకృష్ణ, వినోద్, కిషోర్, వీరబాబు, రాంబాబు ఉన్నారు.

సమస్యల్లో రక్షకభట నిలయం

- అరకొర వసతులతోనే విధులు
- కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్న సిబ్బంది, ప్రజలు
- నూతన భవనం నిర్మించాలని మండల ప్రజల వేడుకోలు

చిలుకూరు : మండలంలోని రక్షకభట కార్యాలయం సమస్యలకు నిలయంగా మారింది. పడావు పడిన భవనంలో ఎప్పుడు కూలిపోతుందోనన్న స్లాబ్‌తో రాత్రి అయితే స్టేషన్‌లోకి వచ్చే పాములతో రోజు రోజుకు సమస్యలతో కొట్టు మిట్టాడుతుంది. 1985లో ఏర్పడిన పోలీస్‌స్టేషన్ సొంత భవనం లేకపోవడంతో కమ్యూనిటీ హాల్‌నే పోలీస్‌స్టేషన్‌గా మార్చారు. నాటి నుంచి నేటి వరకు ఈ భవనాన్నే వినియోగిస్తున్నారు. ఈ ఇరుకైన గదుల్లోనే పోలీసులు విధులు నిర్వహిస్తున్నారు. పోలీసుల సంగతి ఇలా ఉంటే నిత్యం సమస్యలతో వచ్చే బాధితులు కనీసం కూర్చోడానికైన స్థలం లేదు. 13 గ్రామపంచాయతీలు, 6ఆవాస గ్రామాల్లో ఎటువంటి సమస్య వచ్చినా స్టేషన్ చుట్టూ తిరగాల్సిందే.. ఇదిలా ఉండగా పోలీస్‌స్టేషన్‌లోని స్లాబ్ ఇనుపసీకులు తేలి ఎప్పుడు కూలిపోతుందో అన్నచందంగా ఉంది. ఇక వర్షాకాలం వచ్చిందంటే చుట్టూ ఉన్న వరద నీరు అక్కడికి చేరుకుని చెరువును తలపిస్తుంది. రాత్రిళ్లు పాములు, తేళ్లు స్టేషన్‌లోకి రావడం నిత్యకృత్యంగా మారింది. గడచిన నెల కాలంలో స్టేషన్‌లోకి వచ్చిన మూడుకు పైగా పాములను సిబ్బంది చంపారు.


ఇరుకు భవనంలో ఉన్న ప్రస్తుత పోలీస్ స్టేషన్


పోలీస్‌స్టేషన్ కోసం కేటాయించిన స్థలం

ప్రభుత్వ కార్యాలయాలు అన్ని ఒకేచోట ఉండాలని ప్రస్తుతం ఉన్న తహసీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయానికి సమీపానే పోలీస్ స్టేషన్‌కు 2001లో కోదాడ, హుజూర్‌నగర్ రహదారిపై స్థలాన్ని కేటాయించారు. పూర్తిస్థాయి పక్కా భవనం నిర్మించాలని అప్పటి ఎస్పీ విక్రమ్‌జిత్ దుగ్గల్ చిలుకూరు స్టేషన్ స్థలాన్ని సందర్శించి అనంతరం భవన నిర్మాణం ప్రారంభిస్తామని తెలిపారు. గతేడాది నిర్మాణ పనులు ప్రారంభించి గుంతలు తవ్వారు. ఇటీవల జిల్లా ఎస్పీ ప్రకాశ్‌జాదవ్ స్థలాన్ని పరిశీలించారు. అయినా అది అక్కడితో ఆగిపోయింది. తక్షణమే పోలీస్‌స్టేషన్ నిర్మానం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

పోలీస్‌స్టేషన్‌ను వెంటనే నిర్మించాలి



పోలీస్‌స్టేషన్‌ను వెంటనే నిర్మించాలి. రోజు ఎన్నో సందర్భాల్లో ప్రజలు, ప్రజాప్రతినిధులు స్టేషన్‌కు వస్తుంటారు. పట్టుమని పది మంది కూర్చోడానికి కూడా కనీస స్థలం లేకుండా ఉంది. ఎదైనా కేసు విషయంలో స్టేషన్‌కు రావాలంటే చాలా ఇబ్బందిగా ఉంటుంది. ఉన్నతాధికారులు ఎలాగైనా కేటాయించిన స్థలంలో నిర్మాణం చేపట్టాలి.

– పల్లా ఉపేందర్, సర్పంచ్, సీతారాంపురం

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం



పోలీస్‌స్టేషన్ భవనంలో ఉన్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. అప్పుడప్పుడు చిన్న చిన్న మరమ్మతులు చేయించుకుంటున్నాం. ఉన్నతాధికారులు పోలీస్‌స్టేషన్ నిర్మాణానికి సానుకూలంగా ఉన్నారు. త్వరలోనే పూర్తి అవుతుంది.

– ఎస్ఐ సుధీర్‌కుమార్, చిలుకూరు

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం


ఉపాధ్యాయులతో విద్యార్థులు

అనంతగిరి : మండల పరిధిలోని అమీనాబాద్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు శుక్రవారం స్వపరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. హెచ్‌ఎం కృష్ణ మాట్లాడుతూ పిల్లలు తమ లక్ష్యాలను సాధించడానికి స్వపరిపాలన దినోత్సవాలు ఉపయోగపడతాయని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గురవయ్య, సురేష్, సంధ్య, అనీల్‌కుమార్ పాల్గొన్నారు.

మండలాభివృద్ధికి కృషి : జడ్పీటీసీ

మునగాల : మండలాభివృద్ధికి కృషి చేస్తానని జడ్పీటీసీ కోల ఉపేందర్‌రావు అన్నారు. మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలోని 9వ వార్డులో సీసీరోడ్డు నిర్మాణ పనులను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే పద్మావతి నిధులు రూ.3లక్షలతో సీసీరోడ్డు నిర్మిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ వక్కవంతుల ప్రభాకర్, ఎంపీటీసీ మట్టయ్య, కార్యదర్శి వెంకటేశ్వర్లు, పీఆర్ ఏఈ రాము, మేదరమెట్ల వెంకటేశ్వర్‌రావు, గ్రామస్తులు పుల్లయ్య పాల్గొన్నారు.


సీఐ రజితారెడ్డిని సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

సీఐ రజితారెడ్డికి సన్మానం

కోదాడటౌన్ : ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణమని, పని చేసిన ప్రతి చోటు గుర్తింపు లభించే విధంగా పని చేయాలని బీజేపీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు నూనె సులోచన అన్నారు. పట్టణ సీఐగా పని చేసిన రజితారెడ్డి మహబూబ్‌నగర్ జిల్లా అలంపూరుకు బదిలీపై వెళ్తున్న సందర్భంగా శుక్రవారం ఆమెను సత్కరించారు. కార్యక్రమంలో శ్రీనివాస్ పాల్గొన్నారు.

వ్యవసాయ పరిశోధన కేంద్రాల సందర్శన

గరిడేపల్లి : మండలంలోని గడ్డిపల్లి గ్రామంలో గల కృషి విజ్ఞాన కేంద్రంలో దేశీ డిప్లొమో కోర్సు చేస్తున్న కోరమాండల్ ఫర్టిలైజర్స్ (మన గ్రోమోర్) రిటైల్ స్టోర్స్ మేనేజర్‌లను ఒక రోజు శిక్షణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో గల ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయంలోని వివిధ పరిశోధన క్షేత్రాలను సందర్శించేందకు తీసుకవెళ్లినట్లు కేవీకే డైరెక్టర్, దేశీ ఫెసిలిటేటర్ ఘంటా అమరేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా డిజిటల్ టెక్నాలజీ ద్వారా చేపడుతున్న వివిధ కార్యక్రమాల గురించి ఎలక్ట్రానిక్ వింగ్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.సుధాకర్‌రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించినట్లు తెలిపారు. దేశంలోనే ఎలక్ట్రానిక్ వింగ్‌ను ఏర్పాటు చేసిన ఘనత తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయానిదని వివరించారన్నారు. వివిధ పంటలపై రూపొందించిన లఘు చిత్రాల డీవీడీలు, పుస్తక ప్రచురణలు, కాల్‌సెంటర్‌లు, డిజిటల్ రికార్డింగ్ ల్యాబ్‌లను చూపుతూ వాటిపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. అలాగే వరి పరిశోధనా కేంద్రాన్ని సందర్శించి వివిధ రకాల వరి సాగు గురించి డాక్టర్ చంద్రమోహన్ వివరించినట్లు చెప్పారు. అనంతరం సమగ్ర వ్యవసాయ విభాగపు ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ గోవర్ధన్ క్షేత్రంలో మోడల్‌గా ఏర్పాటు చేసిన ప్రదర్శనా క్షేత్రాన్ని పూర్తిగా వివరించారన్నారు. చిరుధాన్యాల క్షేత్రాలను సైతం సందర్శించినట్లు తెలిపారు. ఈ సందర్శనలో కేవీకే శాస్త్రవేత్త లవకుమార్, కార్యాలయ సహాయకుడు ఎం.సైదులు, కోరమాండల్ మేనేజర్స్ తదితరులు ఉన్నారు.


వ్యవసాయ విద్యాలయ పరిశోధన కేంద్రాలను పరిశీలిస్తున్న డీలర్లు

కోదాడ

ntnews.com ntsuryapet.com

సూక్ష్మ కళాకారుడు సైదులుకు సన్మానం



సైదులును సన్మానిస్తున్న టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి శశిధర్‌రెడ్డి

కోదాడటౌన్ : పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన సూక్ష్మ కళాకారుడు తమల పాకుల సైదులును టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రీబాయి ప్రజాజ సంక్షేమ సంఘం నుంచి రాష్ట్ర స్థాయి పూలె అవార్డు అందుకున్నందుకు సన్మానిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. మరిన్ని కళలు ప్రదర్శించి అంతార్జతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రాయపూడి వెంకటనారాయణ, పాలడుగు సంజీవ్, భాస్కర్, అధినారాయణ, నిరంజన్‌రెడ్డి, రాము, పిచ్చయ్య పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత : ఈఓఆర్డీ



మొక్కకు నీళ్లు పోస్తున్న అధికారులు

చిలుకూరు : మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈఓఆర్డీ ఇసాక్‌హుస్సేన్ అన్నారు. మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం గ్రీన్ డే సందర్భంగా మొక్కలను నీళ్లుపోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించే బాధ్యతను చేపట్టాలన్నారు. సిబ్బందికి మొక్కలను జాగ్రత్తగా కాపాడాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ రామనాథం, రాజశేఖర్, శైలజ పాల్గొన్నారు.

చేతి పంపు ఏర్పాటు అభినందనీయం



చేతి పంపును ప్రారంభిస్తున్న కౌన్సిలర్ నయీం

కోదాడటౌన్ : తాగు సమస్య పరిష్కారానికి జాకత్ ఫౌండేషన్, అప్పుస్ ఉమెన్ వెల్ఫేర్ స్వచ్ఛంద సంస్థ చేతి పంపు ఏర్పాటు చేయడం అభినందనీయమని కౌన్సిలర్లు కంబంపాటి పద్మశ్రీనివాస్, ఎస్‌కే నయీం అన్నారు. పట్టణంలోని 11వ వార్డులో శక్రవారం స్వచ్ఛం సంస్థ ఏర్పాటు చేసిన చేతి పంపు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డులో ఎక్కడ తాగునీటి సమస్య తలెత్తకుండ చూస్తామన్నారు. జాకత్ ఫౌండేషన్ సమాజాభివృద్ధిలో పాలు పంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జాకత్ పౌండేషన్ జిల్లా కో ఆర్డినేటర్ ఎండీ అఫ్జల్, నాయబ్, రసూల్, ఖాజా, సర్ధార్, వలి, బాబి, ఇర్షార్, జహార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మండలానికి ఎమ్మెల్యే రాక

అనంతగిరి : అనంతగిరి మండలానికి కోదాడ ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్ పద్మావతి శనివారం రానున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కొండపల్లి వాసు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని కృష్ణాపురంలో అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభించి కోదాడ మండలంలో నిర్వహించే పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటారని తెలిపారు.

యాదవుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి : శశిధర్‌రెడ్డి

మునగాల : యాదవుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి, కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి అన్నారు. మండలంలోని నేలమర్రిలో శుక్రవారం లబ్ధిదారులకు గొర్రెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవులు గొర్రెల పెంపకంతో ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. అదే విధంగా గ్రామంలో పార్టీ సభ్యత్వం కలిగి పిడుగుపాటుకు మృతి చెందిన కార్యకర్త రాంపంగు బాలకృష్ణ కుటుంబానికి రూ.2లక్షల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వీరంరెడ్డి లింగారెడ్డి, కందిబండ సత్యనారాయణ, సుంకర అజయ్ కుమార్, సర్పంచ్ పద్మ భిక్షమ్మరెడ్డి, గోవిందాచారి, రవి, శ్రీనివాస్‌రెడ్డి, బాలాజీ, కోటిరెడ్డి పాల్గొన్నారు.



లబ్ధిదారులకు గొర్రెలను పంపిణీ చేస్తున్న శశిధర్‌రెడ్డి



కోదాడ టౌన్ : లక్ష్మీనారాయణను సన్మానిస్తున్న శశిధర్‌రెడ్డి, నాయకులు

బీసీలు ఐక్యంగా ఉండాలి

కోదాడ టౌన్ : బీసీలు అంత ఐక్యంగా ఉండి సమాజాభివృద్ధికి తోడ్పడాలని టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి అన్నారు. నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగ ఎంపికైన కొక్కు లక్ష్మీనారాయణను శుక్రవారం పట్టణంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కొక్కు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ బీసీ ల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. తెలంగాణ ప్రభుత్వం హయాంలో సీఎం కేసీఆర్ బీసీలకు పెద్ద పీట వేస్తున్నారని, బీసీ సంక్షేమానికి అధిక నిధులు కేటాయిస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో పారసీతయ్య, చిలుకూరు ఎంపీపీ నాగేంద్రబాబు, డేగబాబు పాల్గొన్నారు.

స్వచ్ఛ కోదాడగా తీర్చి దిద్దడమే లక్ష్యం

- మున్సిపల్ చైర్‌పర్సన్ అనిత

కోదాడ టౌన్ : కోదాడ పట్టణాన్ని స్వచ్ఛ పట్టణంగా తీర్చి దిద్దడమే లక్ష్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ వంటిపులి అనిత నాగరాజు అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం స్వచ్ఛ సర్వేక్షణ్ 2018 పై మహిళలకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ పట్టణంలో స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మహిళలు చేయాల్సిన లక్ష్యాలను వివరించారు. కట్టుగా పని చేస్తే చెత్తరహిత పట్టణంగా కోదాడ ను తీర్చి దిద్దవచ్చని సూచించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ ప్రత్యేక బృందానికి విది విదానాలను వివరించారు. అంతకు ముందు పట్టణంలో ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ అమరేందర్‌రెడ్డి, తెప్పని శ్రీనివాస్, నయీం, ఖాజాగౌడ్, బాగ్దాద్, బుచ్చిబాబు , దండు శ్రీనువాస్, యాదగిరి, ఏఈ సత్యనారాయణ, శేఖర్, వెంకన్న, పార్వతి, మదార్‌బి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అనిత

బొడ్రాయి ప్రతిష్ఠలో అందురూ భాగస్వాములవ్వాలి

కోదాడటౌన్ : నాభిశిల ప్రతిష్ఠలో పట్టణ ప్రజలంతా భాగస్వాములవ్వాలని మున్సిపల్ చైర్ పర్సన్ వంటిపులి అనితనాగరాజు అన్నారు. పట్టణంలో తన స్వగృహంలో శుక్రవారం నాభిశిల డోర్ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్చి 8న చేయనున్న బొడ్రాయి ప్రతిష్ఠలో ప్రజలందరూ భాగస్వాములవ్వాలని కోరారు. ప్రతిష్ఠ మహోత్సవానికి ఎవరికితోచిన ఆర్థిక సాయం వారు అందించాలన్నారు. కమిటీ సభ్యులు ముందుగా చైర్ పర్సన్ అనిత నాగరాజు ఇంటి డోర్‌కు ప్రతిని అతికించారు. కార్యక్రమంలో బొడ్రాయి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పది మందికి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి

- ఐకాన్మ ఐటీ కంపెనీ పీఈఓ రాజానంది

కోదాడ, నమస్తే తెలంగాణ : విద్యార్థులు తమ నైపుణ్యాన్ని పెంచుకొని ఉద్యోగం పొందడానికే పరిమితం కాకుండ పది మందికి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని ఐకాన్మ ఐటీ కంపెనీ పీఈఓ రాజానంది స్పష్టం చేశారు. స్థానిక ఈవీరెడ్డి డిగ్రీ కళాశాలలో శుక్రవారం విద్యార్థులకు అమృతరామానుజరావు ట్రస్టు ఆధ్వర్యంలో విద్యార్థులను నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. విషయంలో స్పష్టత అందుకునేందకు ఆలోచించవలసిని పద్ధతులను మార్గాలను వివరించారు. ఉద్యోగంతో పాటు వృత్తి నైపుణ్యాలను పెంచుకోవాలని ఆయన సూచించారు. దీంతో పాటు విద్యార్థులు అడిగని ప్రశ్నలకు ఆ కంపెనీ డైరెక్టర్లు సామాదానమిచ్చారు. ఉన్నత అవకాశాలతో పాటు ఒక కంపెనీని నిర్వహించేదుకు అవసరమైన మార్గదర్శకాలను వివరించారు. ఈ కార్యక్రంలో ఏఆర్టీ చైర్మన్ కొండపల్లి శైషు ప్రసాద్, కార్యదర్శి శ్రీధర్‌రావు, సభ్యులు శివరాం, రంగనాథ్, ఉపేదంర్, కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న రాజానంది

గ్రామ స్వచ్ఛతకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి : సర్పంచ్

అనంతగిరి : గ్రామ స్వచ్ఛతకు ప్రతి ఒక్కరు పాటు పడి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని సర్పంచ్ గడ్డయ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని త్రిపురవరం గ్రామంలోని పంచాయితీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన గ్రామజ్యోతి శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం గ్రామంలో గ్రామజ్యోతి కమిటీ సభ్యులు నిర్వహించాల్సిన వివిధ అంశాలపై టీఓటీ అధికారి రామారావు శిక్షణ ఇచ్చారు. గ్రామ ప్రజలు పరిశుభ్రత, పారిశుద్ధ్యం పొడిచెత్త, తడిచెత్త వేరు చేసే విధానం, ఇంకుడు గుంతల వలన కలిగే ఉపయోగాల గురించి వివరించారు. బహిరంగ ప్రదేశాలలో మల, మూత్ర విసర్జన చేయకుండా ప్రతి ఇంటిలో మరుగుదొడ్డి నిర్మించుకోవాలన్నారు. ఎల్ఈడీ బల్బులను వాడటం వలన విద్యుత్ ఆదా అవుతుందని తెలిపారు. ప్రతి గ్రామస్తుడు గ్రామ స్వచ్ఛతకు పాటు పడితే అంటువ్యాధులు ప్రభలకుండా ఉంటాయని అన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి అహ్మదాబేగం, ఉపసర్పంచ్ వెంకట్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, మంగయ్య, ధన్వంతరెడ్డి, నాగరాజు, సాక్షర్ భారత్ కో-ఆర్డినేటర్లు పాల్గొన్నారు.



గ్రామస్తులకు శిక్షణ ఇస్తున్న టీఓటీ రామారావు